సమావేశము - IV
వాల్యూము - III
నెం. 5

వెల : రూ. 12-00
31 మార్చి, 2016
గురువారము,
(శక సం. 1937,
చైత్రం - 11)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. సభా సమక్షంలో ఉంచబడినపత్రాలు ... 01

2. శాసనసభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమవళిలోని 97 మరియు 98 నిబంధనల సస్పెన్షన్ గురించి ... 01

3. ప్రభుత్వ బిల్లు: ... 01

2016, తెలంగాణ రాష్ట్ర (చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు మరియు గ్రామీణ వృత్తిదారులు) రుణ సహాయము కొరకు కమీషను బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం. 9/2016) (ఆమోదించబడినది)

4. లఘుచర్చ: ... 05

"రాష్ట్రంలో నీటి పారుదల వ్యవస్థ" పై లఘు చర్చ

5. లఘుచర్చ (కొనసాగింపు) ... 29

"రాష్ట్రంలో నీటి పారుదల వ్యవస్థ" పై లఘు చర్చ

6. ప్రకటన:

ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక ... 48

7. తెలంగాణ మొదటి శాసనసభ నాల్గవ సమావేశపు గణాంక వివరముల పట్టిక ... 49

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూధనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి
కార్యదర్శి	:	డా. ఎస్. రాజ సదారామ్
సంయుక్త కార్యదర్శి	:	డా. వి. నరసింహాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాల్గవ సమావేశము - పదిహేడవ రోజు)

గురువారం, మార్చి 31, 2016

(సభ ఉ.గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

11.00 ఉ. MR. SPEAKER: Please resume your seats. All the papers are laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

A copy of the Consolidated Audit and Review Report on the Accounts of Panchayat Raj Institutions, Municipal Corporations & Nagar Panchayats, Municipal Councils, Agricultural & Nagar Panchayats, Municipal Councils, Agricultural Market Committees and Zilla Grandhalaya Samsthas for the year 2012-12 as required under Section 11(1)(2) of A.P. State Audit Act, 1989 and Rule 10 of A.P. State Audit Rules, 2000.

శాసనసభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 97 మరియు 98 నిబంధనల సస్పెన్షన్ గురించి

MR. SPEAKER: I request the Minister for Legislative Affairs to move the Motion to suspend Rules 97 and 98 of the Rules of Procedure and Conduct of Business in Legislative Assembly in respect of the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016.

SRI T. HARISH RAO (MINISTER FOR LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That Rules 97 and 98 of the Rules of Procedure and Conduct of Business in Legislative Assembly be suspended in respect of the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016."

MR. SPEAKER: Motion moved.

Now the Question is:

"That Rules 97 and 98 of the Rules of Procedure and Conduct of Business in Legislative Assembly be suspended in respect of the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016."

(PAUSE)

The Rules 97 and 98 are suspended in respect of the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016.

ప్రభుత్వ బిల్లు :

2016, తెలంగాణ రాష్ట్ర (చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు మరియు గ్రామీణ వృత్తిదారులు) రుణ సహాయము కొరకు కమీషను బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.9/2016)

(ఆమోదించబడినది)

MR. SPEAKER: I request the Deputy Chief Minister (Revenue) to move the Motion for taking into consideration the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016.

SRI MOHAMMED MAHMOOD ALI (DEPUTY CHIEF MINISTER (REVENUE): Sir, I beg to move:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now discussion on consideration of the Bill.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! اس بل سے بہت سے کسانوں کو فائدہ ہوگا، جو غریب کسان ہیں لیبر ہیں اور جو کسانوں کے لئے کام کرتے ہیں، جو ان کے اوزار بناتے ہیں۔ محترم سی ایم صاحب نے 29.09.2015 کو بیان میں کہا تھا کہ۔۔۔

There will be Short Discussion on failure of Monsoon and the measures taken for welfare of the farmers. The Hon'ble Chief Minister in his Speech in the House gave an Assurance that a suitable Legislation would be undertaken to provide relief for Farming Community. Hence the Government has brought this Bill to provide relief from indebtedness to Small Farmers, Agricultural Labourers and Rural Artisans are concerned.

صاحب! اس بل سے بہت سے کسان جو غریب ہیں ان کو بہت فائدہ ہوگا۔ یہ بل آندھرا پردیش میں کبھی نہیں لایا گیا تھا۔ تلنگانہ ریاست بننے کے 22 مہینے کے اندر محترم سی ایم صاحب نے اس بل کو لایا ہے۔ اس بل سے جو کسان لون لیتے ہیں وہ عام طور پر security میں پاس بک یا زمین رکھواتے ہیں، اور یہ security کے لئے ہیں۔ اس کمیشن کے بننے کے بعد اس کو بہت اچھے پاورس دیئے گئے ہیں۔ کمیشن کے ساتھ ساتھ ان کے پاس پاورس بھی ہوں گے جو expert لوگ ہوں گے وہ top level کے agriculturists ہوں گے یا کسی co-operative bank میں کام کرنے والے expert لوگ ہوں گے۔ اس بل کا مقصد یہ ہے کہ جو چھوٹے کسان ہیں جن کے پاس دو ایکڑ زمین ہے یا پانچ ایکڑ زمین ہے اور SC and ST کے جو ہیں ان کا خیال رکھا گیا ہے۔ اس سے غریب کسان جو لون لے کر وقت پر ادا نہیں کر سکتے وہ اس کمیشن سے رجوع ہو سکتے ہیں۔ اس کمیشن سے رجوع ہونے پر کمیشن لون دینے والوں اور لون لینے والوں دونوں کو بلا کر صحیح طریقہ سے ایک one time settlement کرے گا۔ لون کے لئے time limit بھی ہے۔ اس میں نافذ کیا جائے گا اور جتنا لون لیے ہیں اس وقت پر ادا کرنے کے لئے کیا جائے گا۔ ورنہ جو چھوٹے کسان ہیں وہ بالکل ہی غریب ہیں۔ financial support کرتے ہوئے حکومت ان کو relief دلائے گی۔ یہ بل آندھرا پردیش میں کبھی نہیں آیا تھا۔ تلنگانہ بننے کے 22 مہینے کے اندر یہ بل آیا ہے۔ اس بل سے چھوٹے کسانوں کو بہت فائدہ ہوگا اور زراعت سے وابستہ جو labour ہیں جو مزدوری کا کام کرتے ہیں ان کو بھی اس بل سے فائدہ ہوگا۔ جو کسانوں کے لئے کام کرتے ہیں ان لوگوں کو بھی اس بل سے فائدہ ہوگا۔ یہ بل بہت کارآمد بل ہے اور خاص طور سے ریاست تلنگانہ میں نمبر 3 ریاست ہے جہاں پر draught ہوتا ہے۔ Draught میں خاص طور سے چھوٹے کسانوں کو ہمیشہ تکلیف ہوتی ہے۔ وہ لوگ private لوگوں سے زیادہ interest پر لون لیتے ہیں۔ interest percentage بھی زیادہ لیتے ہیں۔ اس کمیشن سے اگر وہ زمین وغیرہ رہن رکھے ہیں تو transfer کیا جائے گا اور ان کو relief دیا جائے گا۔ اگر ان کے documents لون دینے والے کے پاس deposit کئے گئے ہیں تو کمیشن کے ذریعہ ضرور ان documents کو واپس دلائے جائیں گے۔ اور اگر وہ easy instalments میں ادا کر سکتے ہیں تو ادا کیا جائے گا۔ اور اگر وہ بہت غریب ہیں تو حکومت ان کی مالی مدد کرتے ہوئے ان کو relief دے گی۔

11.10 ఉ. శ్రీ కె. లక్ష్మణ్: గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్‌ను మేము స్వాగతిస్తున్నాము. వారు చెప్పినట్టుగా చిన్నకారు సన్నకారు రైతులు ఈ రోజు కరువు బారిన పడి ప్రధానంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ బ్యాంకులు గాని గ్రామాలలో ఉండే గ్రామీణ బ్యాంకులు గాని చిన్న, సన్నకారు రైతులకు అప్పులు ఇవ్వడానికి అనేకరకాల ఆంక్షలు పెడుతున్నాయి. ఈ వర్గాలకు 40 శాతానికి మించి అప్పులు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు. గ్రామాలలో ఉన్నటువంటి ఈ చిన్నకారు సన్నకారు రైతులందరు కూడా ప్రైవేట్ వ్యాపారస్థుల దగ్గర అప్పులు తీసుకొని అప్పుల పాలైపోతున్నారు. అప్పులు వడ్డీలు చెల్లించ లేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ సందర్భంలో చిన్నకారు సన్నకారు రైతులు, తీసుకున్న అప్పులకు వడ్డీలను చెల్లించడంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించడానికి ఈ కమీషన్ దోహదపడుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఖచ్చితంగా అప్పులు తీసుకొనేటువంటి రైతులకు ఈ కమీషన్ దోహదపడే విధంగా కొనసాగాలి. ఈ కమీషన్ ఏర్పాట్లు కూడా పూర్తిగా రైతుల పక్షపాతిగా ఉండాలి. రైతుల యొక్క భాగస్వామ్యంతో రైతుల శ్రేయస్సు కోరే సభ్యులతో ఈ కమీషన్ ఏర్పడితే బాగుంటుంది. ఛైర్మన్ గాని అందులోని సభ్యులు గాని పార్టీలకు రాజకీయాలకు అతీతంగా రైతు శ్రేయస్సు కోరే వ్యక్తులు సభ్యులుగా ఉంటే బాగుంటుందని నేను అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. చిన్న సన్నకారు రైతులకు తప్పకుండా ఉపశమనం కలిగిస్తారని భావిస్తూ నేను చెప్పే సలహాను దృష్టిలో పెట్టుకొంటారని ఆశిస్తూ బిల్లుకు పూర్తి మద్దతు ఇస్తున్నాము.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, చాలా సార్లు ఈ సభలో మనం చర్చించుకున్నాము. రైతులు డిస్ట్రెస్ కండీషన్‌లో ఉన్నప్పుడు వారి ధాన్యానికి సరైన ధర రానప్పుడు లేదా వారికి పెట్టుబడులు అవసరం అయినప్పుడు బ్యాంకులు అందుబాటులో లేకుండా పోతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో కొందరు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు రైతులకు చాలా భయంకరమైన వడ్డీ రేట్లు పెట్టి వారిని ఎక్స్‌ప్లైట్ చేస్తున్నారు. దీన్ని నిరోధించాలి. ఎటు పడితే అటు వడ్డీలు పెంచడానికి ఆస్కారం లేకుండా ఉండాలి. రైతులు డిస్ట్రెస్ కండీషన్స్‌లో బాధలో ఉన్నప్పుడు దోపిడీ చేసే పద్ధతి పోవాలని చెప్పి సభలో అన్ని పార్టీల సభ్యులు కూడా చాలా సందర్భాలలో అనుకున్నాము. కమ్యూనిస్ట్ పార్టీగాని, వైఎస్.ఆర్. పార్టీగాని, బి.జె.పి., మజ్లిస్, టి.ఆర్.ఎస్. అలాగే కాంగ్రెస్ పార్టీ సభ్యులు అందరం కూడా ఏకకంఠంతో అనుకున్నాము. చాలా సార్లు సభలో చర్చ వచ్చినప్పుడు నేను గాని మన రెవెన్యూ మినిష్టర్ గాని ఈ సెషన్‌లోనే ఈ బిల్లు తీసుకొస్తాము, కొంత రిలీఫ్ తెచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పాము.

ఈ సందర్భంలో వేరియస్ స్టేట్స్‌లో ఉన్నటువంటి బిల్స్ ఈ ఆత్మహత్యలకు సంబంధించి వచ్చాయి. లక్ష్మణ్ గారు మనవి చేసినట్టు ఇంకా కొన్ని విషయాలు ఉన్నాయి. రైతులే కాకుండా ఇతర సెక్టార్స్‌లో రోజువారి వడ్డీ వ్యాపారులు కావొచ్చు ఇంకొకరు కావొచ్చు బిజినెస్‌ల

కోసం ఇచ్చే వాళ్ళు కావొచ్చు వారిని బెదిరించే వారు కూడా ఉన్నారు. మొదట రైతుల కోసం ఈ బిల్ తెచ్చుకుంటే తరువాత ఇది అమలులోకి వచ్చే క్రమాన్ని అమలులో వచ్చే సాధకబాధకాలను గమనిస్తూ ఇతరత్రా కూడా దీనికి సవరణలు తెచ్చుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ రోజు ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఇది అందరం అంగీకరించినటువంటిదే. కాబట్టి గౌరవ సభ్యులు యునానిమస్‌గా ఈ బిల్ పాస్ చేస్తే, దీంట్లో చిన్న సవరణ కూడా ఉంది. ఒక లైన్ మిస్టేక్ ఉంది. ఆ సవరణతో సహా పాస్ చేసినట్టయితే మనం ముందు అజెండాకు వెళ్ళి పోవచ్చు.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! حکومت کی جانب سے ڈپٹی منسٹر صاحب نے جو بل پیش کیا، مجلس اتحاد المسلمین کی جانب سے ہم اس بل کا support کرتے ہیں۔

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్: అధ్యక్ష, ఈ రోజు గౌరవ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సి.పి.ఐ. పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతోంది. ఈ కమీషన్‌లో ఏర్పాటు చేసే సభ్యులు రైతులకు సంబంధించిన వారు రైతు సంఘాలకు సంబంధించిన వారు అయితే ఇలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు చర్చించుకోవడానికి ఉపయోగపడే విధంగా మళ్లీ ఒక అవకాశం కల్పిస్తే బాగుంటుంది. నిజంగా కూడా కరువు వచ్చి ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఆదుకోవడానికి ఇలాంటి బిల్లును తీసుకురావడం శుభపరిణామంగా సి.పి.ఐ. పార్టీ భావిస్తోంది.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్ష ఈ రోజు ఉప ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లును సి.పి.ఎమ్. పార్టీ సంపూర్ణంగా బలపరుస్తోంది. ఈ సన్నకారు చిన్నకారు రైతులకు వెసులు బాటు ఉండే విధంగా ఈ బిల్లు ఉంది. ఇవాళ గ్రామాలలో గాని మండలాలలో గాని రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే రైతులు బ్యాంకులకు వెళితే అప్పులు దొరకని పరిస్థితి ఉంది. చెప్పులు అరిగేలా తిరిగినా అప్పులు దొరకని పరిస్థితి. అలాంటి పరిస్థితి లేకుండా ఉండడానికి పూర్తిగా వెసులుబాటు కలిగిస్తూ ఆ విధంగా బిల్లును క్షుణ్ణంగా పరిశీలించి అమలు పరిచేందుకు గాను ప్రభుత్వం చర్య తీసుకోవడంతో మేము దీన్ని పూర్తిగా బలపరుస్తున్నాము.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్ష గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు కమీషన్‌కు సంబంధించి సభలో ప్రవేశపెట్టినటువంటి బిల్లు ఒక సదుద్దేశ్యంతో ఉన్నటువంటి బిల్లు. సన్నకారు, చిన్నకారు రైతులు ఏవిధంగా చితికి పోతున్నారన్నది ఆ బిల్లులోని సారాంశము. సరైన అప్పులు బ్యాంకులలో దొరక్క వడ్డీ వ్యాపారులు బారిన పడి చితికి పోతున్న సందర్భంలో అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి కూడా మనం చూశాము. ఈ సందర్భంలో ప్రభుత్వం ఇలాంటి బిల్లును తీసుకురావడంతో మేము పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాము.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: ఈ బిల్లును కొంత సమగ్రంగా రూపొందిస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు 40 శాతం మందికే రుణాలు అందుతున్నాయి. 42 శాతం మందికే వాణిజ్య బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. ప్రభుత్వం చెప్పినట్టుగా మూడు కోట్ల రూపాయలు ఏవిధంగా సర్దుబాటు చేస్తారో కొంత అస్పష్టంగా ఈ బిల్లులో ఉంది.

అదేవిధంగా ఇందులో సెక్షన్ 2, సబ్ సెక్షన్ 24 లో గిరిజనులకు సంబంధించి ఉంది కాని దళితులకు సంబంధించి లేదు. దానికి సంబంధించి దళితులను కూడా ఈ నిబంధనలో పెట్టే విధంగా ఉండాలని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా కోర్టులకు అధికారం లేదన్నట్టుగా చూపించారు. ఇది రాజకీయ కక్షలకో లేదా గ్రామాలలో వేరే రకంగా ఇబ్బంది కలిగే పరిస్థితే గనుక ఉంటే, కోర్టుకు పరిధి లేకుండా కమీషనే హక్కు కలిగే విధంగా ఉంది కాబట్టి ఇది కోర్టులో నిలుస్తుందా? దీనికి కూడా మంత్రి గారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కమీషన్‌లో న్యాయ సహాయం పొందే విషయం గురించి ప్రస్తావించలేదు. ఒకరి తరపున వాదించాలంటే ఏ రకమైన న్యాయ సహాయం ఇందులో ఉంది. వారు ఏ రకంగా వాదించే అవకాశం ఉందో కూడా చెప్పాలని చెప్పి మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

రూ. 50,000 నుంచి లక్ష వరకు ఉంటే 50 శాతం అన్నారు. సెక్షన్ 5, సెక్షన్ 3 లో ఇది పెట్టారు. మిగతా దానికి సంబంధించి కూడా ఏ రకంగా మీరు వారిని ఆదుకోవడం కోసం ఈ బిల్లులో ఏ రకంగా పెట్టారో మాకు వివరించాలని చెప్పి కోరుతున్నాము. ఇది స్థూలంగా బాగున్నప్పటికి కూడా ఇంకా సమగ్రంగా ఉంటే బాగుండేది. కోర్టుకు అధికారం లేకుండా కమీషన్‌కు మాత్రమే హక్కులు ఇచ్చారు. కోర్టులకు వెళ్ళొద్దని చెబితే రేపు ఆ గ్రామంలో ఉన్న రాజకీయ కక్షలతో మన పొలాన్ని మనల్ని ఇబ్బంది పెడుతుంటే కేసు వేసే పరిస్థితి ఉందా? మరి బాధితులకు ఏరకంగా ఈ కమీషన్‌లో న్యాయం చేస్తారో చెప్పాలని గౌరవ మంత్రి గారిని విజ్ఞప్తి చేసున్నాను.

దళితులకు సంబంధించి కూడా గిరిజనుల మాదిరిగానే వెసులుబాటు కలిగించే విధంగా ఉండాలనుకుంటున్నాము. అదేవిధంగా ఈ కమీషన్ ఛైర్మన్‌కు గాని సభ్యులకు గాని 3 సంవత్సరాల పదవీ కాలం పెట్టారు. నియామకాలు పారదర్శకంగా రాజకీయాలకు

అతీతంగా ఉండాలని చెప్పి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ, ఈ బిల్లు రాజకీయ కక్షలు తీర్చుకొనేలా కాకుండా రుణ విముక్తి కలిగించే విధంగా ఉండాలని కోరుకొంటున్నాము. న్యాయ సహాయానికి సంబంధించి కోర్ట్‌లకు వెళ్లొద్దని చెప్పారు. మరి ఈ కమీషన్‌కు సంబంధించిన బిల్లు ఏ రకంగా క్లోర్ట్‌లో నిలుస్తుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

11.20 ఉ. శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, చిన్న అమెండ్‌మెంట్ ఉంది. గౌరవసభ్యులు వెంకట వీరయ్యగారు చెప్పినట్టుగా ఎస్‌టిలకు ప్రిల్లీ ఏరియాస్‌లో ఉంటాయి. వారికి కొంత ఎక్స్‌టెంట్ ఎక్కువ ఉంటుందనే ఉద్దేశ్యంతో ఎస్‌టి విషయంలో మనం కొంత మినహాయింపు ఇచ్చుకోవడం జరిగింది. అదేవిధంగా చిన్న అమెండ్‌మెంట్‌ను ప్రభుత్వమే గుర్తించి తీసుకు వస్తున్నది.

Sir, I beg to move:

"That the following words in Clause 2 (xxiv) (b) be deleted:

"........ but does not include any person whose annual household income, other than from agriculture exceeds one thousand and two hundred rupees in any two years within three years immediately preceding the commencement of this Act;"

MR. SPEAKER: Motion moved.

جناب محمد محمود علی (Janab Md.Nahamood Ali): اسپیکر صاحب! [illegible] صاحب ایم آئی ایم اور [illegible] صاحب [illegible] ان تمام پارٹیوں کے لیڈروں کا میں شکریہ ادا کرتا ہوں۔ یہ بل یقیناً بہت اچھا بل ہے صاحب اس سے بہت سے کسانوں کو فائدہ ہوگا۔ میں تمام لیڈروں کا دل سے بہت بہت شکریہ ادا کرتا ہوں۔

MR. SPEAKER: The question is:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the clauses to vote. There is one Official Amendment to Clause 2.

Now, the question is:

"That the following words in Clause 2 (xxiv) (b) be deleted:

"........ but does not include any person whose annual household income, other than from agriculture exceeds one thousand and two hundred rupees in any two years within three years immediately preceding the commencement of this Act;"

(PAUSE)

The Motion was carried and the Amendment was added to the Bill.

MR. SPEAKER: Now, the question is:

"That Clause 2 as amended does stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 2 as amended was added to the Bill.

MR. SPEAKER: There are no amendments to Clauses 3 to 21, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 3 to 21, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 3 to 21, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill."

SRI MOHAMMED MAHMOOD ALI (DEPUTY CHIEF MINISTER (REVENUE)): Sir, I beg to move:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be passed."

MR. SPEAKER; Motion moved. The question is:

"That the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR. SPEAKER: Now Tea Break for ten minutes.

(The House then adjourned at 11.23 AM for Tea)

11.40 ఉ.

(టీ విరామానంతరం సభ ఉదయం 11.47 గంటలకు ప్రారంభమైనది) (గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

లఘుచర్చ :

"రాష్ట్రంలో నీటిపారుదల వ్యవస్థ" పైలఘు చర్చ

MR. SPEAKER: Now, Short Discussion on Irrigation.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి కథ ఏ విధంగా ఉందంటే, రాసుకుంటే రామాయం అంత వింటే భారతం అంత ఉంటుంది. ఒకసారి పాత విషయాలను కొంచెం నెమరు వేసుకుంటే, 2001 సంవత్సరం నాటికి రాష్ట్రంలో నెలకొని ఉన్నటువంటి పరిస్థితి, తెలంగాణ ప్రజల దుస్థితిని ఒక సారి గమనించాలి. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం వల్ల, వర్షపాతం బాగా తగ్గిపోవడం వల్ల, వరుసగా కరవులు రావడంతో తెలంగాణలో భయంకరంగా వలసలు పెరిగిపోవడం జరిగింది. కాకతీయ రాజులు ఆ తరువాత కులీ కుతుబ్‌షాహీలు నిర్మించిన చెరువులన్నీ ఎండిపోయాయి. మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ ధ్వంసం అయ్యింది, అదే సమయంలో నిర్మాణమైనటువంటి అప్పర్ మానేరు కోయిల్‌సాగర్, సదర్ మాట్ లాంటి అనేక మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు వట్టిపోవడం, తెలంగాణకు వస్తాయన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రాకపోవడం, విపరీతమైన కరెంట్ కోతలు, కరెంట్ బిల్లుల మోతలు వల్ల బతుకు దుర్భరంగా మారిన పరిస్థితి ఏర్పడింది. ఆ రోజు తెలంగాణ బతుకు బొంబాయి, దుబాయి, బొగ్గుబాయి లాగ ఉండేది. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లా నుండి 15 నుండి 20 లక్షల మంది ప్రజలు పొట్ట చేతపట్టుకొని అన్నమో రామచంద్ర అంటూ భారతదేశంలో ఎక్కడ ఏ నిర్మాణం జరిగినా పాలమూరు కార్మికులు పనిచేస్తూ కనిపించేవారు అధ్యక్షా. చాలా భయంకరమైన పరిస్థితి అది. ఆ సందర్భంలో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఆనాటి ప్రభుత్వంలో నేను డెప్యూటి స్పీకర్‌గా ఉన్నాను. అంతకు మంత్రిగా ఆ ప్రభుత్వంలో పనిచేయడం జరిగింది.

11.50 ఉ.

ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అప్పట్లో కరెంటు చార్జీలను పెంచే ప్రయత్నం చేస్తే నేను కేబినెట్ మంత్రిగా కేబినెట్‌లోనే ఉంటూ ఒక గంటా నలభై అయిదు నిమిషాల పాటు కరెంటు చార్జీల పెంపుదలను పూర్తిస్థాయిలో వ్యతిరేకించాను. ఆ తరువాత సాధారణ ఎన్నికలు జరిగాయి. ఎందుకో ఏమో, మరి అప్పటి ముఖ్యమంత్రి గారు సీనియర్లను, ఇతరులను ఎవ్వరినీ సంప్రదించకుండా ఎడాపెడా విద్యుత్ ఛార్జీలు పెంచడం, పెంచిన తదనంతరం నేను నా నిరసనను తెలియజేస్తూ ఇది తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి విధిస్తున్న ఉరిశిక్ష అని చెబుతూ ఒక బహిరంగ లేఖను నాటి ముఖ్యమంత్రి గారికి రాయడం, ఆ తదనంతరం పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ వివిధ పార్టీలు, పార్టీల ప్రతినిధులు, తెలంగాణ రైతాంగం నిరసన తెలియజేయడానికి నిరసన కార్యక్రమానికి రావడం, పట్టపగలే హైదరాబాదు నగర నడిబొడ్డున బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపితే అందులో ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు ఆ కాల్పులకు బలికావడం, తదనంతర పరిస్థితుల నేపథ్యంలో ఇక తెలంగాణకి ఈ సమైక్య రాష్ట్రంలో న్యాయం పొందజాలదని ఒక స్థిర నిర్ణయానికి వచ్చిన తరువాత నేను పదవులకు రాజీనామాచేసి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది.

అటువంటి విపత్కర, భయంకర పరిస్థితులలో మరొక్కసారి 1969లో ఉవ్వెత్తున ఎగిసిపడి మూగబోయిన తెలంగాణ ఉద్యమం జై తెలంగాణ నినాదం మళ్లీ 2001 ఏప్రిల్ 27నాడు ఇదే రాజధాని నగరంలోని జలదృశ్యంలో జై తెలంగాణ నినాదం ఎగిసిపడింది. ఆ తదనంతరం స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ గారు, వియ్యాల జనార్ధన్‌రావు గారు, ఇంకా అనేకమంది మేధావులు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు అందరూ కలిసి 1969లో పాల్గొన్న అనేక మంది ఉద్యమకారులు, నాతోబాటు మన సభాపతి గారు కూడా ఉన్నారు. ఉద్యమ కార్యాచరణను రచించే సందర్భంలో అధ్యక్షుల వారు వారి చేతితోనే కొన్ని వందల రైటింగ్ ప్యాడ్స్ రాశారు. చాలా మందిని కలిసి ఉద్యమాన్ని ప్రారంభించాం.

ఉద్యమాన్ని చాలా అపహాస్యం, అవహేళన చేశారు, ఎన్నో ఒడిదుడుకులు సృష్టించారు. అయినప్పటికీ సుదీర్ఘంగా జరిగిన పోరాటంలో దేశవ్యాప్తంగా 36 పార్టీలు కలిసిరావడం, జాతీయస్థాయిలో ఉన్న భారతీయ జనతా పార్టీ కలిసిరావడం, బి.జె.పి వాళ్ల నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తీర్మానం చేయడం, అదే విధంగా హైదరాబాదులో సిపిఐ పార్టీ కూడా కలిసిరావడం, దేశంలో ఉన్న 36 రీజినల్ పార్టీలు తెలంగాణకు అనుకూలంగా లేఖలు ఇవ్వడం, మన ప్రాంతంలో అనేక త్యాగాలు జరగడం , అనేక పోలీసు లాఠీ ఛార్జీలు,

ఆత్మబలిదానాలు, కొందరు మనస్తాపం చెంది ఆత్మహత్యలు చేసుకున్న నేపథ్యంలో చివరికి 2014, జూన్, 2వ తారీఖున తెలంగాణ రాష్ట్రం ఆవిష్కృతమైంది. కొత్తగా ఆవిష్కృతమైన తెలంగాణ రాష్ట్రంలో జనరల్ ఎలక్షన్‌లు జరిగిన సందర్భంలో టీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం గట్టి తెలంగాణ రాష్ట్రాన్ని చక్కదిద్దడంతోబాటు రాష్ట్రం యొక్క మంచి, చెడులు చూడమని టీఆర్ఎస్ పార్టీ చేతుల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టేందుకు సంపూర్ణమైన మెజారిటీని ఇచ్చి ప్రభుత్వాన్ని ప్రజలు ఏర్పాటు చేసుకున్నారు.

ఆ రోజు ఉద్యమం జరిగే సందర్భంలో మూడు అంశాలు ప్రధానమైన అజెండాగా ఉండేవి. వివక్ష, అవమానాలు, అవహేళనలు, సంస్కృతి మీద దాడి, భాషమీద దాడి తదితర అంశాలతోబాటుగా ప్రధానమైన అంశాలుగా ఉద్యమకారులకు ఆరోజు చెప్పిందేమిటంటే తెలంగాణ ఉద్యమం యొక్క మెయిన్ ట్యాగ్‌లైన్ నీళ్లు, నిధులు, నియామకాల్లు. ఇప్పటివరకు రెండు విషయాలు సాధించబడ్డాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కాబట్టి ఇప్పుడు తెలంగాణ స్వయం ప్రతిపత్తి కలిగిన రాష్ట్రం. భారత సమాఖ్యలో 29వ రాష్ట్రంగా అవతరించిన రాష్ట్రం కాబట్టి మన రాష్ట్రం నిధులు, వనరులు కచ్చితంగా మన రాష్ట్ర పరిధిలోనే, మన రాష్ట్రం వికాసం కోసమే, రాష్ట్ర అభ్యుదయం కోసమే ఖర్చు అవుతాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

నియామకాలకు సంబంధించి ఇప్పుడు మన రాష్ట్రం స్వయం ప్రతిపత్తి కలిగిన రాష్ట్రం కాబట్టి కేంద్రం, రాజ్యాంగం ఇచ్చిన నియమ నిబంధనల ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఏ విధంగా ఉంటుందో అదే పద్ధతిలో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగాలు కూడా తెలంగాణ యువకులకే దక్కుతాయని చెప్పడానికి నాకెలాంటి సందేహం లేదు. వివిధ శాఖలలో ఉన్న కొన్ని ఖాళీలు భర్తీ కావలసి ఉన్నాయి. మా నిరుద్యోగ తమ్ముళ్లు కూడా చూస్తున్నారు. సదరు విషయమై నిన్ననే డా.లక్ష్మణ్ గారు మరియు ఇతర మిత్రులు అడిగిన దానికి నేను సమాధానం చెప్పడం జరిగింది. ఈ టర్మ్‌లో లక్ష ఉద్యోగాల పోస్టులను భర్తీ చేస్తామని చెప్పాం, తప్పనిసరిగా ఆ లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తాము. ఈ రెండు సమస్యలు చాలావరకు పరిష్కారమయ్యాయి.

ఇప్పుడు ఉన్న సమస్య మొత్తం నీళ్ల సమస్య. టీఆర్ఎస్ పార్టీకి చెందిన మంత్రులు కావచ్చు, పార్లమెంటు సభ్యులు కావచ్చు, శాసనసభ్యులు కావచ్చు, శాసనమండలి సభ్యులు కావచ్చు, ముఖ్యమంత్రిగా నేను కావచ్చు, సభాపతిగా తమరు కావచ్చు మనం ఎక్కడికి వెళ్లినా ప్రజలు మన ముందు పెడుతున్న ఒకే ఒక ప్రశ్న ఏమిటంటే ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయి, నీళ్లు ఎప్పుడొస్తాయని అడుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా ఇదే పరిస్థితి ఉన్నది. ఒట్టిపోయిన మన ప్రాజెక్టులు మళ్లీ ఎప్పుడు కళకళలాడుతాయి? మనకు ఆ పూర్వ వైభవం వస్తుందా, తాగునీరు, సాగునీరు సంపూర్ణంగా లభిస్తుందా, మన రాష్ట్ర రైతాంగం అంటే వ్యవసాయాధారిత జీవితం గడుపుతున్న వారు ఇప్పుడు మమ్మల్ని అడుగుతున్న ఏకైక ప్రశ్న తెలంగాణకు నీళ్లు ఏ విధంగా వస్తాయి? ఎప్పుడు వస్తాయి? ఎన్ని ప్రాజెక్టులను చేపడుతున్నారని అత్యంత ఆశతో, ఆతృతతో అడుగుతున్నారు.

రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్ఎస్ పార్టీ అధికార బాధ్యతలు చేపట్టిన వెంటనే అనేక అంశాలతోబాటు కొత్తగా ఏర్పడిన ఈ రాష్ట్రం ఏ దిశా ప్రయాణం చేయాలి, ఆర్థికంగా ఎలా ఉండాలి, పారిశ్రామికంగా ఎలా ఉండాలి, ఐ.టి రంగంలో ఎలా ఉండాలి, వెల్ఫేర్ రంగంలో ఎలా ఉండాలి, ఇతర రంగాలలో ఎలా ఉండాలి అనే దానితోబాటు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఇరిగేషన్ రంగంలో తెలంగాణ పరిస్థితి ఏమిటి అనే దాని గురించి మేం పూర్తిస్థాయిలో సమీక్ష చేశాం. 2001 వరకు ఉన్న సిట్యుయేషన్‌లో తెలంగాణ పట్ల పూర్తి వివక్ష కనిపించేది. ఆనాడు జూరాల ప్రాజెక్టు కడితే దానిని పూర్తిగా నింపుకోలేని దుస్థితి. కర్నాటక భూనిర్వాసితులకు ఆనాటి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడం వలన ఆనాడు మనందరం కలిసి ఆనాటి ప్రభుత్వాన్ని మెడలు వంచి సంబంధిత భూనిర్వాసితులకు నష్టపరిహారాన్ని కట్టించాం. 2001లో టీఆర్ఎస్ ఉద్యమం వచ్చిన తరువాత నుంచి జూరాల పూర్తిగా నింపుకునే పరిస్థితికి వచ్చింది.

ఆర్డీఎస్ ప్రాజెక్టు దగ్గర ఆనాటి ముఖ్యమంత్రి గారి సాక్షిగా అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులే బాంబులు పెట్టి తూములు పేల్చేశారు. ఇది జరిగిన చరిత్ర. నేనేం కొత్త విషయం చెప్పడం లేదు. నేను విమర్శించడం లేదు. కేవలం తెలంగాణలో జరిగిన విషయాలను మాత్రమే చెబుతున్నాను. ఆనాటి దుస్థితిని నిరోధించగలిగాం. ఆ దిశగా ఆర్డీఎస్‌లో జరిగిన అన్యాయాన్ని ఆలంపూర్ నుంచి గద్వాల వరకు తెలంగాణ ఉద్యమంలో మొట్టమొదటి పాదయాత్ర చేసి అక్కడి అరాచకాన్ని, ధాష్టీకాన్ని కొంతవరకు అరికట్టగలిగాం. ఆరోజు ఉద్యమం ప్రభావం వల్ల వచ్చిన ప్రాజెక్టు దేవాదుల ప్రాజెక్టు. ఆరోజు వరకు కొనసాగిన వివక్ష గురించి ఇదే శాసనసభలో ఇప్పుడు మంత్రి చందూలాల్‌గారు కూర్చునే ప్లేస్‌లో నేను కూర్చొని ఆనాటి ముఖ్యమంత్రి గారిని ప్రశ్నించడం జరిగింది.

నాగార్జునసాగర్‌కు కుడి కాలువ ఎడమ కాలువ అని రెండు కాలువలున్నాయి. కుడి కాలువ మీద లిఫ్టులున్నాయి, ఎడమ కాలువ

మీద లిఫ్టులున్నాయి. కుడి కాలువ మీద ఉండే లిఫ్టులు ఆంధ్ర ప్రాంతానికి ఉపయోగిస్తారు. ఎడమ కాలువ మీద ఉండే లిఫ్టులను తెలంగాణ ప్రాంతానికి ఉపయోగిస్తారు. కుడి కాలువ మీద ఉన్న లిఫ్టులను పూర్తిస్థాయిలో ప్రభుత్వమే నిర్వహించి వాటి కరెంటు బిల్లులు కూడా ప్రభుత్వమే చెల్లించి ఎడమ కాలువ మీద ఉండే లిఫ్టులకు సంబంధించిన బిల్లులను మాత్రం తెలంగాణ రైతాంగం మీద వేసే వివక్ష కొనసాగుతుండేది. ఈ రకంగా చేయడమంటే వివక్ష చూపడం కాదా అని అడిగాను. ఒకే ప్రాజెక్టు మీద ఉండే రెండు కాలువల మీద ఉన్న లిఫ్టులకు సంబంధించి వివక్ష జరుతున్నదా లేదా అని అడిగితే అప్పటి ప్రభుత్వం రియలైజ్ అయి జి.ఓను కూడా మార్చి ప్రభుత్వమే బిల్లులు చెల్లిస్తుందని ఒప్పుకున్న విషయం అందరికీ తెలుసు. వీటన్నింటి నేపథ్యంలో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మనం నీళ్లు తెచ్చుకోవాలి.

12.00 మ.. అధ్యక్షా, మనము నీళ్లు తెచ్చుకోవాలి. ఇక్కడ నేను ఒక మాటను చెప్పాలి. సిద్ధిపేటకు చెందిన బాలయ్య అనే వ్యక్తి గత 30-35 సంవత్సరాలుగా నా దగ్గర కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మాములు సందర్భరాల్లో, ఉద్యమ నాయకుడిగా నేను కృష్ణ, గోదావరి నదులను దాటి పర్యటన చేసే సందర్భంలో మా కారు డ్రైవర్ పది రూపాయి బిళ్లలను దగ్గరగా ఉంచుకునే వాడు. నది దగ్గరికి వెళ్లాక "సార్ ఎలాగూ కారాపి, బాలయ్యా రూపాయి బిళ్ల ఉందా" అని అడుగుతారు, రూపాయి బిళ్ల ఇవ్వాలని తనతో ఆ నాణెములను పెట్టుకునే వాడు. నది దాటుతున్నప్పుడు, రాగి పైసనో, రూపాయి బిళ్లనో అందులో వేయడం ఆనవాయితి, సంస్కృతి. ఆవిధంగా కృష్ణా, గోదావరి నదిలో నేను వేసినన్ని బిళ్లల్ని ఎవరు కూడా వేసి ఉండకపోవచ్చు. ఈ విషయం ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ పోలీసులకు తెలుసు. ఎపుడు గోదావరిని దాటినా నేను వేయడమే కాకుండా, ఉద్యమ సహచర కార్యకర్తలు మా రాజేందర్ గారు, ఇంకా ఎవరుంటే వారు కారు దిగి "తల్లి కృష్ణమ్మ, తల్లి గోదారమ్మ ఎన్నడు మా బీళ్లని తడుపుతావు, మా బొంబాయి, దుబాయి, బొగ్గు బాయిల బ్రతుకల్ని ఎప్పుడు రూపుమాపుతావని, నిండు మనసుతో రెండు నదీమ తల్లులను నిలబడి ప్రార్థించుకొని పోయేవాడిని."

చిట్టచివరికి భగవంతుని దయ, ప్రజల సహకారం, ఉద్యమం, జాతీయ రాజకీయ నాయకత్వం ఒప్పుకోవడం, తెలంగాణ బాధలను అర్థం చేసుకోవడం, రాష్ట్రం సిద్ధించడం జరిగింది. ఆ తదనంతరం, ఈ జల విధానాలపై సమీక్ష చేయగా, తెలంగాణ ప్రాజెక్టులు అంటేనే, దానిని తీసుకోని పోయి అంతర్రాష్ట వివాదాలలో పెడుతారు. కట్టగలిగి కూడా కట్టలేకపోయిన, అట్లా కూరుకుపోయిన ప్రాజెక్టు, ప్రాజెక్టు ఇచ్చంపల్లి ప్రాజెక్టు. ఇప్పుడు మహరాష్ట్ర గవర్నరుగా పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు విద్యాసాగర్‌రావు లక్ష్మణ్ గారు మిత్రులంతా కలిసి, గోదావరి జలయాత్ర పేరున అడవులలో నుంచి యాత్ర చేశారు. ఇచ్చంపల్లి గురించి అనేక మంది ఎన్ని పోరాటాలు చేసినా, ఎన్ని సార్లు తెలంగాణ సమాజం ప్రశ్నించిన, ఇది అంతర్రాష్ట్ర వివాదమని ఆ ముసుగులో దాట వేశారు, దానిని ముందుకు సాగించలేదు. ఆ విధంగా అనేక రకాలుగా, తెలంగాణ ప్రాజెక్టులను అంతర్రాష్ట్ర వివాదాల్లో కూరుకుపోయేలా చేయడం ఒక ఎత్తుగడ. పర్యావరణ అనుమతుల నెపంతో దూరం పెట్టమడనేది రెండో ఎత్తుగడ. వన్యప్రాణి సంరక్షణ ఉన్న ప్రాంతంలో కావాలని పెట్టడం మరో ఎత్తుగడ ఇవ్వన్ని జరిగాయి. అధ్యక్ష తమరికి తెలుసు, 2001లో టిఆర్ఎస్ పార్టి పుట్టేనాటికి, తమరి వరంగల్ జిల్లాలో SRSP-2 కింద చిన్న చిన్న బిట్లు, రెండు, మూడు కిలోమీటర్లు, అడవిలో నుంచి పోవాలనే నెపంతో, అవతలి, ఇవతలి ప్రక్క క్లియర్‌గా ఉన్నా, దశాబ్దాల తరబడి పెండింగ్‌లో పెట్టారు. ఆనాడు మనమే పెద్ద ఎత్తున ఉద్యమం చేయగా, ఆనాటి ప్రభుత్వం ఉరుకులు, పరుగులతో, ఆఘమేఘాల క్లియరెన్స్ తెప్పించి పనులు పూర్తి చేశారు. గతంలో మంత్రులుగా పని చేసిన తుమ్మల నాగేశ్వర రావు, కడియం శ్రీహరి గార్లకి తెలిసిన సత్యం ఇది. తెలంగాణ వచ్చి గగ్గోలు పెట్టడం వల్లనే తెలంగాణలో ఆ కాస్తో, కూస్తో జరిగింది. ఇది సత్యం.

వాస్తవంగా జరగాల్సిన పద్ధతిలో, రావాల్సిన విధానంలో తెలంగాణకు నీళ్లు రాలేదు. అధ్యక్షా, కాగితాల, ఫైళ్ల మీద తెలంగాణకు ఉన్న కేటాయింపులు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఇవి ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పుడే ఆనాటి ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు గోదావరి, కృష్ణాలో తెలంగాణకు చేసిన కేటాయింపులు, కొత్తగా తెలంగాణ రాష్ట్రం చేసుకున్నది కాదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఉంది. సుప్రీం కోర్టులో కొట్లాడుతున్నాము. ఆ ట్రిబ్యునల్‌లో ముందుకు పోతున్నాము. ట్రిబ్యునల్ ముందు ఇదే మాసములో వాదనలు ప్రారంభం కాబోతున్నాయి. తదనంతరం తేలే అంశాలు వేరే ఉంటాయి. గోదావరిలో 954 టిఎమ్‌సీల నీటిని ఆనాటి ప్రభుత్వాలే కేటాయించి, సిడబ్ల్యూసి అనుమతి కూడా తెచ్చి, వివిధ ప్రాజెక్టులు ప్రారంభించినట్లు చూపించారు. ఆ వివరాలను నేను తరువాత మనవి చేస్తాను. అందులో, కృష్ణలో 299 టిఎమ్‌సిల నికర జలాలు, మన నల్లగొండ SLBCకి, మహబూబ్‌నగర్‌లో కల్వకుర్తికి, నెట్టంపాడుకి, 79 టిఎమ్‌సిల మిగులు జలాలు తెలంగాణకు కేటాయిస్తున్నామని చెప్పి, కల్వకుర్తి, SLBC, నెట్టంపాడు ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ విధంగా సర్‌ప్లస్‌ని కలుపుకొని 376 టిఎమ్‌సిలు నికరంగా కేటాయించారు ఆ నాటి పాలకులు. రెండు నదులలో మొత్తం మీద 1330 టిఎమ్‌సిల నీళ్లు కేటాయించారు. ఇందులో 259 టిఎమ్‌సిలు మైనర్ ఇరిగేషన్

వాట. తెలంగాణకు మైనర్ ఇరిగేషన్‌కు 170 టిఎమ్‌సిలు గోదావరి, 89 టిఎమ్‌సిలు కృష్ణా బేసిన్‌లో కేటాయించారు. మేజర్, మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కలిపి, 1071 టిఎమ్‌సిలు ఇచ్చామని పాలకులు చెప్పారు. దానికి, ఫైల్స్ ఉన్నాయి, స్యాంక్షన్ కూడా ఉన్నాయి. ప్రాజెక్టులు మంజూరు అయ్యాయి. పనులు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఉన్న భూమికి రకరకాల లెక్కలు ఉన్నాయి. అడవులు, గ్రామ కంఠాలు అన్నీపోను, 1,60,00,000 ఎకరాల వ్యవసాయం చేసుకోగలిగే భూమి ఉందని ప్రభుత్వ లెక్కలు ఉన్నాయి. మేము కూడా సంపూర్ణమైన లెక్కలు తీస్తున్నాము. ఇంకో లెక్కల ప్రకారం 1,11,00,000 ఎకరాల భూమి వ్యవసాయ యోగ్యం అని స్పష్టంగా తెలిసాయి. మరి 1070 టిఎమ్‌సిల నీళ్లకేటాయింపులు ఉండగా, ఉన్న 1,11,00,000 ఎకరాల భూమికి నీళ్లు ఎందుకు పారలేదని అడుగుతున్నాను.

మన కాకతీయ రాజులు 11వ శతాబ్దంలోనే వాటర్‌షెడ్ అంటే ఏమిటనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేశారు. మన కాకతీయ సామ్రాజ్యం, గొప్ప సామ్రాజ్యం. కాకతీయ రాజులు చెరువుల నిర్మాణాన్ని ప్రారంభించారు. వారికి భగవంతుడు ఏవిధంగా మనసు కలిగించాడో కానీ, అద్భుతమైన గొలుసుకట్టు చెరువుల నిర్మాణాన్ని చేశారు. ఈ విషయాన్ని నేను పదే పదే చెప్పడం జరిగింది. తెలంగాణలో ఏ గ్రామంలో చూసినా, ఆ గ్రామం చెరువు కట్ట మీద వేప చెట్టు లేదా మరో చెట్టు ఉంటుంది. కట్ట కింద, పోచమ్మ గుడి కానీ, మైసమ్మ గుడి కానీ, దుర్గమ్మ గుడి కాని ఉంటుంది. అక్కడ కాకతీయ రెడ్డి రాజుల నాటి శిలాశాసనం ఉంటుంది. చాలా గ్రామాల వారు ప్రేమతో వాటిని కాపాడుకున్నారు. కొన్ని గ్రామాల్లో ఆ శాసనాలు పోయినాయి. ఆ విధంగా 75,000వేలకు పైగా చెరువులను, కాకతీయ సామ్రాజ్యం, తెలంగాణలోని గ్రామాల్లో నిర్మించింది. ఆ తదనంతరం వచ్చిన కులీకుతుబ్‌షాహీలు ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. హుస్సేన్ సాగర్‌ని కాకతీయ రాజులు కట్టలేదు, కులీకుతుబ్‌షాహీలు కట్టారు. కులీకుతుబ్‌షాహీ రాజులు వేటకు వెళ్లినప్పుడు నౌబత్‌పహాడ్ ఎక్కిన సందర్భంలో కనబడిన జల సరస్సు హుస్సేన్ సాగర్. ఆ జల సరస్సుని చూసి, దీనిని మంచిగా బందోబస్తు చేస్తే పెద్ద తటాకం, గొప్పసరస్సు అవుతుందని ఆరోజు కులీకుతుబ్‌షాహి రాజు హుస్సేనిషావలి గారికి ఆ నిర్మాణ బాధ్యతను అప్పగిస్తే, వారు నిర్మించిన చెరువే ఈ హుస్సేన్ సాగర్. హుస్సేనిషావలి పేరుపెట్టిన దగ్గర దర్గా ఉన్నది. హుస్సేన్‌సాగర్ నిన్న మొన్న కట్టింది కాదు. 15వ శతాబ్దంలో నిర్మించారు. ఇది దాదాపు 400-500 వందల సంవత్సరాల కింద కట్టిన చెరువు. కాకతీయరెడ్డి రాజుల ఆనవాయితి ఇది. కులీకుతుబ్‌షాహి చక్రవర్తులు కూడా ఆ ఆనవాయితిని కొనసాగించారు. ఆ తరువాత వచ్చిన ఆసిఫ్‌జాహి నవాబులు మరొక అడుగు ముందుకు వేశారు. ఈ విషయం చాలా మందికి తెలవదు. కానీ, తెలంగాణ గొప్పతనం గురించి ఎవరికి తెలువలేదు. కానీ, వాటిని ఇప్పుడు చెప్పవలసిన అవసరం మనపై ఉన్నది. అసఫ్‌జాహి నవాబులు ఇంకో అడుగు ముందుకు వేసారు. కాకతీయ రాజుల కాలంలో కట్టిన మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లక్నవరం, రామప్ప, పాకాల, గణపురం మొదలైనవి తమరి జిల్లాలోనే ఉన్నాయి.

12.10 మ.. పదకుండవ శతాబ్దంలో కట్టిన మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు ఈరోజుకు కూడా చెక్కు చెదరకుండా ఉండి 50వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నాయి. అదే తరహాలో అసబ్‌జాహి నిజాములకు అప్పటి బ్రిటీష్ వారితో ఫ్రెండ్‌షిప్ కుదిరింది కాబట్టి, బ్రిటిష్ మరియు ఫ్రాన్స్ ఇంజనీర్ల సపోర్ట్ తీసుకుని టెక్నాలజీని ఉపయోగించి ప్రపంచంలోనే నిర్మించిన మొట్టమొదటి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిజాం సాగర్ ప్రాజెక్టు. ఇది చాలా మందికి తెలియదు. world's first largest project constructed was in the State of Telangana by the Asibjahi Nizams. ఇది సత్యం,అది ప్రపంచంలోనే మొట్టమొదటి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు. అధికారికంగా2.75 లక్షల ఎకరాలే కాకుండా, ఇంకొక 20, 30వేల ఎకరాలు రైతులు సాగు కూడా చేసుకునేవారు. ఒకప్పుడు తెలంగాణలో అత్యధిక ధనికమైన జిల్లా ఏది అంటే అది నిజామాబాదు జిల్లా. కానీ, ఈరోజు పరిస్థితి మారిపోయి నిజామాబాదు నుండే దుబాయి, బొంబాయి వెళ్లి కల్లిబిల్లి అయిపోయిన ప్రజలను చూస్తున్నాము. ఇది సమైఖ్య రాష్ట్రంలో మనకు సంభవించిన దుస్థితి. ఆ నిజాం సాగర్ వట్టి పోయేట్టు చేసిన ఘనత ఆంధ్ర ప్రదేశ్ సమైఖ్య పాలకులదని నేను మనవి చేస్తున్నాను. ఆనాడు నిజాంసాగర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు మెదక్ జిల్లాలో గనపురం ఆయకట్టు, అప్పర్‌మానేరు ప్రాజెక్టు, కోయల్‌సాగర్ ప్రాజెక్టు ఇలాంటి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా ఆసబ్‌జాహి నిజాములు కట్టించారు. దాని పుణ్యామా అని మేజర్ ఇరిగేషన్ క్రింద మూడు లక్షలు, అంటే నిజాంసాగర్ 2.75, మిగతా కాకతీయ రెడ్డి రాజులు మరియు ఆసబ్‌జాహి నిజాములు కట్టించిన మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద రెండు లక్షల చిల్లర, మరియు మైనర్ ఇరిగేషన్ క్రింద పదిహేను లక్షల చిల్లర ఎకరాలు 1956సం. నాటికే తెలంగాణలో నీటి పారుదల వ్యవస్థ ఉంది. ఈ విషయాలన్నీ చరిత్రలో ఉండాలనే నేను మిమ్మల్ని ప్రార్థించాను. ఈరోజు జరిగే ఈ చర్చ అసెంబ్లీ రికార్డులో ఉండాలని పదే పదే కోరింది ఎందుకంటే ఈ నిజాలు చరిత్రలో ఎక్కడా రికార్డు అయి లేవు. ఈ నిజాలు తెలంగాణ ప్రథమ అసెంబ్లీలో రికార్డు కావాలి. రేపటి తరాలకు అందుబాటులో ఉండాలి కాబట్టి, తమరిని

ప్రార్థించి ఇవన్నీ శాసన సభ రికార్డులో రావాలని తమరి వద్ద అనుమతి తీసుకున్నాను తప్ప నాకు వేరే ఉద్దేశము లేదు. ఎవరినో నిందించడమో, విమర్శించడమో నా ఉద్దేశం కాదు. ఈరోజు తెలంగాణ వచ్చింది. నీళ్లు కావాలని ప్రజలు ఆశిస్తున్నారు. మా బీళ్ల పొలాలు కావాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణకు నీళ్లు ఎక్కువ రావాలి, ఎక్కడినుండైనా తెచ్చుకుందామని తప్ప ఇందులో వేరే ఉద్దేశం లేదు. గౌరవ సభ్యులకు పెన్‌డ్రైవ్‌లు పంపిస్తున్నాను. నేను స్క్రీన్లు ఓపెన్ చేసే లోపు సభ్యులకు డిస్ట్రిబ్యూట్ చేయించినట్లైతే వారి వారి పార్టీ కార్యాలయాల్లో కాని, వారి ఇంటి వద్ద కాని, అందరు సభ్యులు ఈ ప్రజెన్టేషన్‌ని మరల చూసుకోవచ్చు. నిపుణులను కూడా సంప్రదించుకోవచ్చు. విషయం ఏమంటే, అంతర్రాష్ట్ర వివాదాల్లో కూర్చబడి ముందుకు సాగనటువంటి ప్రాజెక్టులు, ప్రారంభించాము అని చెప్పినా సరే అంతర్రాష్ట్ర వివాదాల వల్ల ముందుకు పోని ప్రాజెక్టులు, పర్యావరణ అనుమతులలో ఇరుక్కుపోయిన ప్రాజెక్టులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఏడు మండలాలు హఠాత్తుగా ఆంధ్రలోకి పోయినటువంటి వైనం మనం చూశాము. అదే విధంగా మనది కానటువంటి, మనకు ఏమాత్రం పనికి రానటువంటి, మనకు భయంకరమైన మోసం జరిగినటువంటి దగాతో కూడుకున్న ప్రాజెక్టు దుమ్ముగూడెం టేల్ పాండ్. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు లాభం ఏమీలేదు. ముసుగులోది వేరు చెప్పేది వేరు. దుమ్ముగూడెం నుండి 160టిఎంసీలు తీసుకుని టేల్ పాండ్‌లో పోస్తారు, ఎస్ రూటులో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా, ఖమ్మం జిల్లా ప్రవాహ కాలువ ద్వారా గ్రావిటీ ద్వారా వచ్చే నీళ్లు బంద్ చేసి దానికి లిఫ్ట్‌తో నీళ్లు పోస్తామంటారు. అంటే ఉన్న హక్కును కూడా తెలంగాణ కోల్పోవాలి. నీళ్లు పోతాయి, నాగార్జున సాగర్ నుండి ఖమ్మానికి వచ్చే నీళ్లు బంద్ అవుతాయి, దుమ్ముగూడెం నుండి పాలేరులో పోస్తాము, అక్కడి నుండి పారించుకోండి అంటారు. అదే విధంగా మిగతా నీళ్లు మనకు రావు. అది తెలంగాణ ప్రాజెక్టు కానే కాదు. ఖమ్మం జిల్లాలో సుమారు 4½ వేల పైచిలుకు ఎకరాల అటవీ భూములు కోల్పోతాము, సుమారు 16వేల పైచిలుకు ఎకరాల రైతుల భూములు కోల్పోతాము, 20వేల ఎకరాల భూమి కోల్పోతే నాగార్జున సాగర్ నుండి ఖమ్మానికి వచ్చే ప్రతిఫలం ఏమంటే నాగార్జున సాగర్ ప్రవాహ కాలువ ద్వారా వచ్చే నీళ్లు బంద్ అవుతాయి, లిఫ్ట్‌తో పోసుకోవాలి, కరెంట్ బిల్లు కట్టుకోవాలి. ఆ ప్రాజెక్టులను ఉంచాలా, తీసేయాలా, రీడిజైన్ చేయాలా వద్దా అనేది సభ ముందు ఉన్న ప్రశ్న. తెలంగాణ ప్రభుత్వం రీడిజైన్ చేయడానికి గల కారణాలన్నీ ఎలక్ట్రానిక్ ప్రజెన్టేషన్ ద్వారా, నా మాటల ద్వారా వాస్తవాలను సభ ముందు పెడతాను. మధ్యాహ్నం తరువాత సభ్యులు ఏ ప్రశ్నలు అడిగినా, క్లారిఫికేషన్లు ఇరు పక్షాలు అడిగినా తప్పకుండా పూర్తి స్థాయిలో చర్చ చేద్దాము. అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకుందామని తమరికి మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో స్థితిగతులు ఈ విధంగా ఉంటే ప్రతిపాదించబడ్డ ప్రాజెక్టులు పలు ఇబ్బందుల్లో ఉంటే, ఇంకో పెద్ద ఇబ్బంది వచ్చి పడింది. కొంత మంది నాయకులు మహారాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్టు కడతామని గొడవ పెట్టిన ఉదంతం చూశాము. ఈరోజు చెప్తే చాలా భయానక పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ ప్రమాదంలో ఉంది, తెలంగాణ ప్రమాదంలో ఉంది, రెండు రాష్ట్రాలకు ఏర్పడ్డ పెను ముప్పు మహారాష్ట్ర మరియు కర్ణాటక. ఈ రెండు రాష్ట్రాలు, 450మేరకు కృష్ణా, గోదావరి నదుల మీద బ్యారేజీలు నిర్మించారు. ఒక్క బాబ్లి కాదు, 450 బాబ్లీలు నిర్మాణం అయ్యాయి, వాటి మీద చాలా భారీ భారీ లిఫ్టులు కూడా పెట్టారు. ఆ పరిస్థితుల నేపథ్యంలో మనం ఏమి చేయాలి, దాని ఫలితం ఏమయింది? 35 సంవత్సరాల చరిత్రలో ఒక చుక్క నీరు కూడా రాకుండా మెదక్ జిల్లాలో సింగూరు ఎండిపోయి అందులో ఉన్న మొసళ్లు ఊళ్ల మీదకు వస్తున్నాయి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు ఈ సంవత్సరం ఒక్క చుక్క నీరు రాలేదు. తెలంగాణలో కురిసిన వర్షాల వల్ల కొద్దో గొప్పో నీళ్లు వచ్చాయి, కానీ, ప్రధానంగా గోదావరి నుండి రావాల్సిన నీళ్లు ఒక్క చుక్క కూడా రాలేదు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ఏమి చేయాలి, ఏ విధంగా ముందుకు పోవాలి, ఏ విధంగా నీళ్లు తెచ్చుకోవాలి, అనే విషయాల మీద ప్రభుత్వం చాలా సమీక్షలు చేసింది. ఒక్క ముఖ్యమంత్రి గారే హెలికాప్టర్‌లో తిరిగేవారు. ప్రప్రథమంగా టిఆర్ఎస్ ప్రభుత్వం మూడు హెలికాప్టర్లు పెట్టి మన తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉన్నటువంటి రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్లు, ఎవరైతే నీటి పారుదల మీద నిపుణులు ఉన్నారో, పెద్దలు ప్రభుత్వ సలహాదారు అయినటువంటి విద్యాసాగర్ గారి ఆధ్వర్యంలో, ఇరిగేషన్ మంత్రి గారి ఆధ్వర్యంలో, ఇరిగేషన్ సెక్రెటరీ గారి ఆధ్వర్యంలో రెండు హెలికాప్టర్లు పెట్టి ప్రాజెక్టులు ఏ విధంగా ముందుకు పోవాలనే విషయంలో కృష్ణా బేసిన్‌ను, గోదావరి బేసిన్‌ను తిప్పి పరిశీలన చేయించడం జరిగింది. అనేక విషయాలు అధ్యయనం చేసిన తరువాత, అవగాహన చేసుకున్న తరువాత, ఒక నిర్ణయానికి వచ్చి ఏ విధంగా చేస్తే తెలంగాణ బాగుపడుతుంది, ఏ పద్ధతి అవలంభిస్తే తెలంగాణ రైతాంగానికి నీళ్లు వస్తాయి, అతి తక్కువ సమయంలో ప్రాజెక్టులు ఏ విధంగా పూర్తి చేయగలుగుతాము అని అనేక ఆలోచనలు చేశాము. దాని మీద కొంత మంది మిత్రులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు అడ్డుకోవాలని అనుకుటున్నారో వారి విజ్ఞతకే నేను వదిలేస్తున్నాను. నేను వారిని నిందించదలచుకోలేదు. నిన్న కాక మొన్న నేను సభలో

చెప్పాను, పాలమూరు ఎత్తిపోతల పథకం ఆ జిల్లాకు సంబంధించిన వ్యక్తులే పోయి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. హైకోర్టు పిటీషన్ వేసిన వ్యక్తిని రాంగ్ కామెంట్ చేస్తూ, జడ్జ్‌మెంట్ ఇచ్చేలా ప్రభుత్వానికి చెప్పింది. ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకున్నది, అంతా కరెక్ట్‌గానే ఉంది, పాలమూరు ప్రాజెక్టు కట్టండని హైకోర్టు ఆదేశమిచ్చింది. అదే విధంగా లేని పోని విషయాలను ప్రచారం చేసి అవగాహనారాహిత్యంతో వారికి అర్థం కాకుండా ఉండి ప్రజలను కూడా కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. బలంగా ప్రభుత్వం కదిలి, ప్రజల సహకారం తీసుకుని తప్పకుండా ప్రాజెక్టులు కట్టాల్సిన అవసరం ఉంది. కట్టి తీరతామని నేను తమరికి మనవి చేస్తున్నాను. తప్పకుండా ఆకుపచ్చ హరిత తెలంగాణలో కోటి ఎకరాలకు నీళ్ల తేవడానికి ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎవరు ఎన్ని అవరోధాలు కల్పించినా ఆ నీళ్ల సాధించి తెస్తాం, తెచ్చి మా తెలంగాణ రైతన్నల పొలాలు తడుపుతాం, రైతన్నల కన్నీరు తుడుస్తాం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

12.20 మ. అధ్యక్షా, తమరి అనుమతితో నేను ఈ ఉపోద్ఘాతాన్ని చెప్పాను. వాస్తవాలను సభ సభ్యుల ముందు పెట్టే ప్రయత్నం చేశాను. అనుమతిస్తే కూర్చొని దృశ్య రూపాన్ని మొదలుపెడతాను. ముగింపులో సమాధానాలు చెప్పుకోవచ్చు.

దృశ్య రూప ప్రదర్శనను స్క్రీన్‌పై చూపుతూ పచ్చ రంగులో ఉన్నవి తెలంగాణ రాష్ట్రం. అటు పక్కన మనకు సంభవించిన ప్రమాదం ఎర్ర గుర్తులు. పెనుగంగ నదితో వివరణను ప్రారంభిస్తాను. పెనుగంగ నదిపై ఇవి మహారాష్ట్ర కట్టిన బ్యారేజీలు. 31 బ్యారేజీల నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. మరో తొమ్మిది బ్యారేజీలు మహారాష్ట్ర ప్రభుత్వం కడుతోంది. పెనుగంగ విషయం అక్కడ సిడబ్ల్యూసిలో ఉండేది. మహారాష్ట్ర వారు ఎప్పుడు అడిగినా వారు సులువుగా ఇతర రాష్ట్రాలకి కానీ, సిడబ్ల్యూసికి కానీ, ఇచ్చే సమాధానం ఏమంటే, మేము మాకు కేటాయించబడ్డ నీళ్ల పరిమితుల్లోనే ఉన్నామని, మేము అతిక్రమించలేదని అనేవారు. కానీ ఈ వివరాలు వారు సమర్పించరు, ఎవరికి అందుబాటులో ఉండవు. కొన్ని సందర్భాల్లో రాత్రి మూడు గంటల వరకు, నేను వ్యక్తిగతంగా కొంత మంది సహాయకులతో పరిశోధనలు చేసి గూగుల్స్ మ్యాప్స్‌లో తీసిన అంశాలు ఇవి. అక్కడ ఏమి జరిగింది. మన బ్రతుకు ఏమవుతాయన్న విషయంలో వెతికి వెతికి అనేక వందల గంటలు శ్రమించి తయారు చేసిన వివరాలు ఇవి. స్క్రీన్‌పై మీరు చూడవచ్చు. వారు కట్టిన బ్యారేజీలు షేక్‌హ్యాండ్ బ్యారేజీలు. ఒక్క బ్యారేజీ నీళ్లు పై బ్యారేజీకి తగులుతాయి. స్క్రీన్‌పై ఉన్న ప్రతి ఎర్ర గుర్తు దగ్గర బ్యారేజీలుంటాయి. గౌరవ సభ్యులకు సప్లై చేసిన పెన్ డ్రైవ్‌ల్లో ఈ వివరాలన్నీ ఉన్నాయి ఎప్పుడైనా, మీ ఇంటి వద్ద, కార్యాలయాల్లో చూసుకోవచ్చు. మహారాష్ట్ర ప్రభుత్వం 31 బ్యారేజీల నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. మరో తొమ్మిది బ్యారేజీలు మహారాష్ట్ర ప్రభుత్వం కడుతున్నందుకు ఫలితమేమంటే, పెన్‌గంగలో వస్తాయనుకున్న నీళ్లు మనకు రావు. 40 బ్యారేజీలుంటే, ఒక్కొక్క బ్యారేజీ వద్ద రమారమీ 1-3 టిఎంసిలు అనుకుంటే, దాదాపు 80-100 టిఎంసిలు ఆగి పోతాయి. అంటే వర్షాలు మొదలు కావాలి, చెరువులు నిండి పొంగాలి, తరువాత నదులు, ఉపనదులు , వాగులు, వంకలు పొంగాలి, మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిండి సర్‌ప్లస్ కావాలి, మేజర్ ప్రాజెక్టులు నిండి , వర్షాలు కురవాలి, తరువాత బ్యారేజీలు నిండితే, ఆ తరువాత వర్షం కురిస్తే మనకు నీళ్లు వస్తాయి, లేకపోతే రావు. ఎర్రగుర్తులున్న వాటిని స్క్రీన్‌లో స్పష్టంగా చూడగలుగుతున్నాము. ఇవి ఉన్న పరిణామాలు. ఈ విధమైన బ్యారేజీలు ఇబ్బడి, ముబ్బడిగా వారు కట్టారు. బ్యారేజీ కట్టడం పక్కకు తీసుకువెళ్లడం లిఫ్ట్ పెట్టుకోవడం, ఇటువంటివి అంతులేనన్ని లిఫ్టులు ఉన్నాయి. ఈ రకంగా బ్యారేజీలు, లిఫ్టులు వారి ఇష్ట ప్రకారంగా కట్టారు. బ్యారేజీ కట్టకుండా నీళ్లు తీసుకునే అవకాశం ఉంటే, అక్కడ డైరెక్ట్‌గా లిఫ్టులు పెట్టుకున్నారు. ఈ విధమైన పరిస్థితులు మనకు నెలకొని ఉన్నాయి. ఇది పెన్‌గంగ నది పరిస్థితి.

ఒక నదిని కూడా వారు వదిలిపెట్టలేదు. తరువాత పూర్ణానది వద్ద స్క్రీన్‌పై కనపడుతున్న నల్ల రంగులో కనబడుతున్న గుర్తులు వారి మీడియమ్, మేజర్, ఇరిగేషన్ ప్రాజెక్టులు, అంటే ఇవి నిండాలి, చిన్న చెరువులు నిండాలి, మీడియమ్, మేజర్ ప్రాజెక్టులు నిండాలి, ఆ తదనంతరం నదిలోకి నీరు రావాలి, బ్యారేజీలు నిండి, అప్పుడు వర్షాలు పడితే మనకు నీళ్లు, లేదంటే రావు, మనం చేయగలిగింది ఏమి లేదు. ఈ పద్ధతిలో పెనుగంగ కావచ్చు, పూర్ణానది కావచ్చు, గోదావరి కావచ్చు, గోదావరి ఉపనది ప్రవర కావచ్చు, ప్రవర ఉపనది మూల కావచ్చు, కృష్ణా కావచ్చు, కృష్ణా ఉపనదులు భీమా, పంచగంగ కావచ్చు, అన్నిటిపై కలిసి 450 వరకూ బ్యారేజీలు నిర్మించారు.

ఈ కేటాయింపులు ఎక్కడ ఏ సిడబ్ల్యూసి వారు నిరోధించరు. పెట్టుబడులు పెట్టుకుని కొన్ని సంవత్సరాల తరబడి కట్టేశారు. ఎవరం కూడా అవి కూల్చడానికి కాదు. ఆ రైతుల వద్దకు వెళితే రక్తపాతాలు జరుగుతాయి తప్పా, వాటిని నిరోధించే పరిస్థితి లేదు. ఇక్కడ ఏ నదిపై చూసినా ఇదే పరిస్థితి. స్క్రీన్‌పై చూపుతూ ఇది గోదావరి నది. ఇక్కడ నాసిక్, ఈ పక్క నే త్రయంబక్ నాసికా త్రయంబకంలో గోదావరి నది పుడుతుంది. ఇక్కడ మొదలై కిందకి వస్తుంది. పక్కన ఉన్న నది గోదావరి ఉపనది ప్రవర, ఇదే రకంగా ప్రవరకున్న ఉపనదులు ఎక్కడ చూసిన సిరీస్ ఆఫ్ బ్యారేజెస్ ఈ బ్యారేజీలు ఒకటికొకటి

షేక్‌హ్యాండ్ ఇస్తాయి. ఈ బ్యారేజీలో నిల్వ ఉండే నీళ్లు పక్క ఉన్న బ్యారేజీకి తగులుతాయి. శాసనసభలో దృశ్య రూప ప్రదర్శన చేస్తానని ఎందుకు కోరానంటే, విషయాలు అందరికీ అర్థం కావాలి, చూస్తే తెలుస్తుందని ఈ రకమైన ప్రదర్శన పెడతానన్నాను, వేరే ఉద్దేశంతో పెట్టినది కాదు.

ఇది నాగార్జున సాగర్‌లాంటి వాళ్ల ప్రాజెక్టు (పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చూపిస్తూ) ఆ బ్యారేజీలు నిండి, నార్త్ సాగర్ అనే పేరుతో వారు పిలుస్తారు, జెక్వాడ అని మనం పిలుస్తాము. 132 టిఎమ్‌సి కెపాసిటీ పైన బ్యారేజీలు నిండాలి, చిన్న చెరువులు నిండాలి, మైనర్ ఇరిగేషన్, మీడియమ్, మేజర్ ప్రాజెక్టులు నిండాలి, ఆ తరువాత వర్షాలు పడితే మనకు నీళ్లు, లేదంటే రావు, ఈ రోజు మనకు మంజీరలో చుక్క నీరు రావడం లేదంటే, ఈ బ్యారేజీలే కారణం. ఎస్ఆర్ఎస్‌పికి నీరు రావడం లేదంటే, ఈ బ్యారేజీలే కారణం, శ్రీశైలంలో నీరు లేదంటే, ఈ బ్యారేజీలు కారణం . ఇటువంటి విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇది తెలంగాణ బార్డరు, ఇది చిట్టచివరిది బాబ్లీ ప్రాజెక్టు, స్క్రీన్‌పై చూపుతూ, ఈ లైన్ ఎంత అద్భుతంగా ఉంటుందో, ఈ పద్ధతులన్నీ కూడా మన పాలిట వచ్చి పడ్డాయి. ఈ విధంగా ఉన్న పరిస్థితుల్లో మరి ఆనాటి ముఖ్య మంత్రులు, తెలంగాణ వారికి పరిపాలన రాదన్నారు. 450 బ్యారేజీలకు సరాసరి 3 టిఎమ్‌సి వేసుకున్నా ఎకరాకి 1200-1300టిఎమ్‌సిలకు వెళ్లిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రాన్ని ఎవరు కాపాడాలి, ఎవరికి మొర పెట్టుకోవాలి. సుప్రీమ్ కోర్టు, కేంద్ర ప్రభుత్వం, సిడబ్ల్యూసి, ఎవరికి చెబితే ఏం లాభం ఉంటుంది. ఈ విధమైన విపత్కర పరిస్థితుల్లో ఇదే పద్ధతి ప్రతి నదిపై ఉంది.

మంజీర నది పైన ఉన్నది మహారాష్ట్ర, క్రింద ఉన్నది కర్ణాటక. మంజీరా నదిపై బ్యారేజీ. స్క్రీన్‌పై ఎర్ర గుర్తు ఉన్న దగ్గర చూస్తే బ్యారేజీలు కనపడతాయి. ఎవరికి వారు కొన్ని కట్టుకున్నారు. కలసి కొన్ని కట్టుకున్నారు. వారికి ఇష్టమొచ్చిన పద్ధతిలో కట్టుకున్నారు. అధ్యక్షా మీకు చిన్న విషయం చూపిస్తాను. వారు ఎంత భయంకరంగా కట్టారంటే నిజామాబాద్, మెదక్‌లో, మనకు రెండు చిన్న ప్రాజెక్టులున్నాయి. మెదక్‌లో ఉన్న ప్రాజెక్టు పేరు నల్లవాగు ప్రాజక్టు చాలా పవిత్రమైన ప్రాజెక్టు నిజామాబాద్‌లో ఉన్న ప్రాజెక్టు కౌలాస్‌నాలా చాలా చిన్న ప్రాజెక్టు ఇది. వారు దీనిని కట్టిన పద్ధతి చూపుతూ, కౌలాస్‌నాలా 1టిఎమ్‌సి పట్టేటటువంటి నాలా 6-8వేల ఎకరాలకు నిజామాబాద్ జిల్లాకు జుక్కల్ నియోజక వర్గంలో అభివృద్ధి చేస్తే నీరు వస్తాయని ఎమ్ఎల్‌ఏ చిన్నయ్య గారు అడుగుతున్నారు. (స్క్రీన్‌ని చూపుతూ), ఇక్కడ చిన్న విషయాన్ని గమనిస్తే, ఇది మన బార్డరు, ఇక్కడ చూస్తున్న లైన్ పైనే ఇది మన ప్రాజెక్టు, దీనిపైనే వారి భాగము.

ఈ రేఖ మహారాష్ట్ర స్టేట్ బార్డర్. ఈ భాగాన్ని వాళ్లు వదలకుండా బార్డరుకు ఆనించి కౌలాస్‌నాలా నెత్తిపైనే అటు, ఇటు బ్యారేజీలు నిర్మించారు. వారు మనకు ఏ ఒక్క చిన్న అవకాశాన్ని వదల లేదు. ఇవన్నీ కూడా నిర్మించబడ్డాయి. మనం ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళుతున్నాము. భీమా ప్రాజెక్టు పైన కూడా ఇవే పరిస్థితులున్నాయి. బ్యారేజీల వద్ద అనేక లిఫ్టులున్నాయి. ఈ బ్యారేజీ నుంచి మరో బ్యారేజీ వరకు నది పూర్తిగా లైన్ ఉంటుంది, వాళ్లు అదృష్ట వంతులు వారు అలా కట్టుకున్నారు. (స్క్రీన్‌పై చూపుతూ) ఇది బ్యారేజీ. ఇది లిఫ్ట్ ఎన్ని పెప్పులున్నాయో గమనించవచ్చు. మనకు కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. ఇటువంటివి అనేకము ఉన్నాయి. 450 బ్యారేజీలు, ఈ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణకు నీళ్లు రావాలి, ఎస్ఆర్ఎస్‌పికి నీళ్లు రావు, ఇవన్నీ నిండి, క్లౌడ్ పరిస్థితులు వస్తే దేవుడు కరుణిస్తే నీళ్లు వస్తాయి తప్పా, ఎస్ఆర్ఎస్‌పిలో ఆశలు అడుగంటి పోయాయి. గోదావరి నీళ్లు వచ్చాయి, కనుక హైదరాబాదులోని వారు బ్రతుకుతున్నారు.

12.35 మ. అంటే ఇవన్నీ నిండాలంటే మూడు, నాలుగు సంవత్సరాలకు ఒకసారి దేవుడు కరుణిస్తే నీళ్లు వస్తాయి తప్ప ఎస్ఆర్ఎస్‌పిలో నీళ్లు రావు. ఆశలు అడుగంటిపోయాయి. అదేవిధంగా సింగూరును ప్రత్యక్షంగా ఈ సంవత్సరం మనం చూస్తున్నాము. గోదావరి నీళ్లు హైదరాబాద్‌కు వచ్చాయి కాబట్టి ఇక్కడి ప్రజలు ఈ రోజు బ్రతికున్నారు. గండి పేట, ఉస్మాన్ సాగర్ చెరువులన్నీ ఎండిపోయాయి. ఎచ్ఎమ్‌డబ్ల్యూఎస్ ద్వారా వచ్చే గోదావరి జలాలు మనకు అందాయి కాబట్టి ఈ మాత్రం అన్నా హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోగలిగాము. ఇవన్నీ మీరు చూస్తున్నారు కదా. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాజెక్టులను కట్టుకోవాలంటే రీడిజైనింగ్ చేయాలా? వద్దా? ఏమి చేయాలనేది గౌరవ సభ్యులు సూచన చేయాలి. మహారాష్ట్ర, కర్ణాటక నిర్మించినటువంటి బ్యారేజీలను చూడండి. ఇలాంటి ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. సభ్యులకు నేను పెన్‌డ్రైవ్‌ను అందించాను. మీరు వాటన్నింటిని తర్వాత చూడండి. లంచ్‌టైమ్ వారికి ఎక్కువగా ఇవ్వండి. వారి వారి కార్యాలయాలల్లో వారిని చూడనివ్వండి. ఆ తర్వాత మళ్లీ చర్చ చేద్దాము. ఎంత సమయము అయినా కూర్చుందాము.

ఖమ్మం జిల్లాలో ఇందిరా సాగర్, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టులు ఉన్నాయి. రెండు ప్రాజెక్టులను గత ప్రభుత్వాలు ప్రారంభించాయి. ఈ ఖమ్మం జిల్లాలో 7మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాళ్లు తీసుకున్నారు. మీ అందరికి ఆ విషయం తెలుసు. గోదావరి నది మీద రుద్రమకోట అనే ప్రాంతంలో ఇందిరాసాగర్ యొక్క హెడ్‌వర్క్స్ ఉన్నాయి. ఇంటీరియర్ పంప్ హౌస్‌లు పెట్టుకొని అక్కడకు నీళ్లు

తెచ్చుకోవాలి. 7మండలాలు అంధ్రాకు పోయిన దరిమిలా ఆ హెడ్‌వర్క్స్ పంప్ హౌస్‌లు ఆంధ్రాకు పోయాయి. కాబట్టి వీటిని రీడిజైనింగ్ చేయాలా వద్దా, తెలంగాణకి నీళ్లు రావాలా వద్దా, రీడిజైనింగే వద్దు, అంటే నీళ్లు తెలంగాణకు ఎలా రావాలి? తప్పకుండా రీడిజైనింగ్ చేయాలి. ఇందిరాసాగర్ ప్రాజెక్టు పరిస్థితి ఈ విధంగా ఉన్నది. మరొక ప్రాజెక్టు రాజీవ్‌సాగర్ ప్రాజెక్టు. తెలంగాణ మీద జరిగిన కుట్రలు చెపితే నమ్మలేకుండా ఉంటాయి. ఇదే శాసనసభలో ఆ రోజు నేను కూడా ఉన్నాను. కిన్నెరసాని నీళ్ల కోసం ఆ రోజు పంచాయతీ చేశారు. కిన్నెరసాని దగ్గర గిరిజనులు ఉంటారు. ఖమ్మం జిల్లా శాసనసభ్యులకు ఈ విషయం తెలుసు. వారికి నీళ్లు ఇవ్వకూడదని సమైక్యరాష్ట్రం వారు ఇదే శాసనసభలో వాదించారు. ఇది కేవలం పవర్ కోసం, కెటిపిఎస్ కోసం కట్టిన ప్రాజెక్టు మీకు ఇరిగేషన్‌కు లేదని, మీకు నీళ్లు ఇచ్చే ప్రసక్తే లేదని ఆనాడు సమైక్యరాష్ట్రం వారు మాట్లాడారు. ఇప్పుడు మనం దాని కోసం ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా గిరిజనులకు నీళ్లు ఇస్తాము. ఇది 1960లో కట్టిన ప్రాజెక్టు. 1964లోనో, 1965లోనో పూర్తయింది. నాకు కరెక్ట్‌గా తెలియదు. ఆ వివరాలు నా దగ్గర లేవు. ఇది ఒక విచిత్రమైన కథ. ఏ మూర్ఖ ప్రభుత్వం కూడా ఈ విధంగా చేయదు. కుట్ర చేశారు. కారణం ఏమంటే ఇందులో ఉండే నీళ్లు నేరుగా ధవళేశ్వరం పోవాలి. ఇక్కడ తెలంగాణ ఎండినా, చచ్చినా పట్టించుకునే పరిస్థితి లేదు. 1960లో పూర్తయిన కిన్నెరసాని ప్రాజెక్టుకు రాజీవ్‌సాగర్ ఎత్తిపోతల పథకం అనేది ఏదైతే పెట్టారో ఈ కిన్నెరసాని ప్రాజెక్టు దగ్గర మానవసంచారమనేదని లేకుండా చేయాలని అక్కడ ఎటువంటి ఆపరేషన్ పనులు ఉండకూడదనే ఉద్దేశ్యంతో 1996-1999 వరకు ఈ ప్రాజెక్టును తీసుకువెళ్లి వైల్డ్ లైఫ్ శాంక్చురీకి నోటిఫై చేశారు. ఏ బాధ్యత గల ప్రభుత్వం ఈ విధంగా చేస్తుందా? ఆనాటి సమైక్య పాలకులు, సమైక్య ప్రభుత్వం ఆనాడు చేసిన పని ఏమంటే ఆల్‌రెడీ ప్రాజెక్టు నిర్మాణమైన కిన్నెరసాని ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణ జోన్ క్రింద డిక్లేర్ చేస్తూ, ఎకో జోన్ కూడా 10కిలోమీటర్లు మేరకు పెట్టారు. అంటే కిన్నెరసానికి 10 కిలోమీటర్ల దూరం వరకు మానవ సంచారం అనేది ఉండకూడదు. ఇప్పుడు మన ప్రభుత్వం తరపున ప్రపోజల్ పెట్టాము. ఎకో జోన్‌ని తగ్గిస్తామంటున్నారు. గత పాలకులు అంతర్ రాష్ట్ర వివాదం పెట్టారు. పర్యావరణ పంచాయతి పెట్టారు. రాజీవ్ సాగర్ ప్రాజెక్టుకు దుమ్ముగూడెం నుంచి నీళ్లు తీసుకోవాలి. నీళ్లు తీసుకొని ప్రపోస్డ్ కెనాల్ ద్వారా 40 కిలోమీటర్లు దూరం వరకు వన్యప్రాణి సంరక్షణ క్రింద వస్తుంది. 22 కిలోమీటర్లు ఎకోజోన్‌లో వస్తుంది. అంటే అదంతా అడవి ప్రాంతం. 18 కిలోమీటర్లు మాత్రం వన్యప్రాణి సంరక్షణగా డిక్లేర్ చేసిన ప్రాంతం వస్తుంది. ఇలా చేస్తే కాలువ ద్వారా నీళ్లు రావు. ఈ విధంగా చేస్తే మనకు నీళ్లు ఏవిధంగా వస్తాయి. నీళ్లు వచ్చే పద్ధతి ఇదేనా. రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుకు కొంత దూరం మేరకు పైప్ లైన్ వేశారు. కిన్నెర సాని క్లియరెన్స్ లేదు. రిజర్వాయర్ పని మొదలు పెట్టరు. దుమ్ముగూడంలో ఇంటీరియల్ పనులు ప్రారంభం కావు. ఈ మహత్తరమైన ప్రాజెక్టుకు సంబంధించి 1450 కోట్లు ఎస్కలేషన్ కాంట్రాక్టర్‌కు ఇచ్చారు. ప్రాజెక్టులు కడితే ఎలక్ట్రోమెకానికల్ పర్ఛేజస్ అంటే ఆ ప్రాజెక్టుకు అవసరమైన మోటర్లుకానీ, పెప్పులు కానీ ఎప్పుడు కోనాలంటే ప్రాజెక్టు దాదాపు 60నుంచి 70శాతం పూర్తయితే పంపులకు, పెప్పులకు ఆర్డర్లు ఇస్తారు. అప్పుడు పూర్తి స్థాయి డబ్బును చెల్లించి ఆ మోటర్లను, పెప్పులను తెచ్చుకోవాలి. తెలంగాణలో కొన్ని వేల పెప్పులు వృథాగా ఉండిపోయాయి. రూ.750కోట్లు పెచైలుకు బిల్లులు పే చేశారు. ఎవరి కమీషన్ వాళ్లు తీసుకున్నారు. కానీ, ఆ ప్రాజెక్టు వలన ఎవరికి ఉపయోగం లేకుండా పోయింది. ఇలాంటి పెప్పులు చాలా చోట్ల ఎక్కడ పడితే అక్కడ ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులు ఈ విధంగా ఉన్నాయి. ఇందిరాసాగర్ ప్రాజెక్టు హెడ్ వర్క్‌తో సహ భూభాగం నది అన్ని ఇప్పుడు అంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయాయి. ఇవన్నీ కూడా మీరు చూసారు కదా వీటిని రీడిజైనింగ్ చేయాలా వద్దా చెప్పండి. ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రజలు కరువుకు గురై బాధపడుతుంటే రీడిజైన్ చేసి అక్కడ నీళ్లు తీసుకొని రావాలా?వద్దా? తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఫలితం ఖమ్మం జిల్లా ప్రజలకు దక్కాలా? వద్దా అని గౌరవ సభ్యులు దయచేసి చెప్పాలి. ఏమి చేయాలో ఏమి వద్దో అని ఈ సభ ప్రభుత్వానికి గైడెన్స్ ఇవ్వాలి. ఈ విధంగా చాలా ప్రాజెక్టులు ఉన్నాయి.

డా.కె.లక్ష్మణ్ : సార్, కిన్నెరసాని ఎన్ని టిఎంసిల ప్రాజెక్టు?

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: కిన్నెరసాని సుమారు 11టిఎంసిలు ఉంటుంది. తర్వాత రూ.8000కోట్లు ఖర్చుపెట్టినది ప్రాజెక్టు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్. ఈ ప్రాజెక్టును ఏలా కట్టారో మీకు చెబుతాను. ఈ ప్రాజెక్టు దగ్గరకు నేనుస్వయంగా వెళ్లాను. ఈ దేవాదుల ప్రాజెక్టు దగ్గర గెస్ట్‌హౌస్ ఉన్నది. నేను అక్కడకు వెళ్లినప్పుడు ఆ గెస్ట్‌హౌస్‌లోనే కూర్చొని సమీక్ష కూడా చేశాము. గోదావరి నది దగ్గర పంప్ హౌస్‌లోకి నీళ్లు వచ్చే ఛానల్ ఉన్నది. గోదావరి నదిలో నీళ్లు ఉంటాయి. నది పారుతున్నాకూడా దేవాదుల పంప్‌హౌస్‌కు మాత్రం నీళ్లు రావు. ఈ ప్రాజెక్టును 2001లో జై తెలంగాణ నినాదాలు చేసి, వరంగల్‌లో నేను ఒక పెద్ద బహిరంగ సభను పెట్టినప్పుడు, ఆనాటి ముఖ్యమంత్రిగారు తాఫీ, మేస్త్రీలను తీసుకొని పోయి గోదావరి ఒడ్డుకు పునాది రాయిని వేశారు. 50 టిఎంసిల నీళ్లు కేటాయించాము. 5లక్షల ఎకరానికి నీళ్లు వస్తాయి, 18 నెలల్లోనే ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పారు. వారు

2001లో ఈ విధంగా చెప్పారు. ఈరోజు మనం 2016 సంవత్సరంలో ఉన్నాము. అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం ఉండేది. ఆ తర్వాత 10సంవత్సరాలు వరుసగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. మాములుగా 170 రోజులు లోగా ఈ పంప్ హౌస్‌కి నీళ్లు రావాలి. దీని క్రింద ప్రతిపాదించిన ఆయకట్టు రెగ్యులర్ ఇరిగేషన్, రీజనరేషన్ రెండు కలిపి ఆరు లక్షల ఇరవైవేల ఎకరాలకు ఈ ప్రాజెక్టు క్రింద నీటి పారుదలకు ప్రతిపాదించారు. 60 నుండి 70 రోజులకు కూడా మోటర్లు ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి ఇక్కడ లేదు. మేము ఈ విషయం గురించి అడిగితే మీరు చెక్‌డ్యాం కట్టుకోవచ్చుకదా అని అంటున్నారు. చాలా రోజుల చర్చ జరిపిన తర్వాత కాంతనపల్లిలో చెక్‌డ్యాం పెట్టారు. 86శాతం లెవల్‌తో కాంతనపల్లిలో చెక్‌డ్యాం పెట్టారు. తర్వాత చత్తీస్‌గడ్ రాష్ట్రం నుంచి సమస్య వచ్చింది. ఒక అంతరాష్ట్ర వివాదాన్ని ఆహ్వానించారు. 11500ఎకరాలు కాంతపల్లికి ఇరువైపుల ఉన్న గిరిజన భూములు మునుగుతాయి. చత్తీస్‌ఘడ్‌కు కొంత దూరం పోయిన తర్వాత వారి భూములు కూడా మునుగుతాయి. ఈ కాంతపల్లికి కూడా నేను స్వయంగా పోయాను. అక్కడ ప్రజలతో, ప్రజాసంఘాలతో నేను మాట్లాడాను. మా భూములు మునిగితే ఏలా అని నన్ను అడిగారు. ఏ ప్రాజెక్టు రూపకల్పన చూసినా ఈ విధంగానే కనపడుతుంది. ఈ ప్రాజెక్టును రీడిజైనింగ్ చేయాలా వద్దా? రూ.8వేల కోట్లుతో నిర్మాణం చేయబడ్డ ఈ ప్రాజెక్టును రక్షించుకోవాలా? వద్దా? ప్రతిపాదించిన నీళ్లు వరంగల్‌కు తెచ్చుకోవాలావద్దా? అని మిమ్మల్ని అడుగుతున్నాను. ఈరోజు ఈ రీడిజైనింగ్ భాగంలోనే కాంతపల్లి సెడ్జ్ ఈ బ్యారేజీని సిఫ్ట్ చేసి చత్తీస్‌ఘడ్‌తో వివాదం లేకుండా ఆదివాసుల భూములు మునగకుండా ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా అక్కడ కొత్తూర్ అనే ప్రాంతం దగ్గర తుపాకుల గూడెం వద్ద ఈ బ్యారేజిని నిర్మిస్తున్నాము.

12.50 మ. చత్తీస్‌ఘడ్ తో వివాదం లేదు. మునిగిపోయే 11,500 ఎకరాల భూములు, కాంతనపల్లి ప్రాజెక్టులో మునిగిపోయే ఆదివాసీల భూములు ఇప్పుడు ముంపుబారి నుంచి తప్పించబడి అదంతా ఆయకట్టు కిందకు వస్తాయి. ఆ పొలాలన్ని పారతాయి. ఈ రీ డిజైనింగ్ చేయాలా వద్దా ఈ రీ డిజైనింగ్ వల్ల తెలంగాణాకు ఏమన్నా ప్రమాదమా? ప్రజలకు నష్టమా? ఏమిటనే విషయం గౌరవ సభ్యులందరు చర్చలో పాల్గొన్నప్పుడు చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి దగ్గర కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. దక్షిణ తెలంగాణకు వెళితే మహబూబ్ నగర్ జిల్లా వలసల జిల్లాగా పేరు ప్రతిష్టలు గాంచింది. తమరికి సభ్యులకు తెలియంది కాదు. లక్షల మంది అక్కడి నుంచి వలస పోతున్నారు. దాని ఖర్మ అని దాన్ని వదిలేశారు. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ వాటర్ తో నడుములు వంగిపోయిన జిల్లా. ఈజీ సొల్యూషన్స్ ఉన్నా నిర్లక్ష్యం చేయడం వల్ల దెబ్బతిన్న మరో దక్షిణ తెలంగాణ జిల్లా ఈ నల్గొండ జిల్లా. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ పక్కనే ఉన్నా వంద శాతం కృష్ణా బేసిన్‌లో ఉంటుంది. అది కృష్ణా నది నుంచి నీటి హక్కులు కలిగి ఉంటుంది. దానికి ఎక్కడో వందల కిలోమీటర్ల దూరంలో ఉండే గోదావరి నుంచి ప్రాణహిత చేవెళ్ల అనిపెట్టి అది అమలు కాలేదని దానికి ముడి వేశారు. దక్షిణ తెలంగాణ చరిత్ర చాలా భయంకరంగా ఉంది.

ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టు నల్గొండ జిల్లాలో ఉంది. ఇది ప్రపంచంలోనే లాంగ్ డిస్టెన్స్ టన్నెల్. Entire world లో 44 కిలోమీటర్ల టన్నెల్ దీని తరువాత మళ్లీ ఒక 7 కిలోమీటర్ల వరకు ఇంకొక టన్నెల్ ఉంది. ఆ టన్నల్ కంప్లీట్ కావాలి, ఆ టన్నల్ అయితే అయిపోయిందనుకోండి కాలువలు, అక్విడేట్లు అన్నీ పూర్తయి ఇది ముందుకు వెళ్లాలి. 1969 ఎక్స్‌టెన్షన్ తరువాత మాకు నీళ్లు ఇవ్వాలని అడిగితే నాగార్జున సాగర్ ఎడమ కాలువల మీద లిఫ్టులు పెడతామనీ, శ్రీశైలం ఫోర్స్ ద్వారా నీళ్లు కాలువల ద్వారా తెస్తామని ఆనాడు చెప్పారు. దాన్ని ఎవరు పట్టించుకోలేదు. అది మరుగున పడిపోయింది. తరువాత మళ్లీ చర్చోపచర్చలు జరిగాయి. తెలంగాణ ప్రాజెక్టుల మీద చర్చలు జరుగుతాయి కాని తెగవు, ముందుకు రావు. ఎన్.టి. రామారావు గారు ఉన్నప్పుడు మళ్లొకసారి చర్చ పెడితే ఇది కాలువా, లిఫ్టా, సొరంగమా అనే చర్చ జరిగింది. చర్చ పెడితే దీని గురించి ఎందుకు చర్చ పెడతారు. వైల్డ్ లైఫ్ శ్యాంక్చురీ టైగర్ వాలీ గురించి చర్చ పెట్టారు. దాన్ని నాగార్జున సాగర్ టైగర్ వాలీ అంటారు.

ఇక్కడ నుంచి ఇక్కడకు 44 కిలోమీటర్లు ఉంటుంది. దీంట్లో టన్నెల్ బోర్డ్ మిషన్ టి.బి.ఎమ్. అని పెట్టారు. దాని పద్దతి ఎలా ఉంటుందంటే అది ముందుకు పోదు వెనుకకు రాదు. ఈ టి.బి.ఎమ్. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ టన్నల్ చేసినా తవ్వుకుంటూ వెళుతూ, వెళుతూ టన్నల్ రెండు వైపుల నుంచి తవ్వుతారు. ఇటు వైపు నుంచి అటు వైపు నుంచి రెండు తవ్వుకుంటూ వచ్చి ఒక చోట కలిసి సొరంగం క్లియర్ అయిన తరువాత ఆ మిషన్ పక్కకు దారి చేసుకుంటూ వెళితే ఆ మిషన్‌ను అక్కడే వదిలేస్తారు. డెడ్ చేసేస్తారు. మిషన్‌ను బయటకు తీయరు. టి.బి.ఎమ్. మెకానిజం ఇది. ప్రపంచవ్యాప్తంగా కూడా ఇదే ఉంది.

టన్నల్ బోర్ మిషన్‌లు అందులోనే ఉంచారు. అవి ముందుకు పోవు, వెనుకకు రావు, ఆ పని కాదు. ఇంజనీర్లను అడిగితే, ఇదే స్పీడ్ తో జరిగితే అంచనా ప్రకారం ఇంకో 3 సంవత్సరాలు పట్టవచ్చు అన్నారు. శ్రీశైలంలోకి అప్పుడప్పుడు నీళ్లు వచ్చినప్పుడు నీళ్లు పోవడం మునిగి

పోవడం మళ్లీ దాన్ని క్లియర్ చేయడం జరుగుతోంది. దీన్ని తప్పే పద్ధతి ఏమిటంటే, టైగర్ వాలీ కాబట్టి అందులోకి మానవ సంచారం ఉండరాదు. వెళితే అబ్జక్షన్. మళ్లీ ఎవరో వెళ్లి కోర్ట్ నోటీస్ ఇస్తారు. పర్యావరణ సంఘాలొచ్చి పర్యావరణ వ్యతిరేకం అంటారు. ఒక షాట్ పెట్టుకొని కనీసం గాలి వెలుతురు టన్నల్లోకి వచ్చే విధంగా చేసుకుందామంటే వీలు లేకుండా పెట్టారు. టన్నల్‌లో ఆ ఎండ్ నుంచి ఈ ఎండ్ వరకు గాలి పంప్ చేస్తారు. ఆ గాలి పీల్చుకుంటూ డ్రైవర్ టన్నల్ తవ్వాలి. ఈ విధంగా ఎవరైనా పెడతారా, ఇది నీళ్లు ఇచ్చే విధానమేనా?

ఎస్.ఎల్.బి.సి. గురించి ఎప్పటి నుంచో వింటున్నాము. అది ఎన్ని సంవత్సరాలకు కంప్లీట్ కావాలి. ఇది ఎవరి పాపం, తెలంగాణ ప్రజలు ఎందుకు శిక్షఅనుభవించాలి. ఇదీ పరిస్థితి. ఇది జరిగేటప్పుడు ఆ బోర్ తవ్వుకుంటూ తవ్వుకుంటూ వెనుక లైనింగ్ చేసుకుంటూ పోతుంది. దాన్ని అందులోంచి లాగేద్దాము ఏదన్నా కొత్త పద్ధతి పెడదామంటే లాగలేము. లాగాలంటే వెనుక చేసిన లైనింగ్ అంతా కూలగొట్టాలి. దాన్ని కొనసాగించడం తప్ప గత్యంతరం లేక భయంకరమైన పరిస్థితుల్లో కూరుకుపోయినటువంటి పరిస్థితి ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టుది. దీని గురించి పర్యావరణ మినిస్టర్ గారిని అడిగాము. మీరు స్పెషల్‌గా అప్లై చేయండి మధ్యలో రెండు షాట్స్ పెట్టుకోవడానికి అవకాశం ఇస్తావన్నారు. ఆ ప్రయత్నం కొనసాగుతోంది.

పాలమూరు జిల్లాకు వస్తే కల్వకుర్తి ఆన్ గోయింగ్ ప్రాజెక్టు పెండింగ్‌లో ఉంది. దానికి కావాల్సిన నిధులు ఇవ్వలేదు. కేవలం లిఫ్ట్, కాలువలు పెట్టారే తప్ప దాంట్లో రిజర్వాయర్లు లేవు. ఎక్కడా స్టోరేజ్ కెపాసిటి లేదు. టి.ఆర్.ఎస్. గవర్నమెంట్ మొన్న ఫ్రెష్‌గా కనీసం ఒక 20 టి.ఎమ్.సి.ల నీళ్ల కోసం ఏ ఊరికి ఆ ఊరికాడ ఉండే చెరువులను పెద్దగా చేసి స్టోరేజ్ కెపాసిటి పెంచడానికి ప్రభుత్వం ఆదేశం ఇచ్చింది. ఇప్పుడు సర్వే జరుగుతోంది. అది జరిగితే అదొక సమగ్రమైన ప్రాజెక్టు అయ్యే ఆస్కారం ఉంది. దాంట్లో ప్రతిపాదించినటువంటి మూడు లక్షల ఆయకట్టులకు ఖచ్చితంగా జూన్ వరకు ఈ సీజన్‌లో ఒక లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వచ్చే సంవత్సరం వరకు అంటే 2017వ సంవత్సరంలో వంద శాతం కల్వకుర్తి యొక్క మూడు లక్షల నలభై వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చి తీరుతాము. ఈ లోపు అవకాశం ఉంటే స్టోరేజ్ కెపాసిటీని కూడా పెంచి దాన్ని సంపూర్ణంగా ఒక సమగ్రమైన ప్రాజెక్టుగా రూపుదిద్ది కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కంప్లీట్ చేస్తామని గౌరవ సభ్యులకు, సభ ద్వారా ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను.

ఈ సీజన్‌లో ఖచ్చితంగా ఒక లక్షా యాభై వేల ఎకరాల కోసం రెండు చోట్ల పనులు అవుతున్నాయి. ఒకటి జొన్నల బోడ దగ్గర, ఇంకొకటి గుడిపల్లి గట్టు దగ్గర మిషన్‌లు నడుస్తున్నాయి. ఈ మధ్యనే సి.ఎమ్. క్యాంప్ ఆఫీస్ నుంచి నా కార్యదర్శి వెళ్లి ప్రత్యక్షంగా చూసొచ్చారు. శాసనసభ సమావేశాలు అయిన తరువాత ఆ లిఫ్ట్‌ల పనితీరు చూడడానికి నేను కూడా స్వయంగా వెళతాను. వాటిని వేగవంతం చేసి జూన్ వరకు ఎంతవరకైతే అంత వరకు కనీసం లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాం. 2017 జూన్ తరువాత వంద శాతం, మొత్తం మోటర్లన్నీ పని చేయించి స్టోరేజ్ రిజర్వాయర్లను కనీసం పాక్షికంగా అయినా నిర్మాణం చేసి తప్పకుండా మూడు లక్షల నలభై వేల ఎకరాలకు నీళ్లు ఇస్తాము.

మరో ఎత్తిపోతల పథకం దానికి నికర జలాల కేటాయింపు ఉంది. అది భీమా ప్రాజెక్టు. ఆల్‌మోస్ట్ తొంభై తొంభైఐదు శాతం పూర్తి కావొచ్చింది. దాన్ని ఈ సీజన్‌లోనే కంప్లీట్ చేసి పూర్తి ఆయకట్టుకు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే లిఫ్ట్ ఇరిగేషన్ పనులు అయినా, డిస్ట్రిబ్యూషన్ పనులు ఇంకా కాలేదు. ఈ సంవత్సరం పాక్షికంగా వస్తుంది. వచ్చే సంవత్సరం వరకు దాన్ని పూర్తి చేస్తాము.

మరొకటి ఏమిటంటే ఆర్.డి.ఎస్. లో మనకు అన్యాయం జరిగింది. నడిగడ్డ అంతా చెడిపోయింది. నడిగడ్డ ప్రాంతం కోసం నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ మనం పెట్టుకున్నాం. అది కూడా పూర్తవుతోంది. దానికి అడిషనల్‌గా ఈ సంవత్సరం చాలా వరకు ఇచ్చే అవకాశం ఉంది. అడిషనల్‌గా సెకండ్ లిఫ్ట్ దగ్గర ఉన్న రేలంపాడు రిజర్వాయరు దగ్గర నుంచి గట్టుమండలానికి కూడా ఒక 25 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి కొత్తగా ఎస్టిమేషన్ చేయమని చెప్పాము. ఎస్టిమేట్ వేశారు. దాన్ని కూడా ప్రభుత్వం సాంక్షన్ చేస్తుంది. దాంతో ప్రతిపాదిత నెట్టెంపాడు ఆయకట్టు కంటే మరొక 25 వేల ఎకరాలకు గట్టుమండలానికి కూడా ప్రభుత్వం నీళ్లు ఇస్తుంది.

అదేవిధంగా ఆర్.డి.ఎస్‌లో నష్టపోయిన దాని కోసం తుమ్మిళ్ల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి 16 టి.ఎమ్.సి. ల నీటితో ఆర్.డి.ఎస్. దిగువ భాగాన్ని బాగు చేయమని కూడా ఆదేశాలు ఇచ్చాము. ఆ పని కూడా ప్రారంభిస్తాము. తప్పకుండా ఆర్.డి.ఎస్. కెనాల్ కింద నష్టపోయిన దాన్ని ఆ తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా పూర్తి చేసి ఆర్.డి.ఎస్. ఆయకట్టును కూడా తిరిగి రాబట్టుకుంటాము.

ఈ లిఫ్ట్‌ల విషయంలో పాతవి, ఆన్‌గోయింగ్‌స్కీమ్స్ ఈ విధంగా ఉంటే వాటికి కొంచెం అడిషనాలిటి చేయడం ద్వారా 8 లక్షల ఎకరాలు ఈ ప్రతిపాదిత లిఫ్ట్‌ల ద్వారా పాలమూరు లోకి రావాలి. ఇది పోను

మరో 7 లక్షల ఎకరాలు మహబూబ్‌నగర్‌కు, 5 లక్షల ఎకరాలు రంగారెడ్డి జిల్లాకు తీసుకురావడం కోసం పాలమూరు ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశాము. దాని ప్లానింగ్ అంతా తెలంగాణ ప్రభుత్వమే చేసింది. ఈ మధ్యనే దానికి సంబంధించి హైకోర్టు కూడా కంప్లీట్ క్లారిటీ ఇచ్చింది కాబట్టి దాన్ని ఖచ్చితంగా అమలు చేసుకుంటాము. దాంట్లో ఎలాంటి అనుమానం లేదు. దీంట్లో ఆ జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, శాసన సభ్యులు ల్యాండ్ ప్రొక్యూర్‌మెంట్‌లో చాలా పెద్ద పని చేశారు. ఆ విధానం ఎలా ఉంటుందంటే మచ్చుకు ఈ ఒక్కటి చూస్తే మనకు అర్థం అవుతుంది. రీ డిజైనింగ్ ఎందుకు చేస్తున్నామో ఈ ఒక్క విషయం చూస్తే మనకు అర్థం అవుతుంది.

(సి.ఎమ్. గారు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చూపిస్తూ ప్రసంగించారు.)

ఇది శ్రీశైలం రిజర్వాయర్. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లు ఇక్కడే ఉన్నాయి. ఇది కె.ఎల్.ఐ.ఎస్.ఆర్. మనకు స్పష్టంగా కనపడుతోంది. దీని కోసం నీళ్ల చేసిన పద్ధతి ఏమిటంటే ఇందులో నుంచి తీసుకోవాలి. ఇది ఎల్లూరు రిజర్వాయర్. ఇదేమన్నా రిజర్వాయర్ లా కనపడుతోందా? అది పాయింట్ 3 పాయింట్ 4, టి.ఎమ్.సి. అంటే కనీసం ఒక టి.ఎమ్.సి. కూడా కాదు. దీంట్లో పోస్తూ ఉండాలి పోతూ ఉండాలి. పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ కన్సీవ్ చేస్తున్నప్పుడు నేను ఇంజనీర్లను అడిగాను. ఇక్కడో మంచి గుట్ట కనపడుతోంది కదా, ఇటో గుట్ట ఉంది, ఇటో గుట్ట ఉంది. ఈ రెండు మూడింటి మధ్యలో వేస్తే కొంచెం పెద్దగా వచ్చేట్టు ఉంది. పరీక్ష చేయమన్నాను. ఇప్పుడు అది 10 టి.ఎమ్.సి. ల ప్రాజెక్టు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి మొట్టమొదటి ప్రాజెక్టు నార్లపూరు ప్రాజెక్టు. ఇది మంత్రి జూపల్లి క్రిష్ణారావు గారి నియోజకవర్గంలో ఉంది. వారే నిలబడి ల్యాండ్ ప్రొక్యూర్‌మెంట్ కూడా చేయించారు. 10 టి.ఎమ్.సి. ల ప్రాజెక్టు ఇక్కడ వస్తోంది.

దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలి. సమైక్య రాష్ట్రంలో ఆనాటి పెద్దలు ఈ ప్రయత్నం ఎందుకు చేయలేదు. ఎల్లూరును అనుకొనే ఇది ఉంది. ఎక్కడో దూరంలో లేదు. దీని కోసం పరిశోధన అక్కర లేదు. ఎల్లూరు సిస్టం పెట్టారు తప్ప ఇలాంటి రిజర్వాయర్ ఎందుకు కట్టలేదు. కట్టరు సమైక్య రాష్ట్రంలో మన బ్రతుకు అది. అవకాశాలు ఉన్నా తెలంగాణకు రావు, రానివ్వరు. ఇప్పుడు మేము చేసిన రీ డిజైనింగ్‌లో ఇది 10 టి.ఎమ్.సి. లు ఉంది.

సెకండ్ స్టేజ్‌లో ఏదులా రిజర్వాయర్ ఉంది. ఇక్కడ 6.55 టి.ఎమ్.సి. లతో ఏదులా రిజర్వాయర్ వస్తోంది. అదేవిధంగా 16.58 టి.ఎమ్.సి. లతో వట్టెం రిజర్వాయర్ వస్తోంది. ఇది నాగర్ కర్నూల్ నియోజక వర్గంలోకి వస్తుంది. ఇక్కడ నుంచి లిఫ్ట్ లేకుండానే కరివెన రిజర్వాయర్ ఇది దేవరకద్ర జడ్చర్ల నియోజక వర్గంలోకి వస్తోంది. ఈ కరివెన రిజర్వాయర్ 19.50 టి.ఎమ్.సి. లు. ఉద్దండాపూర్ రిజర్వాయర్, ఇది జడ్చర్ల నియోజక వర్గంలోకి వస్తుంది. ఇది 16 టి.ఎమ్.సి. ల ప్రాజెక్టు. ఈ విధంగా ఇదంతా రూపకల్పన జరిగి టెండర్లు కూడా పిలిచారు.

(సి.ఎమ్. గారు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చూపిస్తూ ప్రసంగించారు.)

ఇక్కడ నుంచి ఇదంతా లక్ష్మీ దేవి పల్లి. ఇది కొందూరు మండలంలో షాద్ నగర్ నియోజక వర్గంలో ఉంటుంది. ఇది 670 మీటర్ల ఎత్తులో ఉంటుంది. తెలంగాణాలోనే అత్యంత ఎత్తైన ప్రాంతం ఈ లక్ష్మీ దేవి పల్లి గ్రామం. కొందూరుకు నియోజక వర్గం ఈ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్. ఒకసారి నీళ్లు మనం ఇక్కడ నుంచి తీసుకొంటే ఇక్కడ నుంచి తెలంగాణలో ఏ ప్రాంతానికైనా పంపించే అవకాశం ఉంటుంది. ఇక్కడ నుంచి మన కొందూరు మండలానికి ఫరూక్ నగర్ మండలానికి కేశంపాడు మండలానికి నీళ్లు వెళుతున్నాయి. ఇబ్రహీంపట్నానికి కూడా ఈ ప్రాంతం నుంచే నీళ్లు తీసుకు వెళ్లే అవకాశం ఉంది. కాబట్టి ఇది తీసుకున్నాము. ఇక్కడ నుంచి మళ్లీ లిఫ్ట్ లేకుండా అనంతారామ్ రిజర్వాయర్ 8.4 టి.ఎమ్.సి. తో ఉంది. దీని కింద హేమ సముద్రం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లా కోసం. ఈ 8.4 టి.ఎమ్.సి. నుంచి కంప్లీట్ గా ఇటు కొడంగల్ మండలం కొడంగల్ నియోజక వర్గానికి కాని కింద ఉన్న నారాయణపేట నియోజక వర్గానికి గాని సంపూర్ణంగా పుష్కలంగా నీళ్లు వస్తాయి.

ఇదే అనంతారామ్ రిజర్వాయర్ నుంచి ఈ కెనాల్ ద్వారా రంగారెడ్డి జిల్లాకు ఇటు తాండూరుకు, వికారాబాద్‌కు, చేవెళ్లకు, పరిగి కి నాలుగు నియోజక వర్గాలకు నీళ్లు వెళతాయి. ఈ విధంగా పశ్చిమ రంగారెడ్డి జిల్లాలో అక్కడొక మూడున్నర, నాలుగు లక్షల ఎకరాలకు తూర్పు రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరానికి మొత్తం కలిపి రంగారెడ్డి జిల్లాకు ఐదు లక్షల ఎకరాలు పాలమూరుకు ఏడు లక్షల ఎకరాలకు అని పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా డిజైన్ చేశాము. దాదాపు రూ. 35,000 కోట్ల రూపాయల ప్రాజెక్టు ఇది.

మహబూబ్‌నగర్ జిల్లాకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా, ఇది వలసల జిల్లా కాబట్టి మన హక్కు మనం తీసుకొని ఖచ్చితంగా ప్రాజెక్టు నిర్మిస్తున్నాం. తప్పకుండా దీన్ని నేనే స్వయంగా పర్యవేక్షించి అన్ని ప్రాజెక్టులతో పాటు అత్యంత వేగంగా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. కరువు జిల్లాను ఒక ఆకుపచ్చని జిల్లాగా పాలమూరును మారుస్తాము.

(సి.ఎమ్. గారు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చూపిస్తూ ప్రసంగించారు.)

ఇది దిండి అధ్యక్ష నిజాం కాలంలో నిజాం రాజు కట్టినటువంటి దిండి రిజర్వాయర్. దిండి రిజర్వాయర్ నుంచి మనకు నల్గొండ జిల్లాలో మునుగోడు దేవరకొండ, సెకండ్ లిఫ్ట్ తరువాత దీంట్లో గ్రావిటి తో నీళ్లు వేసుకుంటే మొత్తం అంతటికి ఒక మూడు లక్షల ఎకరాలకు ఈ కెనాల్ ద్వారా, ఏదుల నుంచి మనం తీసుకొన్నట్లయితే ఏది అడ్వాన్టేజ్ పాయింట్ అనేది, ఎగ్జామినేషన్ చేయడం జరుగుతోంది. ఫైనల్ డిసిషన్ బహుశా వన్ వీక్, టూ వీక్స్ లో అయిపోతుంది. ఇక్కడి నుంచి టోటల్ గ్రావిటీకి నీళ్లు వెళ్లే అవకాశం ఉంది.

ఈ విధంగా అనేక రిజర్వాయర్ల నిర్మాణం చేసుకొంటూ మునుగోడు దేవరకొండ ప్రాంతాలకు నీళ్లు ఇస్తూ చౌటుప్పల్ వరకు కాడా గ్రావిటీ తోనే వెళుతోంది. చౌటుప్పల్ దగ్గర మనకు నేషనల్ హైవే కనబడుతుంది. చౌటుప్పల్ టౌన్ నుంచి హైదరాబాద్ కోసం. నేను జి.హెచ్.ఎమ్.సి. ఎన్నికల సందర్భంగా ప్రజలకు చెప్పాను. హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ పరిస్థితి కూడా ఉండవల్సిన పరిస్థితిలో లేదు. అటు కృష్ణా నుంచి వస్తే 160, 170 కిలో మీటర్లు వెనుక ఇటు గోదావరి నుంచి వస్తే 200 కిలో మీటర్ల పైచిలుకు. ఒకవేళ కుదా కే వాస్తే మధ్యలో ఏదన్నా ఇబ్బంది జరిగితే ఒక వారం రోజులు నీళ్లు రాని పరిస్థితి ఏర్పడితే, కోటి జనాభా ఉన్నటువంటి హైదరాబాద్ పట్టణం పరిస్థితి ఏమి కావాలి.

1.05 మ. ఒక వేళ మధ్యలో ఏదైనా ఇబ్బంది అయితే కోటి జనాభా ఉన్న హైదరాబాద్ పరిస్థితి ఏమి కావాలి? అందుకోసం నగరానికి అత్యంత సమీపంలో ఇరిగేషన్‌తో లింకు లేకుండా ఖచ్చితంగా రెండు రిజర్వాయర్లు ఉండాలి. ఇంకా పెరిగే నగరం కాబట్టి కృష్ణ నుండి 20 టిఎమ్‌సిల నీటిని ఇక్కడ ప్రతిపాదించడం జరిగింది. హైదరాబాదు కోసం డెడికేటెడ్‌గా 20 టిఎమ్‌సిల కెపాసిటీతో రిజర్వాయరు వస్తుంది. ఇది రామోజి ఫిల్మ్ సిటీకి కొద్ది దూరంలో రాచకొండ గుట్టలలో ఉంటుంది. ఇక్కడి నుండి నేషనల్ హైవే పక్క నుండి ఓఆర్ఆర్‌కు కలిసి హైదరాబాద్ వాటర్ సప్లైకు కలుస్తుంది. ఇక్కడ 20 టిఎమ్‌సిలు, షామీర్‌పేట దగ్గర గోదావరి దగ్గర 20 టిఎమ్‌సిలు మొత్తం 40 టిఎమ్‌సిల నీటి కోసం రిజర్వాయర్లు కడితే హైదరాబాదుకు శాశ్వతంగా 50 ఏళ్ల వరకు ఇబ్బంది లేని పరిస్థితి వస్తుంది, హైదరాబాదు సుభిక్షంగా ఉండే పరిస్థితి ఉంటుంది. ఈ రకంగా దీనిని కూడా ప్రతిపాదించడం జరిగింది. హైదరాబాదు నగరం కృష్ణా బేసిన్ మీద ఉంది.

నల్గొండలో ఉన్న మరొక ప్రాజెక్టు ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులున్నాయి. వీటి పనులు పూర్తి కావచ్చాయి. ఇంకొక రూ.230 కోట్లు ఖర్చు పెడితే లక్షఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంది. నల్గొండ నియోజకవర్గం ప్రాంతంలో ఉన్న దాని కోసం కూడా వంద శాతం డబ్బులు ఇస్తున్నాము. అది కూడా కంప్లీట్ చేసి ఒక సంవత్సరంలోపల నీళ్లు ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేస్తాము. ఇప్పుడు ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రీడిజైనింగ్ ప్రకారం పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లంల బ్యాలెన్స్ పనులు పూర్తి చేయడం ద్వారా దిండి ద్వారా నీళ్లు తీసుకొని మునుగోడు , దేవరకొండను కాపాడుకుంటూ హైదరాబాదుకు మంచినీటి రిజర్వాయర్‌లకు అందించడం ద్వారా, ఎస్ఎల్‌బిసిని పూర్తి చేసుకోవడం ద్వారా. పాలమూరులో, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా తదితర లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసుకొని తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా కోల్పోయిన ఆర్‌డిఎస్ ఆయకట్టు రాబట్టుకోనే ప్రయత్నం ద్వారా, రేలంపాడు నుండి గట్టు మండలానికి 26వేల ఎకరాలకు ఇవ్వడం ద్వారా మొత్తం మీద దక్షిణ తెలంగాణ సమస్య పూర్తి స్థాయిలో నీళ్లు ఇచ్చుకునే పరిస్థితి తెచ్చుకుందాము.

అక్కడి నుండి ఖమ్మం జిల్లా గురించి చెప్తాను. ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ రెండూ కూడా పాసగని ప్రాజెక్టులు అయ్యాయి. కాబట్టి రీడిజైనింగ్‌లో భాగంగా మన ఇంజనీర్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం దుమ్ముగూడెం నుండి 60 టిఎమ్‌సిల నీరు తీసుకొని ఎక్కువ దూరం పంచాయితీ లేకుండా సెపరేట్ అలైన్‌మెంట్ తీసుకొని రోళ్లపాడు ప్రాజెక్టు నిర్మాణం చేసుకుంటూ ఉన్నాము. ఇంతకుముందు పెట్టిన దానిలో ఎక్కడా స్టోరేజి లేదు. చిన్న చిన్న చెరువులు, సిస్టమ్స్ తప్ప ఏమీ లేదు. అక్కడ నీళ్లు నిజంగా పారాలె, పొలాల్లోకి రావాలంటే లిఫ్ట్ చేసే యంత్రాలు అప్పుడప్పుడు మెకానికల్ ప్రాబ్లమ్ వచ్చినా 10 టిఎమ్‌సిలో, 20 టిఎమ్‌సిల స్టోరేజ్ ఉండాలి. ఇది కన్సర్న్ ఉండే ప్రభుత్వం చేసే పని. సమైక్య రాష్ట్రంలో అలా జరగలేదు. ఈ రోజు రాజీవ్‌సాగర్‌లో ఖచ్చితంగా 19 టిఎమ్‌సిల కోసం రోళ్లపాడు ప్రాజెక్టు నిర్మాణం చేసుకొని 6 లక్షల ఎకరాలకు ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్‌పి కెనాల్ పోను మిగతా ప్రాంతానికి అంతా కూడా ఒక 6 లక్షల ఎకరాలకు నీళ్లు తీసుకుంటూ ఉన్నాము. ఆ ప్రకారం ఖమ్మం జిల్లా రెండు బేసిన్‌లలో ఉండే జిల్లా. రెండు నదుల నీళ్లు పొంది ఖచ్చితంగా ఉభయగోదావరి జిల్లాలకు సాటిగా, సమానంగా తయారవుతుంది ఖమ్మం జిల్లా. ఒక అద్భుతమైన ఆకుపచ్చ ఖమ్మం జిల్లా తయారవుతుంది. ఇది సత్వరమే పూర్తి అయ్యే ప్రాజెక్టు. ఈ టర్మ్

లోపల మేము త్వరగా కంప్లీట్ చేసే దిశగా ఖమ్మం జిల్లా ప్రజలకు ఆ ఫలితాలు అందించే దిశగా మేము ప్రయత్నం చేస్తా ఉన్నాము. దానితో పాటు ఇంతకుముందు చెప్పిన విధంగా బ్యారేజ్ కట్టుకోవడం ద్వారా ఈ దేవాదుల ప్రాజెక్టును కూడా పరిక్షించుకొని వరంగల్ జిల్లాకు 6 లక్షల ఎకరాలకు అక్కడి నుండి నీళ్లు తీసుకుంటాము. ఇవి ఖమ్మం జిల్లా ఇండిపెండెంట్‌గా దక్షిణ తెలంగాణ మూడు జిల్లాలు రంగారెడ్డి, నల్గొండ, పాలమూరుకు అందిస్తాము.

ఇంకొకటి ఇండిపెండెంట్‌గా ఆదిలాబాద్ జిల్లా ఉంది. ఆదిలాబాద్‌లో తెలంగాణకు కాశ్మీర్‌లాగా ఉండే జిల్లా. ప్రకృతి కరుణించలేదు గత పాలకులు కూడా మనలను కరుణించలేదు. అందువల్ల అంత వర్షపాతం ఉన్న జిల్లాలో కూడా దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు కొన్ని సందర్భాలలో వలస పోయే పరిస్థితులున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో 6 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు అసంపూర్ణంగా ఉన్నాయి. ర్యాలీ వాగు, మత్తడి వాగు ఈ సీజన్‌లోనే పూర్తి అయ్యే పరిస్థితి ఉంది. వచ్చే సంవత్సరానికి గొల్లవాగు, నీలువాయి, జగన్నాధపూర్ ప్రాజెక్టు పూర్తి అవుతాయి. ఆరవ ప్రాజెక్టు కొమరం భీమ్ ప్రాజెక్టు 2018 నాటికి సంపూర్ణంగా పూర్తి అవుతుంది. అంటే ఆదిలాబాద్ జిల్లాలో పెండింగులో ఉన్న ఆరు మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పాజిటివ్లీ 2018 లోపల పూర్తి చేస్తామని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా సదర్‌మాట్ మీద రూ.500 కోట్ల చిల్లరతో ఇంకొక బ్యారేజి ఇచ్చాము. దానితో రెండు జిల్లాలకు లాభం అయ్యే పరిస్థితి ఉంది. ఆ సదర్‌మాట్ మీద ఉన్న ఇంకొక బ్యారేజ్ ఇచ్చాము. దాని వల్ల సదర్‌మాట్ వద్ద నున్న అయకట్టు ఆదిలాబాద్‌లో ఉండేటువంటిది, 12000 ఎకరాల నుండి 20 వేల ఎకరాలకు పెరుగుతుంది. అదే గంగనాల ప్రాజెక్టు అనేది కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న ఆయకట్టుకు సమృద్ధిగా నీళ్లు వచ్చి నాలుగున్నర వేల ఎకరాలకు స్టెబిలైజ్ అయ్యే ఆస్కారం ఉంది. ఇది కూడా సత్వరం పూర్తి అయ్యే ప్రాజెక్టు. దానిని కూడా పూర్తి చేస్తాము.

కుప్టి అనే ప్రాంతంలో నేషనల్ హైవే పక్కన కడెం వాగు పైనే 6.5 టిఎమ్‌సిల సామర్థ్యంతో కుప్టి ప్రాజెక్టు నిర్మాణం చేశాము. డిపిఆర్ కోసం పంపించడం జరిగింది. దీని ద్వారా మనకు వచ్చే లాభం ఏమిటంటే ఇచ్చోడ తదితర ప్రాంతాలకు ఈ పక్కనున్న బోత్ నియోజక వర్గంలో కొంత నీళ్లు ఇచ్చి స్టెబిలైజ్ చేసుకునే ఆస్కారం ఉంది. అదే విధంగా మనం గొప్పగా చెప్పుకునే కుంటాల జలపాతాన్ని లైట్లో పెట్టుకొని టూరిస్టులను బాగా ఆకర్షించడానికి ఉపయోగపడే ప్రాజెక్టు. కడెంలో వాటర్ షార్టేజ్ అయినప్పుడు ఇక్కడినుండి రిలీజ్ చేసుకొని కడెం ఆయకట్టును స్టెబిలైజ్ చేసుకుని దానిని రక్షించుకొనే అవకాశం ఉంది కుప్టి రిజర్వాయర్ కూడా 6.5 టిఎమ్‌సితో తీసుకున్నాము. డిపిఆర్‌కోసం ప్రభుత్వం ఆదేశించింది. దానికి డబ్బులు కేటాయించి, ఆ ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తాము.

ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజీలో ఆదిలాబాద్ నిర్మల్ నియోజక వర్గం, ముధోల్ నియోజక వర్గానికి ఏదెతై లక్షల ఎకరాలకు ప్రతిపాదించారో, అందులో రీడిజైనింగ్ లేదు. ఇప్పుడు ఆ పనులు కొనసాగుతున్నాయి. మొదలు పెట్టమని ఆదేశాలు ఇచ్చాము. అది జరుగుతూ ఉన్నాయి. దానికి ఎటువంటి ఆటంకం లేదు. ఇది తూర్పు ప్రాంతానికి వస్తే మా జగదీష్ రెడ్డిగారు ఎప్పుడూ ఒక జోక్‌లాగా చెప్పే వారు. అక్కడ ఉప ఎన్నికలకు పోయిన సందర్భంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. కోనప్పగారి కాగజ్‌నగర్ నియోజక వర్గం గురించి చెబుతూ ఉంటారు. వర్షాలు కురిసినప్పుడు రోడ్లు కట్ అయి ఊర్లోకి పోలేని పరిస్థితి ఉంటుంది. వర్షాలు బంద్ అయితే మంచినీరు కూడా దొరకని పరిస్థితి నెలకొంటుంది. అక్కడ రావలసిన అక్కర ఉంది, నీళ్లు తేవలసిన అవసరం ఉందని, అక్కడకు వెళ్లి వచ్చిన మిత్రులు చెప్పారు. విప్‌గా ఉన్న సునీత మహేందర్ రెడ్డిగారు అక్కడికి వెళ్లి వచ్చిన తరువాత ఈ సమాచారం ఇచ్చారు. ఈ రోజు కాగజ్‌నగర్ ప్రాంతానికి నీళ్లు రావాలి. తూర్పు ఆదిలాబాద్ జిల్లాకు నీళ్లు రావాలి. నేను చెప్పిన 6 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు కంప్లీట్ చేయడం, సదర్‌మాట్ బ్యారేజ్ పూర్తి చేయడం, ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజ్‌లు కంప్లీట్ చేసి, ముధోల్‌కు, నిర్మల్‌కు నీళ్లు తీసుకోవడం, ఆ తదనంతరం తూర్పు ఆదిలాబాద్ జిల్లాలో ఈ తమ్మిడిహట్టి రిజర్వాయర్‌ను మహారాష్ట్ర చెప్పిన దానికి ఒప్పుకొని, వాళ్ల ప్రాణహిత చేవెళ్లలో భాగంగా 50వేల ఎకరాలు గత ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. ఈ రోజు మేము 2లక్షల ఎకరాలు ప్రతిపాదిస్తున్నాము. 2లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని మనవి చేస్తున్నాను. తమ్మిడిహట్టి కాని కాళేశ్వరం గురించి వివరాలు చెబుతాను.

ఈ మధ్యనే కడెం ఆయకట్టు గ్యాప్ ఆయకట్టు కోసం గూడెం లిఫ్ట్ ఇరిగేషన్‌ను నేనే ప్రారంభించడం జరిగింది. దాని పనులు పూర్తి అయ్యాయి. దాని ఫలితాలు కూడా ఆ ప్రాంతంలోని ప్రజలకు లభిస్తాయి. మొత్తం ఆదిలాబాద్ జిల్లాను అక్కడ ఉన్న నీటి లభ్యతతో ఆ జిల్లాను కూడా కంప్లీట్‌గా నీరు తెచ్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. దీని తరువాత మిగిలిన జిల్లాలు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాలు , నల్గొండ జిల్లాలో కొంత భాగం ఉంటుంది.

లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు. తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో అదొక పెద్ద జోక్. దాదాపు 50 సంవత్సరాల నిరీక్షణ అది. ప్రాజెక్టు

పూర్తి కాదు, జరిగే పని కూడా కాదు. మొన్న కాంగ్రెస్ పెద్దలు కూడా చెప్పారు. లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు కొత్తదేమి కాదు, మహారాష్ట్రతో ఒప్పందం. లెండి ప్రాజెక్టు కొత్తదేమి కాదు. పాతదే కాని, దొంగది కాదు దొడ్లకు రాదు అధ్యక్షా. చుక్క నీళ్లు రావు. ప్రాజెక్టు ఉందా అంటే ఉంది. ఎస్.బి. చవాన్, జలగం వెంగళరావుగారు కూడా ప్రయత్నం చేశారు. కాని చరిత్ర విని సంతోషపడాలి కాని పొలంలోకి నీళ్లు రావు.

నేను మొన్న ఇరిగేషన్ మినిస్టర్ హరీష్‌గారు రెండు మూడు సార్లు మహారాష్ట్రకు వెళ్లిన తరువాత మన అధికారులు మహారాష్ట్ర అధికారులతో చర్చించిన తరువాత మొట్టమొదటి సారి నేను మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కలవడానికి వెళ్లాను. ఒకసారి క్లారిటీ ఇవ్వాలి, మంచి చెడు తెలుసుకోవాలి. అటు నిజామాబాద్‌లో లెండి, పెన్‌గంగ కాని ఈ ప్రాణహిత చేవెళ్ల పంచాయతీకి సంబంధించి ఒక అవగాహనకు రావాలని నేను మహారాష్ట్రకు వెళ్లాను. అప్పుడు కొన్ని విషయాలు మాట్లాడుకున్నాము. ఆ తరువాత ఇరిగేషన్ మినిస్టర్, జోగు రామన్న గారు, ఇంద్రకరణ్ రెడ్డిగారు ఆదిలాబాద్ జిల్లా మంత్రులు కలిసి రెండు మూడు సార్లు మహారాష్ట్రకు వెళ్లి వచ్చాము. లోయర్ పెన్‌గంగ మీద సఫలీకృతం అయి, ప్రజలకు నీళ్లు వచ్చే నిర్ణయం తీసుకొచ్చారు. వాళ్ల చెప్పిందేమిటంటే, లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు 74వ ఒప్పందం ప్రకారం మేము కట్టలేమని, మా వల్ల కాదని దీనిలో మహారాష్ట్రకు చెందిన 38 గ్రామాలు మునిగిపోతాయి. అవి ముంపుకు గురవుతాయని ఉద్యమాలు వస్తున్నాయి. కాబట్టి బ్యారేజ్ కట్టి తీసుకుందామని, మీకు ఏ 60 వేల ఎకరాలకు లోయర్ పెన్‌గంగ నుండి నీళ్లు రావలసి ఉందో, ఆ నీళ్లు తీసుకోండి, మాకు అభ్యంతరం లేదు. కాని లోయర్ పెన్‌గంగ కట్టలేని పరిస్థితి ఉంది కాబట్టి ఇలా తీసుకోమని చెప్పారు. అందులో ఒక్క బ్యారేజ్ మనం కట్టవలసింది ఉంది, రెండు బ్యారేజ్‌లు మహారాష్ట్ర కట్టవలసి ఉంది. చెనాక కొరాట బ్యారేజ్ మనం కడుతున్నాము, దానితో మనకు దాదాపు 50వేల ఎకరాల పై చిలుకు నీళ్లు వస్తాయి.

ఆదిలాబాద్ నియోజక వర్గానికి చెందినటువంటి బేలా, థామ్సి, జైనత్ అనే మండలాలకు నీళ్లు వస్తాయి. మహారాష్ట్ర వాళ్లు కట్టే రెండు బ్యారేజ్‌లలో మనకు వాటా ఉంది. అక్కడి నుండి ఇంకో 8వేల ఎకరాలకు మనకు నీళ్లు వస్తాయి. మొత్తం మీద ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో మనకు 60వేల ఎకరాలకు నీళ్లు రాబోయే రెండున్నర, మూడు సంవత్సరాల లోపే వచ్చేటువంటి అవకాశం సంపూర్ణంగా ఉందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా బాసర దగ్గర ఒక చెక్ డ్యామ్ కట్టాలనే డిమాండ్ చాలా రోజుల నుండి ఉంది. అక్కడ మనకు ఐఐటి కూడా ఉంది. పెద్ద పుణ్యక్షేత్రం సరస్వతి అమ్మవారు కొలువైఉన్నారు. అక్కడ మంచినీటి ఇబ్బంది ఉంది. బాసర దగ్గర గోదావరి మీద మంచి చెక్‌డ్యామ్ నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చాము. దాని డిపిఆర్ తయారైంది. ఆ చెక్‌డ్యామ్ కూడా తప్పకుండా నిర్మాణం చేసి తీరుతాము, త్వరలో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

1.20 మ. అధ్యక్షా, ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లాకి సంబంధించి ఇండిపెండెంట్‌గా ప్రాజెక్ట్ ఉంది, ఖమ్మంలో కూడా ఉంది. వరంగల్‌లో పాక్షికంగా, దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చే ఆస్కారం ఉంది. ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్. II ఒకటి రావలసిన అవసరం ఉంది. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల గురించి చెప్పాను. హైదరాబాద్‌లో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి అవసరం ఉండదు, తాగునీటి అవసరం ఉంది. మిగిలిన మూడు, నాలుగు జిల్లాలు ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుపై ఆధారపడి ఉంటుంది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి, దీని వెనక, భయంకరమైన కుట్ర దాగుంది. ఈ ప్రాజెక్టు నిర్మించాలనే తలంపు సమైక్య రాష్ట్రంలో ఎప్పుడూ రాలేదు. నేను మొన్న చెప్పాను, సందర్భం కాబట్టి ఈరోజు కూడా చెబుతున్నాను. కృష్ణా నది మేము అక్కుభుక్తం చేసుకున్నాము, ఇది మాకుంది అనే పద్ధతిలో వారు వ్యవహరించారు. కొన్నింటి గురించి వివరాలు చూపించవలసిన బాధ్యత నా పైన ఉందని నేను అనుకుంటున్నాను. మేము టీఆర్ఎస్ పార్టీ తరపున ఎంతో మొత్తుకున్నాము. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి గారు వారితోబాటు కొంత మంది మిత్రులు వెళ్లి నిరశన తెలిపారు. అయిదారు వందల మంది సాయుధ పోలీసుల పహారీలో రాజశేఖర్ రెడ్డి గారు పులిచింతల ప్రాజెక్టును కట్టేశారు. తరువాత ఎటువంటి అనుమతులు లేవు, ఎటువంటి కేటాయింపులు లేవు. శ్రీశైలంకి గండి కొట్టి అనేక ప్రాజెక్టులు వాళ్లు చేపట్టారు. అధ్యక్షా, తెలుగు గంగ ప్రాజెక్టుకి సంబంధించి కేవలం 19 టీఎంసీలు నికర జలాల కేటాయింపు ఉంది. ఈ గంగ విస్తరణను పోతిరెడ్డి పాడు కాలువ రూపంలో అరవై వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచారు. అరవైఅయిదు వేల క్యూసెక్కుల సామర్థ్యంతో ఉంది. తమరికి కనిపిస్తున్నాయి. గౌరవ సభ్యులకిచ్చిన పెన్ డ్రైవ్‌లో కూడా ఉంది. వారు కూడా చూసుకోవచ్చు. వెలుగోడు ప్రాజెక్టు ఉంది. ఈ వెలుగోడు పైన డివిజన్ అయ్యింది. అక్కడ నుండి మూడు కాలువలు వెళ్తాయి. అది స్పష్టంగా మనకు కనబడుతుంది. నాలుగవది కూడా ఉంది. బంకచర్లకు సంబంధించి డీప్ కట్ ఉంది. వాళ్ల దయ అధ్యక్షా, వాళ్లను అడిగేవాడు లేడు, పట్టించుకునే వాడు లేదు. ఇదే శాసనసభలో రాజేందర్ గారు, హరీష్ రావు గారు అదే విధంగా చాలా మంది మిత్రులు అనేక సందర్భాలలో

గొడవ పెట్టారు. బయట కూడా గొడవ పెట్టాము. ఆ రోజు నేను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు, సోనియా గాంధీ గారికి చెప్పి, రాజశేఖర రెడ్డి గారిని ఢిల్లీకి కూడా పిలిపించాను. అక్కడ కూడా పంచాయతి పెట్టాము. ఎక్కడా ఆగలేదు. తెలంగాణ వైపు నుండి నేను ఎవరినీ నిందించదలచుకోలేదు. ఇక్కడి నాయకత్వం నిష్క్రియాపరత్వం. వీళ్లు పట్టించుకోకపోవడం, పోరాడకపోవడం వల్ల ఇవన్నీ జరిగాయి. అంటే పులిచింతల ప్రాజెక్టు అయిపోయింది, పోతిరెడ్డిపాడుకు సంబంధించి అరవై అయిదు వేల క్యూసెక్కులు నీళ్లు తీసుకున్నారు. కిందికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు అయిపోయాయి. దాని మీద గాలేరునగరి, హంద్రీనీవ, వెలుగోడు, వెలిగొండ, అవుకు ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఇరవై ప్రాజెక్టులు ఉంటాయి అధ్యక్షా, అవన్నీ అయిపోయాయి. ఇంకా కృష్ణానదికి సంబంధించి మీకు ఏమీ లేదు అనే పద్ధతికి వచ్చారు. అక్కడ నుండి రాజశేఖర్ రెడ్డి గారు గోదావరి నీళ్లకు మళ్లారు అధ్యక్షా. కృష్ణా ఖతమ్ అయిపోయింది, గోదావరికి రావాలి. అర్జెంట్‌గా పోలవరం ప్రాజెక్టు కట్టాలి. తెలంగాణలో ఉద్యమం మొదలయ్యింది. ఏం చెయ్యాలి? తెలంగాణ వాళ్లు అమాయకులు కాబట్టి ఏదో ఒక కథ చెయ్యాలి, అగ్ని మీద నీళ్లు జల్లాలి. మీకు కూడా ప్రాజెక్టులు పెట్టాము, ఆ ప్రాజెక్టులు నడుస్తున్నాయి అంటే ప్రజలు నమ్ముతారు. ఉద్యమకారులను అవహేళన చేసే పద్ధతిలో మీకు ప్రాజెక్టులు పెట్టాము కదా అన్నారు. పెట్టిన ప్రాజెక్టులు ఎట్లా ఉంటాయి అధ్యక్షా? ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకి సంబంధించి 16 లక్షల 45 వేల ఎకరాలకు నీరు పారించాలి అధ్యక్షా. దానికి ఉండే స్టోరేజ్ కెపాసిటీ మొత్తం 16 టీఎంసీలు అధ్యక్షా. అంటే తమ్మిడిహాట్ దగ్గర అయిదు టీఎంసీలు, 16 లక్షల 45 వేల ఎకరాలలో పారడానికి ఉన్న స్టోరేజ్ కెపాసిటీ మొత్తం 11 టీఎంసీలు అధ్యక్షా. ఇది సాధ్యం అవుతుందా? ప్రపంచంలో ఎక్కడైనా ఈ విధంగా ఉంటుందా? కల్వకుర్తి ప్రాజెక్టు కడితే 1 టీఎంసీ స్టోరేజ్ కెపాసిటీ ఉండదు, ప్రాణహిత చేవెళ్లకు సంబంధించి 6 స్టేజీల లిఫ్ట్, చేవెళ్ల దగ్గరకు వచ్చేసరికి 7th లిఫ్ట్ ఆ విధంగా చేస్తూ ఒక పైప్ పోస్తుండాలి, ఇంకొక పైపు లాక్కోవాలి, ఆ పైప్ పోస్తే, ఆపై లిఫ్ట్ లాగాలి. మధ్యలో ఎక్కడైనా ఒక మోటర్ పాడైతే మొత్తం స్కీమ్ పోతుంది అధ్యక్షా. ఎక్కడైనా 20, 30, 50 టీఎంసీలు స్టోరేజ్ ఉంటే, మధ్యలో మోటర్ రిపేర్ అయినా, ఇంకేమైనా ఇబ్బంది వచ్చినా, ఆయకట్టు పారుతుంటుంది. అసలు ఆ సిస్టమ్ లేదు. ఆ ప్రకారం ఇక్కడికి తీసుకెళ్లి ఈ ప్రాజెక్టు పెట్టారు. చాప్రాల అనేది నల్లగా కనబడుతున్నది వన్యప్రాణి సంరక్షణ ప్రాంతం. తెలంగాణ ప్రాజెక్టులు అంటే వన్యప్రాణ సంరక్షణలు వస్తాయి, ఇంటర్ స్టేట్స్ వస్తాయి, వచ్చి అక్కడే పెడతారు. అంత ప్రేమ వారికి. అంటే పనులు ముందుకు వెళ్లొద్దు, పంచాయతీ తెగొద్దు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ దగ్గర టైగర్ వ్యాలీ, కిన్నెరసాని ప్రాజెక్టు దగ్గర వన్యప్రాణి సంరక్షణ ప్రాంతం, రాజీవ్ ఎత్తిపోతల పథకం దగ్గర వన్య ప్రాణి సంరక్షణ ప్రాంతం అని అంటారు. ఈ బ్యారేజ్ పొడవు ఏడు కిలోమీటర్లు. వన్యప్రాణి అనగానే మ్యాప్‌లో పెక్కి లేచిపోతుంది. ఈ ఏడు కిలోమీటర్లలో మూడు కిలోమీటర్లు మట్టికట్ట, నాలుగు కిలోమీటర్లు సిమెంట్ కట్ట ఉంది. తూర్పు అదిలాబాద్ ఎంఎల్ఏ చిట్ పంపించారు అధ్యక్షా. బెల్లంపల్లికి సంబంధించి అడుగుతున్నారు. కాగజ్‌నగర్, బిల్లంపల్లి, చెన్నూరు, ఆసిఫాబాద్ కొంత ప్రాంతానికి నీళ్లు వస్తాయి. దాంట్లో వారికి అనుమానం అక్కరలేదు. సాయంత్రం జరిగే చర్చ సందర్భంలో వారు ప్రశ్నలు అడిగితే నేను సమాధానం చెబుతాను. అందులో ఇబ్బంది లేదు. ఇక్కడ ఈ ప్రాజెక్ట్ కట్టాలి. దీంట్లో దాదాపు మూడు వేల పైచిలుకు ఎకరాలు సబ్‌మర్జ్ అవుతాయి. అందులో అయిదు వందల ఎకరాలు మనవి, మూడు వేల అయిదు వందల ఎకరాలు మహారాష్ట్ర ప్రాంతానివి. More than 2/3rds మహారాష్ట్రది. వాళ్లు ఇప్పటికే ప్రాజెక్టులు కట్టారు. పెనుగంగ మీద లిఫ్ట్ మహారాష్ట్ర ప్రభుత్వం కట్టింది. మన నెత్తి మీదే ఉన్నారు.

అధ్యక్షా, పెనుగంగ మీద లిఫ్ట్ స్కీమ్ ఆల్‌రెడీ కట్టేసారు. నేను చెప్పిన నలభై ఎకరాలు దీనికి సంబంధించి లేదు, ఇది సెపరేట్. ఇంకొక లిఫ్ట్ కట్టారు. ఈ రెండు లిఫ్టులకు సంబంధించి నేను చెప్పిన నలభై ఎకరాలు లేవు. దీని కథ మన వాళ్లకు తెలియాలని చెబుతున్నాను. పెనుగంగ నది, వేణుగంగ నది ఉన్నాయి. వార్దా నది అని మరొక నది ఉంది. వార్దా అని పిలుస్తారు వాళ్లు. పెనుగంగ, వేణుగంగ నదులు తమ్మిడిహట్టి దగ్గర కలుస్తాయి. అలా కలిసిన దాని పేరు ప్రాణహిత. ప్రాణహిత ద్వారా నీళ్లు కిందికి వచ్చి కాళేశ్వరం దగ్గర కలుస్తుంది. ఇది హిస్టరీ. ఇది మధ్యప్రదేశ్ జబల్‌పూర్ దగ్గర పుట్టింది. అక్కడ వాళ్లు కూడా కట్టేశారు. మధ్యప్రదేశ్‌లో వాళ్లు కట్టుకున్న డ్యామ్. ఇక్కడ లిఫ్ట్ కూడా కనబడుతుంది. అక్కడ బ్యారేజ్ ఉంటుంది, లిఫ్ట్ ఉంది. క్లియర్‌గా కనబడుతుంది. ఈ వివరాలు సీడబ్ల్యూసి దగ్గర ఉండవు. ఇవి చిన్నవి అన్న పేరుతో ఈ వివరాలు ఇవ్వరు. వారు కూడా పెద్దగా పట్టించుకోరు, అడగరు. ఇక్కడికి వస్తే, ఇక్కడ నుండి మళ్లీ మహారాష్ట్ర కలుస్తుంది. ఒకవైపు ఛత్తీస్‌ఘడ్ ఉంటుంది, మరొక వైపు మహారాష్ట్ర ఉంటుంది. దాని ఉపనది పై మరొక ప్రాజెక్ట్ కట్టారు. ఇది బ్యారేజ్, ఒకటి లిఫ్ట్ అధ్యక్షా. క్రింద బ్యారేజ్ కట్టారు, దాని క్రింద మూడు లిఫ్టులు ఉన్నాయి. అంటే ఎన్ని నీళ్లు పోతున్నాయో మనం ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ లెక్కలు సీడబ్ల్యూసి దగ్గర ఉండవు. వాళ్లు సబ్మిట్ చేసి ఉండొచ్చు, ఇవి లేక వివరాలు చెబుతున్నాను. అన్ని లిఫ్టు, బ్యారేజెస్ ఉన్నాయి. వేణుగంగ మీద కట్టారు మహారాష్ట్ర ప్రభుత్వం.

పెనుగంగ మీద నలభై లిఫ్టులు ఏర్పాటు చేశారు. అవన్నీ కూడా చూపించడం జరిగింది. వన్యప్రాణి పంచాయతి, మహారాష్ట్ర సబ్‌మర్జెన్స్ రెండు అంశాలు. నేను వెళ్లినప్పుడు వారేమన్నారంటే, రెండు నదుల మధ్య పెద్ద ఎత్తున వారి గ్రామాలున్నాయి. పెద్ద పెద్ద గ్రామాలున్నాయి. గ్రామస్తులు బోర్ వేసుకుంటే బ్రహ్మాండంగా నీళ్లు వస్తున్నాయి. రెండు నదుల మధ్య డెల్టా లాగ ఉంటుంది. అనేక గ్రామాలు ఎఫెక్ట్ అయ్యే ఆస్కారం ఉంది. కాబట్టి ఎట్టి పరిస్థితులలో మేము దీనికి ఒప్పుకోమన్నారు. ఎప్పుడు చెప్పారు అధ్యక్షా? కాంగ్రెస్ పార్టీ వారు ఏమి మాట్లాడుతున్నారు ఈరోజు? 152 మీటర్ల ఎత్తు వాళ్లు సాధించుకొచ్చినట్లు, టీఆర్ఎస్ పార్టీ దానిని తగ్గించినట్లు ఒక భయంకరమైన అసత్యాన్ని ప్రజల ముందు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి అసలు ఒప్పందమే కుదరలేదు. ఈ బ్యారేజ్ కట్టే దగ్గర తట్టెడు మట్టి కూడా తియ్యలేదు. ఇప్పటికిప్పుడు మనం వెళ్లి చూడవచ్చు. క్రింద మాత్రం ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మట్టి తియ్యలేదు. చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి సొరంగం తవ్వుతున్నారు. ప్రపంచంలో ఈ విధంగా ఎక్కడైనా చేస్తారా?

1.35 మ. ఈ ప్రాజెక్టులో కూడా ప్రాణహిత నుంచి ఎల్లంపల్లికి నీళ్లు పోయే ప్యాకేజీలో రూ.1400 కోట్లు ఖర్చు చేశారు. దీంట్లో రూ.700 కోట్లు ఎలక్ట్రో మెకానికల్ పెప్పులు, ఇతర పంపులు కొనేశారు. ఇంకొక రూ.700 కోట్లు ఖర్చు కాలేదు. ఇది ప్రాజెక్టు కట్టే పద్ధతేనా? మేం మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితి ఏమిటని అడిగితే వారు చాలా స్పష్టంగా చెప్పిందేమిటంటే కేసీఆర్ గారూ మీకు నీళ్ల కేటాయింపులు ఉన్నాయి, మేం అబ్జెక్షన్ చేయడం లేదు. 160 TMCలు కాదు కావాలంటే 180 TMCల నీళ్లు తీసుకెళ్లండి. కానీ సెట్టిగ్ గురించి మాకు అబ్జెక్షన్ ఉన్నది, ఎందుకంటే మా గ్రామాలు మునిగిపోతే మేం ఒప్పుకోమన్నారు. ఇంకొక మాట వారు చెప్పిందేమిటంటే ఆనాడు సెంట్రల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండి మూడు దిక్కుల నియంత్రణ చేయగలిగిన స్థోమతలో కాంగ్రెస్ ఉండి కూడా అగ్రిమెంటు కాలేదు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఒక న్యూస్‌పేపరు తీసుకొచ్చి నాముందు వేశాడు. ఎప్పుడైతే పృథ్వీరాజ్ చవాన్, రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడారో ఆరోజే బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఈనాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ గారు ఉండేవారు. వారి సొంత జిల్లా చంద్రాపూర్, మహారాష్ట్ర. ఇది గడ్చిరోలి జిల్లా మహారాష్ట్ర. దాని పక్కనే మన ఆదిలాబాద్ జిల్లా. ఇప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారి స్వస్థలం కాబట్టి వారి భూములు కూడా అక్కడే ఉన్నాయి. వారి కుటుంబం మొత్తం అక్కడనే నివాసముంటుంది. అదే జిల్లా, అదే ప్రాంతం.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ గారు ఇచ్చిన పేపర్లో ఉన్న విషయమేమిటంటే ఆ ప్రాజెక్టు ద్వారా వారి భూములు కోల్పోతారు కాబట్టి అప్పటి బీజేపీ శాసనసభాపక్ష నేతగా వారు ధర్నా చేశారు. ఆనాడు సెట్టిగ్‌లో ఉన్న పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు. ఆనాడు బి.జె.పి ఎల్.పి లీడర్‌గా మహారాష్ట్ర అసెంబ్లీలో నేను గొడవ చేయడంతోబాటు సెట్టిగ్ దగ్గరికెళ్లి ధర్నాచేశాను. ఇప్పుడు నేను ముఖ్యమంత్రిగా ఉండి నేను ఎలా ఒప్పుకుంటానని మీరు అనుకుంటారు? ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను బదనాం చేయదా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ద్వంద్వ వైఖరి ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఒక రకంగా మాట్లాడితే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అదే అంశం గురించి మరొక రకంగా మాట్లాడుతుంది. మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మరొక రకంగా మాట్లాడుతుంది. మాట్లాడితే వారు కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అంటుంటారు. జాతీయ పార్టీకి ఒక విధానం ఉండాలి కదా? మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 158 మీటర్ల ఎత్తు పెట్టుకుంటే మీ సంగతి చూస్తామంటది. 158కి తగ్గితే మీ సంగతి చూస్తామని ఇక్కడి కాంగ్రెస్ వారు మాట్లాడతారు. అంటే ఇంత ద్వంద్వ వైఖరితో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుంది.

ఈరోజు ప్రభుత్వం తరుపున సభలో సర్క్యులేట్ చేసిన నోట్స్‌లో కూడా పృథ్వీరాజ్ చవాన్ గారు మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి రాసిన లెటర్‌ను పొందుపర్చాం. అందులో పృథ్వీరాజ్ చవాన్ గారు పేర్కొన్నదేమిటంటే మ్రాతో ఒప్పందం పరిపూర్ణం కానేలేదు. తమ్మిడిహట్టి బ్యారేజీ విషయం చర్చల దశలో ఉన్నది. అయినప్పటికీ మీరు ఇల్లీగల్‌గా ప్రొసీడ్ అవుతున్నారు. మీ ఇష్టానుసారంగా వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులను అవార్డు చేస్తున్నారు. మీరు ఈ విధంగా ఎక్స్‌పెండీచర్ చేస్తున్నారు. మీరు చేసే ఎక్స్‌పెండీచర్ it will result in un-fruitful expenditure". The expenditure which you are incurring may result in an unfruitful expenditure అని పేర్కొన్నారు. దానికి కిరణ్ కుమార్ రెడ్డి గారు, మేం ఆ విధంగా ఏమీ చేయము, మేం మీతో కలిసే ఉంటామని జవాబు ఇచ్చారు. ఈ కాపీ కూడా ప్రభుత్వం సర్క్యులేట్ చేసిన నోట్స్‌లో ఉన్నది. అంటే ఆ ఉత్తరంలోని భావమేమిటంటే ఇరు రాష్ట్రాల మధ్యన ఒప్పందం ఫైనల్ కాలేదు. దీని గురించి సిడబ్ల్యుసి కూడా అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ఆ తరువాత పలు దఫాలుగా వారితో చర్చిస్తే వారు చెప్పిందేమిటంటే తెలంగాణ రాష్ట్రం నీళ్లు తీసుకెళ్లడానికి వారికెలాంటి

ఇబ్బంది లేదు. కానీ సెట్ల్ గురించి మాత్రం మాకు ఇబ్బంది ఉన్నది. ఇక్కడ 148 మీటర్ల ఎత్తు కట్టుకొని ఆదిలాబాద్ జిల్లాకు ఎంత సాగునీరు ఇచ్చుకోవాలో ఇచ్చుకోండి. We are accepting for 148 meters height. దాని తదనంతరం నేను ఆ ముఖ్యమంత్రిని అడిగాను. నీళ్లు తీసుకోవాలంటే ప్రతిపాదిత ప్రాంతంలో తీసుకోవాలి లేదంటే గోదావరి నుంచెనైా తీసుకోవాలి. మహారాష్ట్ర దగ్గర నీళ్లు తీసుకోవాలంటే వారే ఫెసిలిటేట్ చేస్తామని చెప్పారు. ఎందుకంటే వారు నీటి గురించి అబ్జెక్షన్ చెప్పడం లేదు. దాని తదనంతరం నేను అధికారులను ఆదేశించి నాకున్న ఐడియాను కూడా చెప్పి లెడార్ సర్వే కూడా చేయించి ఎక్కడ తీసుకున్నా సమస్య వస్తుంది. కాబట్టి ఎక్కడ తీసుకుందామనే మీమాంస మొదలైంది. ఆ చర్చలో నుంచి వచ్చినటువంటిది కాళేశ్వరం బ్యారేజీ, మేడిగడ్డ రిజర్వాయరు.

ఇప్పుడు నేను గౌరవ సభ్యులకు ఇంకొక విషయం చెప్పాలి. చెప్పడం నా బాధ్యత కూడా. ఎందుకు రాజశేఖర్ రెడ్డి గారు అక్కడి నుంచి తీసుకెళ్లారంటే దాంట్లో కూడా ఒక చిన్నపాటి కుట్ర ఉన్నది. ఒకదశలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు జరిగే టైంలో ఈ అనుమానం వచ్చి సంబంధిత పత్రాలు నా దృష్టికొచ్చిన తరువాత నేను ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని పిలిచి పనులు వెంటనే ఆపి, బిల్లులు ఎడాపెడా చెల్లించకండి, వేలకోట్ల రూపాయలు నాశనం చేయకండి, విషయాన్ని అర్థం చేసుకొని ముందుకు పోదామని ఆలోచన చేశాం. అప్పటికే పనిచేసిన కాంట్రాక్టర్లకు దాదాపుగా రూ.11వందల కోట్ల బిల్లులు చెల్లించడం జరిగింది. ఎందుకంటే వర్క్ చేశారు కాబట్టి we cannot deny the payment to them. తరువాత ఆపమని చెప్పాము.

పనులు ఆపమన్న సందర్భంలో విషయాలన్నింటిని పరిశీలిస్తుంటే వెలుగులోకి వచ్చిన అంశమేమిటంటే ఏ వ్యాప్కోస్ సంస్థ అయితే దీనికి ఫైనల్ రిపోర్టు ఇచ్చిందో ఆ వ్యాప్కోస్ వాళ్ల అధికారులను నేను పిలిచాను. శంభూ ఆజాద్ అని వ్యాప్కోస్ జనరల్ మేనేజర్ గారు వారే తమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించి సర్వేచేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. తమ్మిడిహట్టికి ఈ విధంగా రిపోర్టు ఇచ్చారు, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కాబట్టి మేం సదరు ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకోవాలంటే ఏ విధంగా తీసుకోవాలనేది మాకు వివరించమని అడిగితే వారు చెప్పిందేమిటంటే మీరు ఏమీ అనుకోనంటే నేనొక వాస్తవం చెబుతాను, తమ్మిడిహట్టి బ్యారేజీకి నేను రిపోర్టు ఇచ్చిన మాట వాస్తవమే కానీ that was not my first choice. ఎవరైనా సరే మెయిన్ గోదావరి నుంచి తీసుకుంటారు కానీ అక్కడిక్కడో వెళ్లి తీసుకోవలసిన అవసరం లేదు. తమ్మిడిహట్టి, ప్రాణహిత waters are automatically coming to river Godavari. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండానే ఆటోమేటిక్‌గా గోదావరిలోకి వస్తున్నది. గోదావరిలో అనేకమైన ఇతర నదీ జలాలు కూడా కలుస్తాయి. తమ్మిడిహట్టి కంటే కాళేశ్వరం దగ్గర ఎక్కువ నీళ్లు ఉంటాయి. కాబట్టి కాళేశ్వం, మేడిగడ్డ మెయిన్ గోదావరి మీద కట్టాలి కానీ తమ్మిడిహట్టి మీద కట్టాలనే రిపోర్టు ఏ విధంగా ఇచ్చారని నేను ప్రశ్నించగా వారు చెప్పిందేమిటంటే మాది సర్వే సంస్థ, ఫలానా ప్లేస్ నుంచే కావాలి అని పర్టిక్యులర్‌గా అప్పటి ముఖ్యమంత్రి గారు అడిగినందున అక్కడైతే ఈ విధంగా వస్తుంది, బ్యారేజీ సైజు ఈ విధంగా ఉంటుంది, కాలువల సైజు కూడా ఈ విధంగా ఉంటాయని చెప్పాను తప్ప ఇది నా ఛాయిస్ కాదని అన్నారు.

ఇప్పుడు తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే మేం ఏం చేయాలని అడిగితే వారు చెప్పిందేమిటంటే కచ్చితంగా మెయిన్ గోదావరి నది మీద కట్టుకోవడమే తెలివైన పని అని వారు చెప్పారు. ఒకసారి సభ్యుల పరిశీలన గురించి నీటి లభ్యతను కూడా చూపిస్తాను. ఇది నేను చెప్పేది కాదు, సిడబ్ల్యుసి దగ్గర ఉన్న గత 47 సంవత్సరాల రికార్డు. 47 సంవత్సరాల యావరేజీలో ఇక్కడ మొత్తం 1144 TMCల లభ్యత ఉంటుంది. ఇందాక నేను చూపించిన లిఫ్టులు, బ్యారేజీలు ఈ అకౌంట్‌లో లేవు. జూన్ మాసంలో 49 TMCలు, జూలై మాసంలో 240 TMC, ఆగస్టు మాసంలో 420 TMC, సెప్టెంబర్ మాసంలో 279 TMC, అక్టోబర్ మాసంలో ఏకంగా నీటి లభ్యత 88 TMCలకు పడిపోతుంది. ఆ విధంగా తమ్మిడిహట్టి యావరేజీ 1144 TMC. ఈ వివరాలన్నీ సభ్యులకిచ్చిన పెన్‌డ్రైవ్‌లో ఉన్నాయి, సభ్యులు తరువాత అన్ని వివరాలను చూసుకోవచ్చు. మొత్తం మీద 1144 TMCల నీళ్లు ఇక్కడ ఉన్నాయనేది సిడబ్ల్యుసి ఇచ్చిన సమాచారం తప్ప ఇదేదో నా సొంత కవిత్వం కాదు.

కాళేశ్వరానికి సంబంధించి జూన్‌లో 50.9, జూలైలో 299, ఆగస్టులో 507, సెప్టెంబర్‌లో 423, అక్టోబర్‌లో 176, నవంబర్‌లో 38 ప్రకారంగా చూస్తే మొత్తం 1651 TMCల నీటి లభ్యత ఉంటుంది. అంటే తమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరానికి వచ్చేసరికి నీటి లభ్యత సరాసరి 500 TMCల పైచిలుకు ఎక్కువ లభిస్తుంది. రాజశేఖర్ రెడ్డి గారు ఆనాడు ఎందుకు పెట్టారంటే ఒకటి వన్యప్రాణి సంరక్షణ పంచాయతీ తెగొద్దు, రెండవది మహారాష్ట్రతో ప్రాజెక్టు ఎత్తు పంచాయతీ తెగొద్దు, ఆ మూడు కాలువలు ఎల్లంపల్లికి వస్తుంటే సింగరేణి గనులు, వన్యప్రాణులు, అడవుల గురించి సదరు ప్రాజెక్టులు ముందల పడొద్దు. కానీ నీళ్లు మాత్రం యథావిధిగా కిందికి పోతుండాలి. ఒకవేళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తెలంగాణ ప్రభుత్వం తమ్మిడిహట్టిలో కట్టుకున్నా,

తమ్మిడిహట్టి నుంచి 500 TMC లు స్పష్టంగా కనబడుతున్నాయి. ఈ సమాచారం కావాలంటే ఎవరైనా సరే అంతర్జాలంలోకి వెళ్లి సిడబ్ల్యుసి అని టైప్‌చేసి సదరు సమాచారాన్ని తీసుకోవచ్చు. This is the record of CWC. ఇక్కడ సరాసరి 500 TMCలు తేడా కనబడుతున్నది. అంటే మహారాష్ట్రతో ఎత్తు పంచాయతీ తెగక, కాలువల పనులు ముందుకు సాగకుండా తన్నుకుపోవాలి, నీళ్లన్నీ కిందికి పోవాలి. ఒకవేళ తెలంగాణ ప్రభుత్వం కష్టపడి తమ్మిడిహట్టి దగ్గర కట్టుకున్నా కింద ఉన్న 500 TMCల నీళ్లు సంతోషంగా దవళేశ్వరంకు పోవాలి. ఎక్కువ లభ్యత ఉన్న దగ్గరి నుంచి మనం నీళ్లు తీసుకోవాలా, తక్కువ లభ్యత ఉన్న దగ్గరి నుంచి మనం నీళ్లు తీసుకోవాలా? కావలసింది నీళ్లా లేదంటే తమ్మిడిహట్టి బ్యారేజీ ఎత్తా అనే దానిగురించి తెలంగాణ ప్రజలు, తెలంగాణ శాసనసభ్యులు ఆలోచిస్తే వాస్తవం తెలుస్తుంది. దానిని బట్టి మనం మొందుకెళ్లే ఆస్కారముంటుంది.

తమ్మిడిహట్టి బ్యారేజీ దగ్గర 1100 చిల్లర TMCల నీటి లభ్యత చూశాం. కాళేశ్వరం కాలువ కలిసిన తరువాత 1650 TMCల నీటి లభ్యత చూశాం, అదే పేరూర్ దగ్గర ఇంద్రావతి నది కలిసిన తరువాత అక్కడ 2430 TMCల నీళ్లు ఉన్నాయి. Every year this is the average for the past 47 years.

అధ్యక్షా, మనం మేడిగడ్డ మీద ప్రతిపాదించిన బ్యారేజీ. మహారాష్ట్ర వాళ్లు తమ్మిడిహట్టిని ఒప్పుకోమన్నారు. కాబట్టి ఇక్కడ మనం చూసిన తరువాత వారికి చెప్పాము. తమ్మిడిహట్టి బ్యారేజీలో ఉండే స్టోరేజీ కెపాసిటీ 5 TMCలు. మహారాష్ట్ర వాళ్లు మాత్రం మనకు చెప్పిందేమిటటంటే మీరు వంద మీటర్లు ఎత్తుకు వెళ్లినా మాకు అభ్యంతరం లేదు కట్టుకోమని చెప్పారు. అంటే ఇక్కడ 16 TMCల స్టోరేజీ ఉంటుంది. మహారాష్ట్రను మనం అడుగుతున్నదేమిటంటే వారి రాష్ట్రానికి నష్టం లేదు కాబట్టి 101 మీటర్ల ఎత్తు పెట్టుకుంటాం, దాని వలన మన రాష్ట్రానికి అదనంగా ఇంకొక 3 TMCలు కలిసొస్తాయి. Almost closed to 20 TMC ఉంటుందని చెబుతున్నాము. వాళ్లు ఒప్పుకున్నా సంతోషమే, ఒప్పుకోకపోయినా సంతోషమే. తమ్మిడిహట్టి కంటే మూడు రెట్లతోబాటు అదనంగా 16.17 TMCల నీళ్లు మనకు వస్తాయి. అంతే కాకుండా ఇక్కడ 365 రోజులు నీటి లభ్యత పూర్తిస్థాయిలో ఉంటుంది. ఇక్కడే మన కాళేశ్వరం పుణ్యక్షేత్రం ఉంటుంది. ఈ బ్యారేజీ పూర్తయితే ఈ నదిలో మేడిగడ్డ నుంచి ప్రాణహిత వరకు 54 కిలోమీటర్లు వాటర్ నిల్వ ఉండి తెలంగాణకు, మహారాష్ట్రకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

అంతే కాకుండా 28 కిలోమీటర్లు మన మెయిన్ గోదావరిలో నీళ్లు ఉంటాయి. కాళేశ్వరం ఒక అద్భుతమైన పర్యాటక క్షేత్రంగా మనం అభివృద్ధి చేసుకోవచ్చు. అక్కడ క్షేత్రం గొప్ప పుణ్యక్షేత్రం అవుతుంది. అవసరమనుకుంటే రోజుకు 3 TMCల నీళ్లను కూడా లిఫ్ట్ చేసుకునే ప్రావిజన్ ఇక్కడ మనకు లభించే పరిస్థితి ఉన్నది.

ఇంకొక విషయమేమిటంటే భవిష్యత్తులో మనం లేకున్నా తెలంగాణ రాష్ట్రం ఉంటది. మేం అనుకుంటున్నదేమిటంటే ఈ మేడిగడ్డ బ్యారేజీకి ఇది దేవాదుల స్కీము. దేవాదుల స్కీముకు ఛత్తీస్‌ఘడ్‌తో వివాదం లేకుండా వాళ్ల దగ్గర ముంపు లేకుండా మనం ఖమ్మం జిల్లా, వరంగల్ జిల్లా, తుపాకులగూడెం దగ్గర మనం బ్యారేజీని కట్టుకుంటున్నాం. ఈ బ్యారేజీ ఇంద్రావతితో కలిసిన తరువాత కిందికి కొంత దూరం ఉంటుంది. దీంతో అయినా ఆ నీళ్లు మనకు కనబడతాయి. కాళేశ్వరం దగ్గర 1600 TMCల చిల్లర నీళ్లు ఎక్కువ వస్తే ఇక్కడ 2400 TMCలు వస్తాయి.

1.50 మ. ఇక్కడ 800టిఎంసిల నీటి లభ్యత ఉంది. మేడి గడ్డ దగ్గర బ్యారేజీ కట్టి, ఇరిగేషన్ సిబ్బందికి మినిటౌన్‌షిప్ ఏర్పాటు చేసి పంప్‌హౌస్‌లతో అక్కడి నుంచి నీళ్లు తీసుకొచ్చే క్రమంలో, ఒక వేళ ఎప్పుడైనా షార్టేజీ వస్తే ఇంద్రావతి ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లని తీసుకునే అవకాశం పుష్కలంగా ఉంది. (ప్రొజెక్టర్ పై ఆ ప్రాంతాన్ని చూపిస్తు) ఇది మన కరీంనగర్ ప్రాంతం, మంథని నియోజకవర్గం. ఈ ప్రాంతం నుంచి 15 కిలోమీటర్ల మేరకు కాలువ త్రొవ్వుకొని నీళ్లు తెచ్చుకుంటే కొత్త బ్యారేజీ కట్టాల్సిన అవసరం లేకుండా, 10 మీటర్లు నీటిని లిఫ్ట్ చేసుకొని ప్రాజెక్టులో వేస్తే ప్రాజెక్టు నడుస్తూనే ఉంటుంది. మల్టిపుల్ బెనిఫిట్ ఉన్నది. ప్రాణహిత నీళ్లు, కడెం నీళ్లు, ఆదిలాబాద్ నుంచి వచ్చే నీళ్లు మానేరు నీళ్లు, కరీంనగర్ నుంచి వచ్చే నీళ్లు, డౌన్ లో ఎస్ఆర్ఎస్‌పి నుంచి వచ్చే నీళ్లని మేడిగడ్డ ప్రాజెక్టుని కట్టుకుంటేనే, తీసుకునే అవకాశం ఉంటుంది. ఇవన్నీ కూడా మనకు అడ్వాంటేజీ అయ్యే పరిస్థితి ఉంది. వాటితో బాటు అక్కరపడ్డప్పుడు, అంత ఇబ్బంది వచ్చినప్పుడు, ఇంద్రావతి నీటిని కూడా ట్యాప్ చేసుకునే అవకాశం ఉంది. ఈ కారణాల దృష్ట్యా రీడిజైన్ చేస్తుంటే, మహారాష్ట్ర కాడికి పోయారని, మహారాష్ట్రకు ఆత్మగౌరవం తాకట్టు పెట్టారని, ఇష్టం వచ్చిన అవాకులు, చవాకులు మాట్లాడారు. ఇది పూర్తి స్థాయిలో మూర్ఖంతో అవగాహనా రాహిత్యంతో చేసే వాదనే కానీ, వాస్తవానికి దగ్గర లేదు. ఇవన్నీ కఠోర సత్యాలు. ఈ రోజు తెలంగాణ కొత్తగా వచ్చింది. తెలంగాణ బ్రతకాలి. 5 టిఎంసిలు వచ్చే తమ్మిడి హట్టి కంటే, 16 టిఎంసిల వాటర్ వచ్చే బ్యారేజీ ఉత్తమమా, కాదా, ఈరోజు మహారాష్ట్రతో పంచాయితీ పెట్టుకోవాలా? అని అడుగుతున్నాను. అనేక బ్యారేజీల మీద లిఫ్టులు చూశాము. మహారాష్ట్ర మానసిక స్థితి మనకు అర్థం అయ్యింది. ఇది కట్టిన తరువాత ఇక్కడ కూడా బాబ్లీ

తరహాలో చేయరనే నమ్మకం లేదు. నీళ్లు లేనప్పుడు నియతు ఒకలా ఉంటుంది. నీళ్లు వచ్చిన తరువాత, కళ్ల ముందు నీళ్లు ఉన్నప్పుడు నియతు వేరే ఉంటుంది. (ప్రొజెక్టర్ పై ఆ ప్రాంతాన్ని చూపిస్తు) ఇక్కడే మనం ఉంటాము. అటువాళ్లే, ఇటువాళ్లే, మనం చేసేదేమీ లేదు. ఆదిలాబాద్ దగ్గర మనం ఎండ్ అవుతాము.(ప్రొజెక్టర్ పై ఆ ప్రాంతాన్ని చూపిస్తు) ఈ తెల్లటి గీత మన బార్డర్. ఇది గడ్చిరోలి, ఇది చంద్రపురి జిల్లా, రెండూ మహారాష్ట్రవే. పైన వాళ్లకు ఇష్టం వచ్చింది చేస్తే, భారీ లిఫ్టులను పెట్టినా కూడా మనం చేసేది ఏముండదు. ఇక్కడ అనేక నీటి లభ్యత ఉంది. మనకు చాలా లాభం జరిగే పరిస్థితి ఉంది. చివరగా, మహారాష్ట్ర, కర్ణాటక బ్యారేజిలు కట్టిన తరువాత, పైనుంచి ఈరోజు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని మీకు మనవి చేస్తున్నాను. ఈరెండు నదులలో కలిపి తెలంగాణకు 1330 టిఎమ్‌సిల అలకేషన్ ఉంది. ఈ 1300 టిఎమ్‌సిల నీటిని వాడాలా, వద్దా? సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో గోదావరిలో తెలంగాణకు చేసిన 954 టిఎమ్‌సిలు కేటాయింపులు వాడుకోవాలా, వద్దా? అనేది మన ముందు ఉన్న ప్రశ్న. మహారాష్ట్ర, కర్ణాటక బ్యారేజిలు కట్టిన తరువాత, 954 టిఎమ్‌సిల నీళ్లు పైనుంచి వచ్చే పరిస్థితి లేదు. ఆ విషయాన్ని సిడబ్ల్యుసి కూడా చెప్పింది. ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా, తెలంగాణకు నీళ్లు ఉన్నాయన్నా, తెలంగాణ నీళ్లు తీసుకోవాలన్నా, ఉన్నదల్లా ఈ ప్రాణహిత, ఇంద్రావతి మాత్రమే తప్ప మరోచోట నీళ్లు లేనే లేవు. అవసరం వస్తే, ఒకనాటికి కృష్ణలో నీళ్లు తక్కువ పడితే దక్షిణ తెలంగాణకు కూడా నీళ్లిచ్చుకునే అవకాశం ఈ పాయింట్ నుంచే తప్ప వేరే చోట నుండి లేదు. ఇది తెలంగాణ తరతరాల భవిష్యత్తుకి సంబంధించిన ప్రశ్న. కాబట్టి, ఇంతకు మించి అవకాశం లేదు. నేను గౌరవ సభ్యులకు దయ చేసి సభలో ఉండమని, ఇంత కన్నా గొప్ప సూచనలు, సలహాలు ఇవ్వమని, వాటిని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని, ఇంత కన్నా మీరు గొప్పగా చెబితే మేము రెడీగా ఉన్నామని స్పష్టంగా చెప్పాను. అయినా, వాళ్లు ఎందుకు వదిలి వెళ్లారనేది, నాకు తెలవదు. వాళ్లు ఉండాలనే మేము కోరుకున్నాము. ప్రాణహిత-చేవేళ్ల విషయంలో కాస్ట్ రూ.38,000కోట్లు ఉండగా దానిని మీరు రూ.83,000కోట్లకు చేశారని వారు మాట్లాడుతున్నారు. As a matter of fact, చేవేళ్ల దగ్గర నుంచి మొదలుకొని, మొత్తం కలిపి 16 టిఎమ్‌సిలు. తమ్మిడిహట్టి 5 టిఎమ్‌సిలు, మేడారం 0.5 టిఎమ్‌సిలు, మల్కపేట 0.35 ఇదొక చిన్న చెరువు, అనంతగిరి 1.70టిఎమ్‌సిలు, హిమామ్‌బాద్ 1.5 టిఎమ్‌సి, తడకపల్లి 1.5 టిఎమ్‌సిలు, పాముల పర్తి 1టిఎమ్‌సి, బసావాపూర్ 8 టిఎమ్‌సిలు, చేవేళ్ల 3 టిఎమ్‌సిలు, తిప్పారం 1 టిఎమ్‌సిలు మొత్తం కలిపి, 16.3టిఎమ్‌సిలు వాళ్లు ఒరిజనల్‌గా పెట్టారు. 16.3 టిఎమ్‌సి నీళ్లతో 16,40,000 లక్షల ఎకరాలను పారిస్తామని, వాళ్లు చెప్పాలి, తెలంగాణ దానిని నమ్మాలి. ఈ రోజు రిడిజైనింగ్ ఫలితంగా, 16 టిఎమ్‌సిల నుంచి 200 టిఎమ్‌సిలకు పెంచినప్పుడు ప్రాజెక్టు కాస్ట్ పెరగదా? ప్రాజెక్టులు ఆకాశంలో నుంచి వస్తాయా? ఆదిలాబాద్ జిల్లా అవసరాల కోసం, 2లక్షల ఎకరాల కోసం, మహారాష్ట్ర చెప్పిన విధంగా, 148 మీటర్ల ఎత్తుకు బ్యారేజి కట్టి, తమ్మిడిహట్టి దగ్గర 1.82 టిఎమ్‌సిలను, దాదాపుగా 2 టిఎమ్‌సిల నీటిని అక్కడ పెట్టుకుంటున్నాము. దానికి మహారాష్ట్ర అంగీకరిస్తుంది. మేడిగడ్డ దగ్గర ఇంతకు ముందు మనం అనుకున్నట్లు 100 మీటర్ల ఎత్తు అయితే 16 టిఎమ్‌సిలు, ఒకవేళ మహారాష్ట్ర 101 మీటర్ల ఎత్తుకు అంగీకరిస్తే, 19.70 దాదాపుగా 20 టిఎమ్‌సిల కెపాసిటి ఉంది. అన్నారం బ్యారేజీ తరువాత, గోదావరి రైతుల భూములను ముంచకుండా, గోదావరి లెవ్ పెట్టుకోవడానికి (నేను కూర్చున్నప్పుడు ఆ వివరాలను మరల చూపిస్తాను) అన్నారం 3.62 టిఎమ్‌సిలు, గోదావరి పైసుందిళ్ల బ్యారేజీ 1.5 టిఎమ్‌సిలు పెట్టాము. వాళ్లు మేడారం దగ్గర 0.58టిఎమ్‌సిలు పెట్టారు. దీనిని పెంచుకునే అవసరం ఉన్నది. కనీసం దీనిని 3-4 టిఎమ్‌సిలకు తీసుకుపోతాము. ఇంతకు ముందు మల్కపేట 0.35 టిఎమ్‌సిలు ఉండగా, దానిని 3 టిఎమ్‌సిలుగా చేశాము. గతంలో అనంతగిరిలో 1 టిఎమ్‌సి ఉండగా, దానిని 3.5 టిఎమ్‌సి చేశాము. ఇరిగేషన్ మినిస్టర్ గారి సిద్ధిపేట నియోజకవర్గంలోని ఇమామ్‌బాద్‌ను 80 టిఎమ్‌సిలు చేశారు. దానిలో నాకు కొంత తృప్తి లేదు. దానిని కూడా కొంత, పెంచాల్సిన అవసరం ఉన్నది. కచ్చితంగా పెంచాలి. దాని తరువాత వచ్చే మల్లన్న సాగర్‌ని కొమరెల్లి మల్లన్న సాగర్ పేరు పె పెడుతున్నాము. మనుషుల పేర్ల మీద పెట్టకుండా, దేవుండ్ల దయ వల్ల ప్రాజెక్టులు పూర్తి కావాలని దేవుళ్ల పేర్లపై పెడుతున్నాము. కొమరెల్లి మల్లన్న సాగర్ 50 టిఎమ్‌సిలు. పాములపర్తి దగ్గర కొండ పోచమ్మ ప్రాజెక్టు 21 టిఎమ్‌సిలు. భువనగిరి నియోజకవర్గంలో కట్టే బస్వాపూర్ ప్రాజెక్టు 14.5 టిఎమ్‌సిలు, ఆలేరు నియోజకవర్గం కోసం గంధమల్లలో కట్టే ప్రాజెక్టు 9.84 అంటే దాదాపుగా 10 టిఎమ్‌సిలు. ఎల్లారెడ్డి నియోజకవర్గం మోతే దగ్గర కట్టే రిజర్వాయర్ 2.90 దాదాపు 3.0 టిఎమ్‌సిలు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గుజ్జావానకాడ కట్టే ప్రాజెక్టు 1.5 టిఎమ్‌సిలు, ఎల్లారెడ్డి నియోజకవర్గం కాటేవాడి దగ్గర 5 టిఎమ్‌సిలు, కామారెడ్డి నియోజకవర్గం తల్లమడ్లలో కట్టే రిజర్వాయర్ 5 టిఎమ్‌సిల సామర్థ్యం, కామారెడ్డి నియోజకవర్గం తిమ్మకపల్లిలో 3 టిఎమ్‌సిల సామర్థ్యం, కామారెడ్డి నియోజక వర్గం కాచాపూర్‌లో 2.5 టిఎమ్‌సిలు, కామారెడ్డి ఇసాయి పేటలో 2.5 టిఎమ్‌సిలు సామర్థ్యం పెట్టడం జరిగింది. నిజామాబాద్ మంచిప్పదగ్గర కొండం చెరువు ఉన్నది.

దాని దగ్గర ఇంతకు ముందు వాళ్లు చాలా చిన్న సామర్థ్యంతో పెట్టారు. దానిని మేము 5 టిఎమ్‌సికి పెంచాము. అదే విధంగా హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ కోసం 20 టిఎమ్‌సిల సామర్థ్యంతో, షామిర్ పేటలో మరో రిజర్వాయర్‌ని పెట్టాము. ఫ్లడ్ ఫ్లో కెనాల్ లో అంతర్భాగంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంలోనివి చాలా చిన్నవిగా ఉండేవి. ఈ రోజు గౌరవెల్లి రిజర్వాయర్, దాదాపుగా 8.23 టిఎమ్‌సిలు, గండిపేట రిజర్వాయర్ ఒక టిఎమ్‌సితో పెట్టుకున్నాము. ఈ పెంపులన్ని కలిపితే అధమ పక్షం 200 టిఎమ్‌సిలు పెట్టుకొని ప్రాజెక్టుని సమగ్రంగా, సమర్థవంతంగా, నీళ్లిచ్చే పరిస్థితిని పెట్టుకున్నావము. ఆ వివరాలన్నింటిని చెబుతాను. ఎక్కువ సమయం తీసుకోను. ఈ ప్రాజెక్టులు తీసుకున్నప్పుడు సామర్థ్యం పెరిగనప్పుడు ఖర్చు కూడా పెరుగుతుంది. ఈ రూ. 83,000 కోట్లల్లో ఇప్పటికే ఖర్చు పెట్టిన రూ.8000 కోట్లు కూడా కలపబడ్డాయి. ఒక అనవసరమైన అపార్థాన్ని ప్రచారం చేస్తున్నారు. ప్రజలకి తెలువాలని, ఈ విషయాలు తమరి ద్వారా సభ్యులకు తెలియజేయడం జరిగింది. 2007లో ఏమి ధర ఉంటుంది, 2016లో ఏమి ధర ఉంటుందనే, కాస్ట్ ఫ్యాక్టర్‌ని కూడా పరిగణనలోకి తీసుకోని ఆలోచించి మాట్లాడాలి. మహారాష్ట్ర లో గోదావరి ఎక్కడ చూసినా లైవ్‌గా, బ్రహ్మాండంగా కనబడుతోంది. ఈరోజు మన తెలంగాణలో మనకు మంచి తెలంగాణ ఉంది. ఈరోజు వరకు మనం సమైక్య రాష్ట్రంలో ఉన్నందున మన ఖర్మకు ఏవిధంగా ఉండాలో, అలానే ఉండిపోయాము. (ప్రాజెక్టర్ పై ఆ ప్రాంతాన్ని చూపిస్తు) ఇది మేడి గడ్డ రిజర్వాయర్. అక్కడి నుండి ఇక్కడిదాక లైవ్ వస్తుంది. ఈ మార్గంగా, మనం సుందిళ్ల, అన్నారం బ్యారేజీలో నీళ్లు తీసుకుంటాము. సుందిళ్ల బ్యారేజి దగ్గర నీళ్లు ఉంటాయి.(ప్రాజెక్టర్ పై ఆ ప్రాంతాన్ని చూపిస్తు) దీని నుంచి దీన్లో నీళ్లు పోస్తే, ఎల్లంపలి దాకా మనకు నీళ్లు ఉంటాయి. ఎల్లంపల్లి ఆల్‌రెడి కట్టినది కాబట్టి, ఈ సంవత్సరం తక్కువ నీళ్లు నింపారు. వచ్చే సంవత్సరం, పూర్తి స్థాయి 20 టిఎమ్‌సిలను నింపబోతున్నారు. అక్కడ కంపెన్సేషన్ పేమెంట్స్ అన్ని పూర్తి అయ్యాయి. ఇక్కడ నుంచి ధర్మపురికి నీళ్లు లైవ్‌లో ఉంటాయి. రాయపట్నం బ్రిడ్జిని దాటుకొని, ధర్మపురి దగ్గరి జైనా వరకు గోదావరి లైవ్‌గా ఉంటుంది. ఇక్కడి నుంచి SRSP ని గోదావరి వరకు లైవ్ చేసుకోగల్గితే, 20 కిలోమీటర్ల మేరకు లైవ్ అవుతోంది. మధ్యలో సధరపాడు బ్యారేజీని ఇచ్చాము. ఇంకా, ఒకటో, రెండో బ్యారేజీలు కడితే, శ్రీరాం సాగర్ నుంచి మేడిగడ్డ, ఇంద్రావతి వరకు కూడా గోదావరి నది కంప్లీట్‌గా లైవ్‌గా ఉండే పరిస్థితి. ఆ లైవ్‌నెస్ వస్తే, మత్స్యకారులకు భెనిఫిట్ అవుతుంది, గోదావరి పరివాహక ప్రాంతం బాగుంటుంది. బ్యారేజీలకు ఈ పక్క, ఆపక్క ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల రైతులు చిన్న చిన్న లిఫ్ట్‌లు పెట్టుకుంటే వాళ్లు బ్రహ్మాండంగా పొలాలు పండించుకోగల్గుతారు. మేడిగడ్డ నుంచి SRSP వరకు 200 కిలోమీటర్ల పొడవునకు నీళ్లతో కళకళలాడుతూ, 365 రోజులు నీళ్లు ఉంచుకునే పరిస్థితి ఈ విధానం ద్వారా వస్తుంది. చేనుకు, చెల్కకు, పశువుకు, పక్షికి, బ్రహ్మాండంగా ఉండే పరిస్థితి ఉంటుంది. దీనితో బాటు, ప్రాణహితలో ఆల్‌రెడి ఇవ్వన్ని చేసి, ఈటన్నెల్స్ అన్నింటిని తవ్వేశారు. ఇక్కడ కొన్ని కుట్రలు ఉన్నాయి. వాటిని కూడా తప్పకుండా చెప్పాలి. (ప్రాజెక్టర్ పై ఆ ప్రాంతాన్ని చూపిస్తు) ఈ లిఫ్ట్ దగ్గర, ఇది ఎల్లంపల్లి, ఇది మేడారం. నేను పెంచాలని చెప్పిన రిజర్వాయర్ ఇదే. ఇక్కడ 2 టిఎమ్‌సిలు చెరువులో పోసి ఈ చెరువులో నుంచి లిఫ్ట్ చేయాలి. అది ప్రాక్టికల్లి సాధ్యం కాదు. కష్టమైన, నష్టమైన దీనిని పెంచాల్సిన అవసరం ఉన్నది. ఇంజనీర్లు ఆ పని చేస్తున్నారు. ఇక్కడ వాళ్లు పెట్టే పద్ధతి చాలా అశాస్త్రీయంగా ఉన్నది.(ప్రాజెక్టర్ పై ఆ ప్రాంతాన్ని చూపిస్తు) ఈ దొడ్డు గీత SRSP ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఈ సన్న గీత కాకతీయ మెయిన్ కెనాల్. వాళ్లు శ్రీరాంసాగర్ నుంచి నిజమాబాద్‌కు, ఆదిలాబాద్‌కు పెట్టారు. అక్కడ నీళ్లు మిగలాలంటే, ప్రాణహిత నుంచి తెచ్చే నీళ్లు ఈ కాలువలో పోస్తాం అంటున్నారు. దీనికి బ్యారేజీ లేదు, స్టోరేజీ లేదు, కెపాసిటి కూడా లేదు. ఇది కాకతీయ కాలువ. కాలువలో పోస్తుంటే పారుతూనే ఉండాలి. కింద, పైన రిజర్వాయర్ ఉండదు. ఇది అశాస్త్రీయమైన పద్ధతి. దీని కోసం నేను దానిని రద్దు చేయించి, రీడిజైన్ చేయించి, కరెక్ట్‌గా నీళ్లు పారడం కోసం పత్తి పాక స్థలంలో 5.5 టిఎమ్‌సిల సామర్థ్యంతో రిజర్వాయర్‌ని తెస్తున్నాము.

2.05 మ. అప్పుడు ఆయకట్టుకు డోఖా లేకుండా అవుతుంది. ఒకవేళ మోటరు పాడైనా నీరు పారించుకునే పరిస్థితి ఉంటుంది. ఇటువంటివి ఏవీ ముందు వాళ్లెవరూ చేయలేదు. ప్రస్తుత స్వరంగం తక్కువ టిఎమ్‌సీలు ఉండడం వలన ప్రస్తుత సొరంగాలను పెద్దవి చేయిస్తున్నాము. తద్వారా 2టిఎమ్‌సి ఎమ్ఎమ్‌డికి వచ్చే విధంగా చేస్తున్నాము. కొన్ని విషయాలు చెబితే సభ్యులకు బాధ అనిపించవచ్చు, ఇది ఫ్లడ్‌ఫ్లో కెనాల్, ఇది మిడ్ మానేరు డ్యామ్, ఇదేమో కరీంనగర్ వద్ద ఉండే లోయర్ మానేరు డ్యామ్, వచ్చే జూన్ తరువాత ఈ మిడ్ మానేరు డ్యామ్‌లో 3 టిఎమ్‌సీల నీళ్లు ఆపేందుకు ఇక్కడ పనులు జరుగుతున్నాయి. ఇది మానేరు వాగు, ఆ పైన నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి నుండి వస్తూ, వేములవాడ పుణ్యక్షేత్రం దాటుకుని మానేరులో కలుస్తుంది. దాని తరువాత మిడ్ మానేరు ప్రాజెక్టు ఉంది. మిడ్ మానేరు ప్రాజెక్టు నుండి బ్యారేజ్, గేట్లు, షట్టర్లు అన్నీ ఉంటాయి. మిడ్ మానేరు ప్రాజెక్టు నుండి లోయరు మానేరు ప్రాజెక్టు, మానేరు వాగు

ఉంటుంది. ఒకవేళ మిడ్ మానేరులో నీళ్లు ఉన్నాయి, లోయరు మానేరులో లేవని అనుకుందాము. నీళ్లు పంపించాలంటే ఏ విధంగా పంపిస్తాము, గేట్లు ఎత్తితే నీళ్లు పోతాయి, కానీ, కాంగ్రెస్ హయాంలో ఉన్న ఇంజనీరింగ్ చూస్తే, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ నుండి కలుస్తూ మిడ్ మానేరులోకి వస్తుంది. ఇందులోకి నీళ్లు పంపాలంటే నయాపైసా ఖర్చు లేకుండా గేటు తెరిస్తే నీళ్లు వెళ్లిపోతాయి వీళ్లకు. ఈ విషయం ఏ లేమేన్‌ని అడిగినా చెప్తారు, ఇంజనీరు అవసరం లేదు. కానీ, మధ్యలో ఒక కాలువ ఉంది, అది మిడ్ మానేరు కట్ట క్రిందికే వస్తుంది. దీని ద్వారా సంభవించిన పరిణామాలు మీకు ఇచ్చిన పెన్‌డ్రైవ్‌లో ఉంది. మీరు ఓపెన్ చేసి చూడవచ్చు. దీని గురించి భూమి అక్వైర్ చేసి కాలువ త్రవ్వడం వలన ఎన్ని కోట్లు ఖర్చు అయింది? ఇప్పుడు దీని ఫలితమేమంటే, ప్రస్తుత ఫలితాలు ఏమంటే ఫ్లడ్‌ఫ్లో వచ్చినప్పుడల్లా దీనికి నీళ్లు వస్తాయి, నీళ్లు వచ్చినప్పుడు కొల్లపేట, మానవాడు ప్రజలంతా మా పంటలు ముంచుతోందని పెద్ద లొల్లి చేస్తారు, వారికి నష్టపరిహారం చెల్లించే పరిస్థితి వస్తుంది.ఎందుకంటే ఈ కాలువ పూర్తి కాలేదు.

దేవాదుల చూస్తే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంటుంది. ఆఖరులో చూపిస్తాను. ఇప్పటి వరకు వారు 1.6టిఎమ్‌సీల నీళ్లకే పెట్టారు, 2టిఎమ్‌సీలు లేకుండాలి. ఇప్పుడు ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు వరకు మేము పెట్టిన దానిలో 2టిఎమ్‌సీలు తేడానికి రీడిజైనింగ్ చేశాము. అదే విధంగా ఇక్కడి నుండి 9వేల క్యూసెక్స్ మాత్రమే పెక్కి పెట్టారు. మేము ఈరోజు దానిని 2టిఎమ్‌సీలకు తీసుకుపోతున్నాము. ఒక్కటే సింగిల్‌టన్నెల్‌త్రవ్వారు, మరో పార్లల్‌టన్నెల్‌ద్వారా ఆలేరు, భువనగిరి, మొత్తం మెదక్ జిల్లా, నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి వీటన్నింటికీ నీళ్లు ఇవ్వాలి. ఆల్‌రెడీ సెటిల్డ్‌గ్యాప్ ఆయకట్టును కూడా కాపాడుకోవాలి. మిడ్ మానేరు ప్రాజెక్టు, అనంతగిరి సామర్థ్యాన్ని ఇప్పుడు పెంచాము. హిమాంబాద్ ప్రాజెక్ట్‌సామర్థ్యాన్ని పెంచవలసిన అవసరం ఉంది. పెద్ద భారీ ప్రాజెక్టులో నా నియోజక వర్గం కూడా మునుగుతూ ఉంది. ముఖ్యంగా గజ్వేల్, దుబ్బాక నియోజక వర్గంలో ఉంటుంది. కొమరవెల్లి సాగర్ ప్రాజెక్టులో 50 టిఎమ్‌సీల నీళ్లు కూడా ఇందులో ఉంటాయి. ఇది ఒక మల్టిపుల్ బెనిఫిట్ ఇచ్చే ప్రాజెక్టు. ఎందుకంటే ఇక్కడి నుండే ఆలేరు, భువనగిరికి నీళ్లు పోతాయి. సింగూరు నింపుకోవాలన్నా, నిజామాబాదులోని నిజాంసాగర్ నింపుకోవాలన్నా, ఇక్కడి నుండి గ్రావిటీతో పోయే ఆస్కారం ఉంది. ఇక్కడి వరకు నీళ్లు వచ్చిన తరువాత లిఫ్ట్ పెట్టుకునే అవసరం లేదు. ఈ రెండు లైనులు సింగూరువే, అలైన్‌మెంట్ అధికారులు ఫైనల్ చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్58టిఎమ్‌సీల ప్రాజెక్టు నిజాం నవాబులు, ఆసిబ్‌జాహి నవాబులు కట్టిన ప్రాజెక్టు. ఇది మొత్తం అడుగంటిపోయి, ఎన్నో పర్యాయాలు పోచారం శ్రీనివాస రెడ్డి గారు, నేను కూడా ధర్నాకు పోయాము. ఆ నీళ్లు రావు, సింగూరు హైద్రాబాదుకు వేసేశారు, నిజాంసాగర్ పంటలు మొత్తం ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. మేము చేసిన రీడిజైనింగ్‌లో ఖచ్చితంగా నిజాంసాగర్ మరొకసారి పూర్వ వైభవం సంతరించుకోవాలి, ఆ మూడు లక్షల ఆయకట్టు మరల పునర్జీవింప చేయాలి. ఒక్క 16,40,000 మాత్రమే కాకుండా పాత నిజాంసాగర్‌ను కూడా పూర్తి చేసుకోవాలి. హల్ది నది మీద హల్ది ప్రాజెక్టు ఉంటుంది, మన డిప్యూటి స్పీకర్ గారి నియోజక వర్గంలో కొప్పులపల్లి ఉంటుంది, హల్దీ వాగులో వేస్తే క్రిందికి పోయే ఆస్కారం ఉంది. మల్లన్న సాగర్ నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా లిఫ్ట్ లేకుండా కాలువ ద్వారా తీసుకునిపోయి వేస్తే ఆటోమేటిక్‌గా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రశాంతంగా నిజాంసాగర్‌కి వెళ్లిపోతాయి. నిజాంసాగర్‌కి వెళ్లడమే కాకుండా ఎస్ఆర్ఎస్‌పి గురించి ఏర్పడిన దుస్థితిలో నిజాంసాగర్‌కు నీళ్లు పోతే, ఆటోమేటిక్‌గా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు వెళ్లిపోతాయి. ఇది మేము చేసిన రీడిజైనింగ్. మహారాష్ట్ర కట్టిన బ్యారేజీల వలన ఉత్పన్నమైన పరిస్థితుల వలన వట్టిపోతున్న ఎస్ఆర్ఎస్‌పిని కాపాడుకోవాలి, ఆరిపోయిన నిజాం సాగర్‌ని మరల నిలబెట్టుకోవాలి అని పాత ప్రాజెక్టుతో చేయకుండా మొత్తం కాళేశ్వరంలో ఈ బ్యారేజీ నుండి లేచే నీళ్లు సమయాన్ని బట్టి, సందర్భాన్ని బట్టి తిరిగి వెళ్లి ఉత్తర తెలంగాణ మొత్తం సజీవంగా ఉండేటట్టు, అక్కడి వ్యవసాయం కళకళలాడేటట్టు, ఆ జిల్లాలకు ఎట్టి పరిస్థితుల్లో అద్భుతమైన పని ఉండేట్టు జరిగే ప్రాజెక్టు. ఒక్కసారి మిడ్ మానేరుకు వచ్చిందంటే వరంగల్ జిల్లా ఈనాటి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ఉభయ గోదావరి జిల్లాలకు తీసిపోదని చెప్తున్నాను. కారణం ఏమంటే 6లక్షలకుపైచిలుకు ఎకరాలకు దేవాదుల నుండి వస్తోంది, అదే విధంగా మిడ్ మానేరు నుండి 25టిఎమ్‌సీల నీళ్లు, లోయరు మానేరు నుండి 25టిఎమ్‌సీల నీళ్లు వస్తే, మొత్తం 50టిఎమ్‌సీలలో కరీనగర్ జిల్లాలో ఉన్న పారకం ఒక లక్ష ఎకరాలకు మాత్రమే ఉంది. అంటే 10టిఎమ్‌సీల నీళ్లు మాత్రమే పోతున్నాయి అంటే మిగిలిన 40టిఎమ్‌సీల నీళ్లు వరంగల్ జిల్లాకు సంపూర్ణంగా ఉంటాయి. ఈరోజు వట్టిపోయిన వరంగల్ రేపు ఈ ప్రాజెక్టు పూర్తి అయితే బ్రహ్మాండమైన సస్యశ్యామల జిల్లా అవుతుంది. కాళేశ్వరం పథకంతో అందరి కన్నా ముందు ఫలితం పొందే జిల్లా వరంగల్ జిల్లా అని మనవి చేస్తున్నాను. ఎమ్ఎమ్‌డి ప్రాజెక్ట్‌పని అయిపోయింది, టన్నెల్స్ పని కూడా పూర్తి అయిపోయింది, కాళేశ్వరం లింకు కాకపోయినా, కడెంలో మంచి వర్షాలు వచ్చి ఎల్లంపల్లి నిండితే, ఎల్లంపల్లి నుండి ఆపరేట్ చేసుకుని ఎమ్ఎమ్‌డి నింపుకున్నా, మెదక్ జిల్లాకు

కొంచెం ఆలస్యంగా నీళ్లు వచ్చినా, వరంగల్‌కి మాత్రం తక్షణ లాభం వచ్చే ఆస్కారం ఉంది. నాకు ఉన్న పరిజ్ఞానం మేరకు 2017సం.లో మిడ్ మానేరు పూర్తిగా నింపుకుని బ్రహ్మాండంగా వరంగల్ జిల్లా మొత్తం ఒక ఇంచ్ కూడా ఖాళీ లేకుండా పరిస్థితి ఉంటుంది. ఇటు దేవాదుల పూర్తి చేసుకుని, మిడ్ మానేరు కనెక్షన్ వస్తే వరంగల్, కరీంనగర్ చాలా అద్భుతంగా తయారయ్యే పరిస్థితి ఉంది. చెప్పాలంటే ఇంకా చాలా కథ ఉంది, కానీ, ఎన్ని చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉంది. నేను 1996-97 సంవత్సరాల్లో ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగా ఉన్నాను. ఆ రోజు మేము లోయర్ మానేరు డ్యాము నుండి సిద్దిపేట నియోజక వర్గానికి త్రాగు నీరు ఇచ్చే స్కీమ్ సాంక్షన్ చేయించుకుని 97-98లో ఇనాగరేట్ చేసుకున్నాము. ఒక ఎండాకాలం వచ్చింది మాజీ ఎమ్మెల్యే మారుతీ గారిని ఎస్ఆర్ఎస్‌పికి చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నారు. ఎండాకాలం కాబట్టి, మా నియోజకవర్గానికి నీళ్లు తక్కువ అవుతాయేమోనని, మాకు కొంచెం ఎక్కువ నీళ్లు వదలండని వారికి ఫోన్ చేశాను. ఆయన క్షమించాలి సార్ ఒకవేళ నింపినా అంత తొందరగా నింపలేను అని అన్నారు. ఎందుకు నింపలేరని అడిగితే, ఆయన చెప్పింది ఏమంటే ఒరిజినల్ డిజైన్ ఆఫ్ కాకతీయ మెయిన్ కెనాల్, 8,9 వేల క్యూసెక్కులు పెట్టాము, కానీ, ఆ కాలువ చరిత్రలో ఎన్నడూ, 3, 3½ వేల క్యూసెక్కుల కంటే ఎక్కువ నీరు పారలేదని చెప్పారు. ఈ విషయానికి కడియం శ్రీహరి గారు సాక్షి. అప్పుడు కడియం శ్రీహరి గారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. నేను టిఆర్ఎస్ ఏరియా ఎమ్మెల్యేగా ఉన్నాను. ఇదే సభలో చందూలాల్ గారు కూర్చున్న దగ్గర నుండి గొడవ చేశాను. అప్పుడు శ్రీహరిగారు తప్పకుండా చర్యలు తీసుకుంటామని కొంత సిమెంట్ లైనింగ్ చేయించారు. ఆయన కూడా తెలంగాణ బిడ్డ కాబట్టి, ఆనాటి ముఖ్యమంత్రికి చెప్పి ఈ సమస్య వాస్తవంగా ఉందని, మా జిల్లా వరంగల్ జిల్లాకు కూడా ఉందని కొంత లైనింగ్ చేశారు. అయినా ఆ కాలువ సామర్థ్యం ఏనాడూ 4,5 వేలకు మించి లేదు. వరంగల్ జిల్లాకు నీళ్లు రావాలంటే, ఖచ్చితంగా డౌన్ ద లైన్ ఉన్న కాలువ కాని, ఎగువన ఉన్న కాకతీయ కాలువ కాని సంపూర్ణంగా 8, 9 వేల సామర్థ్యానికి వస్తేనే వరంగల్‌కు నీళ్లు వెళ్లగలుగుతాయి. ఇంజనీర్లను పిలిపించి నీళ్లు ఎందుకు పోవడం లేదని అడిగితే, వారు స్ట్రక్చర్ తప్పు కట్టారు, సమైక్య రాష్ట్రంలో మాకు ఎప్పుడూ అవకాశం ఇవ్వలేదు, డబ్బులిస్తే మేము సరి చేస్తామని వారు అంటే ఈ మధ్యనే రూ.200కోట్లు కేటాయించి ఆ పనులు పూర్తి చేస్తున్నాము. వరంగల్‌లో పెళ్లికి పోయినప్పుడు నేను ఇంజనీర్లను పిలిచి ఆ పనులు ఏ విధంగా జరుగుతున్నాయని తమరి సమక్షంలోనే అడిగాను. ఈ విధంగా సమైక్య రాష్ట్రంలో 3, 3½ వేల క్యూసెక్కులకు ముక్కుతూ ఉంటే, ఆ కాలువను కూడా 8వేల సామర్థ్యానికి తీసుకువచ్చాము. ప్రాణహిత, చేవెళ్లలో ఆ చర్చే లేదు. ఎందుకంటే నీళ్లు ఇచ్చే ఉద్దేశమే లేదు. నీళ్లు ఇచ్చే సద్బుద్ధే లేదు. ఇటువంటి విస్మరించిన వాటినన్నింటినీ మేము చేపట్టి, తెలంగాణ రాష్ట్రం కాబట్టి, ఎక్కడికి పోయినా తెలంగాణ ప్రజలు నీళ్లు అడుగుతున్నారు కాబట్టి, నీళ్లు అందించే బాధ్యత మా మీద ఉంది కాబట్టి, ఈ విధంగా చేస్తున్నాము. ఎట్టి పరిస్థితుల్లో ఆరు నూరైనా సరే, ఏది ఏమైనా సరే, ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా సరే, వందశాతం మా ప్రస్థానం కొనసాగుతుంది. ఇది ఎవ్వరూ ఆపలేరు. ఆపుదామని ఎవరైనా అనుకుంటే అది భ్రమ తప్ప ఇంకొకటి కాదు.

2.20 మ. అధ్యక్షా, మా మ్యానిఫెస్టోలో చెప్పినది, తెలంగాణ ప్రజలు కోరుతున్నది కానీ, ఒక కోటి ఎకరాలకు ఎట్టి పరిస్థితుల్లోనైనా నీళ్లు తెచ్చి తీరుతాము. రతనాల తెలంగాణ కోసం వందకు వంద శాతం కోటి ఎకరాలకు ప్రాణం పోయినా రాజీ పడకుండా నీళ్లు తెస్తాము. గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కలిసే నాటికే, 20లక్షల ఎకరాలకు సాగునీరు ఉండేవి. దాదాపు మూడు లక్షల ఎకరాలు నిజాంసాగర్ ద్వారా, కాకతీయ రాజులు, ఆసబ్‌జాహీ నిర్మించిన మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 5లక్షల ఎకరాలకు, మైనర్ ఇరిగేషన్ కింద15లక్షల ఎకరాలు ఉండేవి. సమైక్య రాష్ట్రంలో 75వేల పైచిలుకు చెరువులను ధ్వంసం చేశారు. కొన్నివేల చెరువులు మాయమైపోయాయి. మిషన్ కాకతీయ కింద చెరువులను చేపడదామనుకుంటే, 46,500 చెరువులు మనకు మిగిలాయి. ఈ చెరువులు సంపూర్ణం చేసుకుంటే తెలంగాణ ఆయకట్టు కనీసం 10-12లక్షల ఎకరాలు రైతాంగానికి మిషన్ కాకతీయ కింద వచ్చే ఆస్కారం ఉంటుంది. తెలంగాణకు మొత్తం కలిపి 19లక్షల ఎకరాలు మాత్రమే ఉంది. నిన్న నేను సభకు రాకుండా ప్రభుత్వ కార్యదర్శి, ఇంజనీర్ ఇన్ చీఫ్, ఇంజనీర్లతో కలిసి అసెంబ్లీ రికార్డులోనే మొదటిసారి ఇటువంటి విషయాలను తెలుపుతున్నాము, కనుక అన్నిటినీ క్షుణ్ణంగా చెబుతున్నాము కనుక ఒక్కొక్క ఎకరా తీసుకున్నాము. లిఫ్ట్ ఇరిగేషన్ మైనర్, మీడియమ్, మేజర్, అన్నిటినీ కలిపితే, రైతులు పంట పండిస్తున్నది కేవలం 19లక్షల ఎకరాలకు మాత్రమే. 58 సంవత్సరాల సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రయాణం ఎంత పెయిన్‌ఫుల్ ప్రయాణం, దగా ప్రయాణం, మోసపోయిన, మోసగించబడ్డ ప్రయాణం, అనేది మీరు గుర్తించాలని కోరుతున్నాను. గోదావరిలో 954టిఎమ్‌సిల హక్కు ఉంది. ఈ మధ్య కాలంలో ఒక మహాయాగం నేను చేశాను. మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారిని ఆ యాగానికి పిలవడానికి విజయవాడకు వెళ్లినప్పుడు విందు భోజనంలో పాల్గొన్నాను. వారు నాకు మిత్రుడు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నది కూడా

తెలుగు ప్రజలే, ఎక్కడి వారైనా రైతులే. అందరు రైతులు బాగుండాలి, ఒక రైతు పక్కనాడి పొలం ఎండిపోవాలని కోరుకోడు, అది ధర్మం కాదు. తెలంగాణ రైతులు బ్రతకడం ఎంత అవసరమో, ఆంధ్రలోని రైతులు కూడా బాగుండాలని కోరుకుంటున్నాను. అప్పుడే మనకు బాగుంటుంది.

(సభలో చప్పట్లు)

మరొకరి నోరు కొట్టి బ్రతికే స్వభావం మాది కానే కాదు. చంద్రబాబు నాయుడు గారికి పెన్ డ్రైవ్ పంపుతాను. తెలంగాణ నైజం ఇచ్చిపుచ్చుకో, బ్రతకనిచ్చి బ్రతుకు తప్పా, మందిని ఏమార్చి బ్రతికే స్వభావం మాది కాదు. అటువంటి బ్రతుకు మాకు అవసరం లేదు. మహారాష్ట్ర రాష్ట్రంతో ఎలా ఉంటున్నామో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంతో కూడా అదే సయోధ్యను కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కానీ, ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి గుర్తుంచుకోవల్సింది ఒకటే, మనం జరిపేస్తే జరిగిపోయే వాళ్లము కాము, అలంపూర్ నుంచి భద్రాచలం దాకా నీళ్ల విషయంలోనే కాదు, అనేక విషయాల్లో పరస్పరం ప్రేమాభిమానాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండి రెండు రాష్ట్రాలు బ్రతకాలి, రైతాంగం బ్రతకాలి. తుమ్మల నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ, భక్తరామదాసు ప్రాజెక్టు తాత్కాలికమైనా పాలేరు నియోజక వర్గం ఎండిపోయింది కనుక నీళ్లు రావాలి కనుక కడుతున్నాము, అదే విధంగా సీతా రామ ప్రాజెక్టు వల్ల 6 లక్షల ఎకరాలకు ఎన్ఎస్‌కె ఆయకట్టు ఖమ్మంలో పారితే, రీ జనరేటెడ్ వాటర్ మొత్తం ప్రకాశం బ్యారేజీకి పోతాయి, కనుక ఆంధ్రా రైతాంగానికే ఉపయోగపడే పరిస్థితులున్నాయి. ఎవరు ఏవిధంగా ఆలోచించినా మేము పాజిటివ్‌గానే ఆలోచిస్తున్నాము. సెంట్రల్ వాటర్ కమీషన్ వారు 60 సంవత్సరాల క్రితమే పెద్దలందరూ వాటర్‌కి గేజెస్ పెట్టారు. వారు కాన్‌స్టాంట్‌గా చేసే రికార్డులు ఇవి. తమ్మిడిహట్టి దగ్గర1100టిఎమ్‌సిలు, కాళేశ్వరం వచ్చే సరికి 1600 టిఎమ్‌సిల లభ్యత ఉంది. ఇంద్రావతి కలిసేప్పటికి 2,400 టిఎమ్‌సిల పైచిలుకు లభ్యతుంది. పోలవరం 2,600 టిఎమ్‌సిల లభ్యతుంది. కాళేశ్వరం 1600టిఎమ్‌సిల్లో మనం ఎన్ని గేట్లు ఎత్తుకుంటాము. రోజుకి మూడు టిఎమ్‌సిలు తీసుకున్నా, 150 రోజులకు, 450 టిఎమ్‌సిలు తీసుకుంటాము. ఖమ్మం దగ్గర 60, వరంగల్ దగ్గర 50-60, ఇంతకు మించి తెలంగాణ ఎత్తుకోదు. ఇది భారీ ఖర్చుతో కూడుకున్నటువంటిది. మన టెర్రైన్ అటువంటిది. అక్కడ వంద మీటర్ల లెవెల్ ఉంటే హైదరాబాదుకు వచ్చే సరికి 525 మీటర్లు. స్టేజ్ బై స్టేజ్ 500మీటర్లు ఎత్తుకోవాలి. మిడ్ మానేరుకి వస్తే వరంగల్ ప్రమోస్తుంది. ఎల్లంపల్లి, ఇమామ్‌బాద్, అనంతగిరి, చివరి దశకు వచ్చేప్పటికి 525మీటర్లు సిటీకి కావాలి. 2,631టిఎమ్‌సిల్లో, 631వాడితే చాలా ఎక్కువ. అప్పటికీ రెండు వేల టిఎమ్‌సిల నీటి లభ్యతుంది. ఈ వివరాలను చంద్రబాబు నాయుడు గారికి చెప్పాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 900 కిలోమీటర్ల కోస్టు ఉంది. కనుక రెండు దిక్కులు, రెండు బ్యారేజీలు కట్టమని, గోదావరిని డైవర్ట్ చేయమని, భద్రాచలం, దుమ్ముగూడెం దాటితే నీటిని తీసుకోలేము. క్రిందికి వెళ్లే నీళ్లు మనం తీసుకోలేము సముద్రంలోకి వెళ్తాయి. తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌లోని మన తెలుగు బిడ్డలు, ప్రజలు వాడాలి. సముద్రానికి వెళ్లే బదులు వారు వాడుకోవచ్చు. కాలువను వైజాగ్ వరకు ఎంత దూరమైతే అంత వరకు, నాయుడుపేట వరకు తీసుకునివెళ్లమన్నాను. మధ్యలో చిన్న బ్యారేజీలు కట్టుకోమని, రాయలసీమకు కూడా అవకాశం ఉందని ఆయనకు తెలిపాను. నాకు తెలిసిన సమాచారం మేరకు వారు దీనిపై వ్యాప్‌కోస్‌కు ఆదేశించారని తెలిసింది. చాలా సంతోషం. ఆయన పట్టిసీమ కట్టినందుకు నేను ఆయన్ని అభినందిస్తున్నాను. మంచి పని చేశారు. గోదావరి, క్రిష్ణలో నీటి లభ్యతుంది, కనుక ఇద్దరు గొడవ పడకుండా రెండింటిలో నీటిని మనం ఏవిధంగా అందుబాటులోకి తెచ్చుకుందామని, చిల్లర పంచాయితీలు లేకుండా రెండు రాష్ట్రాల ప్రజలకి నీళ్లు అందించే విధంగా చర్చ చేపడదామని మన సభద్వారా చంద్రబాబు నాయుడు గారికి అప్పీలు చేస్తున్నాను.

2.30 మ. అధ్యక్షా, తప్పకుండా కోటి ఎకరాలకు నీళ్లు వచ్చే విధంగా చేస్తాము. ఇప్పటికి 20 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయని నేను చెప్పాను. ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయి. దేవాదుల ద్వారా వరంగల్‌లో కొత్తగా ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయి. కాళేశ్వర ప్రాజెక్టు There is no Pranahitha. There is no Chevella. ఈ రోజు సభలో నేను మనవి చేస్తున్నాను. ప్రాణహిత చేవెళ్ల అనేది లేదని నిన్న అధికారులకు కూడా చెప్పాను. ప్రాణహిత అదిలాబాద్‌లో ఉంటుంది. తమ్మిడి హట్టి బ్యారేజ్ will be restricted upto Adilabad only - కాబట్టి ప్రాణహిత అదిలాబాద్‌లోనే ఉంటుంది. ఇప్పటి నుంచి దాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు అని భగవంతుని పేరు మీద పిలుస్తాము. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గతప్రభుత్వం వారు తలపెట్టిన 16లక్షలఎకరాల కంటే కూడా దాన్ని పెంచి 26లక్షల ఎకరాలకు నీళ్లు తీసుకొని పోతున్నాము. లోయర్ పెనుగంగ ద్వారా 60వేల ఎకరాలకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా అదిలాబాద్,మహబూబ్ నగర్‌కి కలిపి 15లక్షల ఎకరాలకు, ఎస్ఎల్‌బిసి పూర్తి చేయడం ద్వారా నల్గొండలో లక్ష ఎకరాలకు, పాలమురు ఆన్‌గోయింగ్ స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో దాని ద్వారా 8లక్షల ఎకరాలకు, ఎస్ఆర్ఎస్‌పిలో బ్యాలెన్స్‌గా ఉన్నటువంటి, ఇప్పటి వరకు నీళ్లు రానటువంటి స్టేజ్-2లో 9ఎకరాలకు నీళ్లు వస్తాయి.

ఎందుకంటే ఒక సారి కాళేశ్వరానికి లింగ్ అయిపోతే మిగిలిన ఆయకట్టులకు కూడా నీళ్లు వస్తాయి. వరద కాలువ ద్వారా రావలసినటువంటి 9లక్షల ఎకరాలు, ఆదిలాబాద్ మిడీయం ఇరిగేషన్‌ను పూర్తి చేయడం ద్వారా 1.75లక్షల ఎకరాలకు, నిజాంసాగర్‌లో 1లక్ష ఎకరాలకు నీళ్లు పారుతూ ఉన్నటువంటి దానికి, పారకుండా ఉన్నటువంటి మరో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయి. ఈ లెక్కను మొత్తం చూసుకుంటే మొత్తం96లక్షల ఎకరాలకు నీళ్లు తీసుకొని వస్తామని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈ ఎలక్ట్రానిక్ ప్రజెంటేషన్ అసెంబ్లీలో హాల్‌లో జరగాలని మిమ్మల్ని కోరడం జరిగింది. తమరి అధ్యక్షతన జరగాలని నేను ఎందుకు కోరానంటే - All this is I want to place on Record of the House. కాబట్టి ఇది చరిత్రలో ఉండవలసినటువంటి అవసరం ఉన్నది. ఈ పద్ధతిలో ఒక్క కోటి ఎకరాలకు నీళ్లు రాబోయే 5సంవత్సరాలల్లో తీసుకొని వస్తామని తెలంగాణ ప్రజలకు నేను మనవి చేస్తున్నాను. మేజర్‌పోర్షన్‌ని ఈ మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేస్తాము. ఆన్‌గోయింగ్‌స్కీమ్స్ అయితే 2018సంవత్సరం నాటికి పూర్తవుతాయి. మిడ్‌మానేరు కాళేశ్వరంకు కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ మూడు సంవత్సరాలల్లోనే దాదాపు 60నుంచి 70 శాతం పనులను పూర్తి చేస్తాము. మిగిలిన ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో డిస్ట్రిబ్యూషన్ పనులు కానీ ఇతరత్రా పనులు కొదవ ఉంటే వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తాము. మొత్తం మీద గతంలో ప్రాజెక్టులు కోసం అనేక చర్యలు తీసుకున్నాము. అనేక జి.వోలు మంజూరు చేశాము. ఇరిగేషన్ ప్రాజెక్టు అనగానే 10 సంవత్సరాలు, 12 సంవత్సరాలు, 20 సంవత్సరాలు సమయం పట్టేది. ఆ పద్ధతులన్నీ సరళీకృతం చేశాము. ఆర్థిక శాఖకు ఇరిగేషన్ శాఖకు మధ్య సమన్వయం చేశాము. కొత్తగా ఛానల్‌ఏర్పాటు చేశాము. ఫండ్స్ రిలీజ్ చేసే పద్ధతి కూడా గ్రీన్ ఛానల్ టెప్పులో పెడుతున్నాము. ఈ ప్రాజెక్టులన్నింటికి రూ.25వేల కోట్లు కేటాయించింది తమాషాకు మాత్రము కాదు. ఒక బాధ్యతతో ఆ నిధులను కేటాయించాము. ఇరిగేషన్‌కు వచ్చే సంవత్సరం నుంచి మరో రూ.5వేల కోట్లు పెంచుతాము. రాబోయే 5సంవత్సరాలల్లో ఖచ్చితంగా కోటి ఎకరాలకు నీళ్లు తెస్తానని మీ బిడ్డగా, రాష్ట్రముఖ్యమంత్రిగా నేను బాధ్యతను తీసుకుంటున్నానని తెలంగాణ ప్రజలకు తెలియజేస్తున్నాను. ఇందులో ఎటువంటి శషభిషలు అవసరం లేదు. చివరగా ఒక మాట చెప్పదలచుకున్నాను. ఒక జాతీయ పార్టీగా చెప్పుకున్న వాళ్లు. ఇక్కడ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వాళ్లు ఎందుకు వెళ్లిపోయారుని మీ ద్వారా అడుగుతున్నాను. ఏ బేషజాల కోసం పోయారు.

(అధికార పక్షం వాళ్లు షేమ్ షేమ్ అనసాగారు)

ఎవరి క్షేమం కాంక్షించి పోయారు. దేన్ని ఆశించి పోయారు. దయచేసి వారు ప్రజలకు చెప్పవలసినదిగా కోరుతున్నారు. నేను వాళ్లను ఏ మన్నా విమర్శించానా నిందించానా, అన్‌పార్లమెంటరీగా మాట్లాడానా? ఉన్న పరిస్థితిని సభ ముందు సభ్యుల ముందు తమ ద్వారా ప్రజల ముందు కూడా పెట్టి ఏ విధంగా ముందుకు పోదామని ప్లాన్ చేద్దామంటే వినరు. ఈ రోజు వారు అసెంబ్లీ నుంచి పారిపోయారు. బయటకు వెళ్లి వాళ్లకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వాళ్లు అలాగే బ్రతికారు కాబట్టి మేము అలాగే ఉన్నామనుకుంటున్నారు. పాలమూరు ఎత్తిపోతలకు సంబంధించిన విషయంలో ఆ పార్టీలకు సంబంధించిన వారు వెళ్లి కాంపెన్సేషన్ ఇవ్వమంటేమేము రూ.15లక్షలు ఇస్తాము. మీరు భూములు ఇవ్వకండని అడ్డం పడుతారు. హైకోర్టుకు వెళుతారు. మిషన్ భగీరథ గురించి పార్లమెంట్‌సభ్యులకు కంప్లైంట్‌చేస్తున్నారు. ప్రాణహిత చేవేళ్లకు కూడా పబ్లిక్‌లిటిగేషన్‌కోసం ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా వచ్చిన రాష్ట్రం, కోటి ఆశలతో ప్రజలు ఉన్నారు. ప్రజల కన్నీళ్లు తుడిచి శాశ్వత కరువు లేకుండా ప్రయత్నాలు చేసుకోవడమా? ఈ రకమైనటువంటి చిల్లర రాజకీయాల కోసం, సంకుచిత రాజకీయాల కోసం మనం ప్రజలను బాధపెడదామా అనేది ఆలోచించుకోండి. మనకు కావలసినది ఒకటే మహారాష్ట్రతోనో ఇంకొకరితోనో పంచాయితా, పొలంలో నీళ్లు కావాలా ఆలోచించుకోండి. టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. మాకు పంచాయితీలు అక్కర్లేదు. బేషజాలు అక్కర్లేదు. పిచ్చి మూర్ఖపంచాయితీలు మేము పెట్టుకోదలచుకోలేదు. కాబట్టి ఖచ్చితంగా మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుందాము. మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కూడా రమ్మని కాళేశ్వరం బ్యారేజ్‌కు సగౌరవంగా ఫౌండేషన్ స్టోన్ కూడా వేసి ఆఘమేఘాల మీద ఆ ప్రాజెక్టులను పూర్తి చేస్తాము. కలసి వచ్చే వాళ్లు కలసి రండి. మంచి సూచనలు ఇచ్చే వాళ్లు ఇవ్వండని నేను ప్రార్థిస్తున్నాను. ఈ రోజు అనవసరంగా జనాన్ని ఆందోళన చేయకండని చెబుతున్నాను. ఈ విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, తమరు మంచి సత్‌సాంప్రదాయాన్ని నెలకొల్పి మాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. అందుకు ఈ ప్రజెంటేషన్ చక్కగా చేయగలిగాము. నేను కూడా అలసిపోయి ఉన్నాను. సభ్యులందరు కూడా నేను చెప్పింది నోట్‌చేసుకోండి. సభను ముగించండి. వాళ్లకు కొంత సమయం ఇవ్వండి. తర్వాత ఎంత రాత్రి అయినా సరే కూర్చొని చర్చ చేద్దాము. సూచనలు సలహాలు స్వీకరిస్తామని తెలియజేస్తున్నాను. మీరు సభలో సత్‌సాంప్రదాయాన్ని నెలకొల్పి విషయం సాఫల్యంగా

సభ్యులకు సభ ద్వారా ప్రజలకు ఇతరులందరికి కూడా అందజేసే అవకాశం ఇచ్చారు. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ శాసనమండలి సభ్యులు నన్ను క్షమించాలి. ఇది పెద్దలసభ. ఎందుకంటే జాయింట్ సెషన్ అనేది రాజ్యాంగ బద్ధంగా విరుద్ధం. నేను మన శాసనమండలి సభ్యులను గ్యాలరీలో కూర్చోని చూడమని రిక్వెస్ట్ చేశాను. నా ఆహ్వానం మన్నించి వారు అక్కడ కూర్చోని చూస్తున్నారు. నేను కూడా మన రాజ్యసభలో తెలంగాణ బిల్లు పాస్ అయిన నాడు లోక్‌సభలో సభ్యునిగా ఉండే వాడిని. రాజ్యసభ గ్యాలరీలో నుంచే నేను జితేందర్ రెడ్డి గారు మరికొందరం కలసి ఆ గ్యాలరీలో నుంచే చూసాము. ఇది రాజ్యాంగ బద్ధంగా తప్పని పరిస్థితి. తమరికి ఇంత సుదీర్ఘంగా ఈ ఎలక్ట్రానిక్ ప్రదర్శనతో సభ్యులకు వివరంగా చెప్పే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again today at 4.00 PM.

(The House then adjourned at 2.38 PM to meet again today at 4.00 PM)

(సభ సాయంత్రం 4.00 గంటలకు తిరిగి సమావేశమైంది)

4.10 సా. (గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

లఘుచర్చ (కొనసాగింపు)

"రాష్ట్రంలో నీటి పారుదల వ్యవస్థ" పై లఘు చర్చ

మిష్టర్ స్పీకర్ : గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సావధానంగా సవివరంగా ఎక్స్‌ప్లైన్ చేయడం జరిగింది. వారికి మా తరపున కూడా ధన్యవాదాలు. గౌరవ సభ్యులు ఏవైనా సలహాలు ఇవ్వండి, సందేహాలు ఉంటే క్లారిఫై చేసుకోండి. లెన్‌థీ స్పీచ్‌లు వద్దు.

డా. కె. లక్ష్మణ్: గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రోజు తెలంగాణకు సంబంధించినటువంటి పెండింగ్ ప్రాజెక్ట్‌లు అలాగే ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్‌ల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి, అలాగే గోదావరి, కృష్ణాలో మనకున్నటువంటి వాటర్ మేరకు దాదాపు 1,300 పై చిలుకు టి.ఎమ్.సి. లు వినియోగంలోకి తీసుకొచ్చే విషయం మీద చాలా వివరంగా కూలంకషంగా జిల్లా వారీగా, ప్రాజెక్టు వారీగా వివరించడం జరిగింది. వాస్తవంగా ఈ రోజు అసెంబ్లీలో మొదటిసారిగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ లేదా డిస్‌ప్లే పెట్టడం జరిగింది. వివిధ అంశాలతో కూడినటువంటి ఈ డిస్‌ప్లే వివరణాత్మకంగా ఉన్నప్పటి కూడా, దీని మీద చర్చించడానికి అందరికి సమాన అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆ రోజు బి.ఎ.సి.లో ప్రస్తావించాము.

గవర్నమెంట్ నుంచి స్టేట్‌మెంట్ వచ్చినప్పుడు, టెక్నాలజీ అప్‌డేట్ అవుతోంది కాబట్టి అసెంబ్లీ మొదటి సమావేశం పేపర్ లెస్ అసెంబ్లీగా ఉండాలని మీరు కోరితే దానికి మేము సమ్మతించాము. ఆ కోణంలోనే ఆన్‌లైన్ సమాచారం అసెంబ్లీ ద్వారా ఇప్పుడిప్పుడే అందుతోంది. ఆ ప్రాసెస్ కూడా సైమల్‌టేనియస్‌గా స్లోగా సభ్యులందరికి పూర్తిగా అవగాహన కలిగించే విధంగా ఉండేందుకు రెండు ప్రక్రియలు కూడా కొనసాగించాలని మేము కోరాము.

మొదటి విడతగా ఈ రోజు ముఖ్యమంత్రి గారు ప్రెజెంట్ చేసింది వివరణాత్మకంగా ఉంది. దానికి సంబంధించి మీరు పెన్ డ్రైవ్‌లు ఇచ్చారు. గూగుల్ సాఫ్ట్‌వేర్ డౌన్ లోడ్ చేసుకొని పెన్ డ్రైవ్ ద్వారా మేము చూసే అవకాశం ఉండేది. ఆ గూగుల్ సాఫ్ట్‌వేర్ డౌన్ లోడ్ చేసుకోవడానికి దురదృష్టవశాత్తు మనకు అసెంబ్లీలో ఎక్కడ కూడా ఇంటర్‌నెట్ పని చేయడం లేదు. మాకు పూర్తి స్థాయిలో దాన్నొకసారి మళ్లీ రీప్లే చేసుకొనే అవకాశం కలగకపోయినా వచ్చినటువంటి సమాచారం మేరకు కొన్ని అంశాలను మేము ప్రస్తావించే ప్రయత్నం చేస్తాము.

సాంకేతిక పరంగా అనేక అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. కాబట్టి పూర్తి స్థాయిలో చర్చించడానికి ప్రభుత్వానికి సూచించడానికి భవిష్యత్తులో అనేక అవకాశాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు చెప్పిన దాంట్లో కూడా వాస్తవం ఉంది. కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వాలు పాలకుల యొక్క తప్పిదాలను లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. రీ డిజైనింగ్ ఆఫ్ ప్రాజెక్టుల విషయంలో గాని అందుబాటులో ఉన్న గోదావరి నదీ జలాల వినియోగంలో కాని, కృష్ణకు సంబంధించిన నీళ్లు కాని చివరగా మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఒక కోటి ఎకరాలను సాగు లోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేయడానికి వారు ఏదైతే ఆలోచన చేశారో దాన్ని మన ముందు పెట్టారు. ఇప్పుడిప్పుడే పక్క రాష్ట్రం అయినటువంటి మహారాష్ట్రతో చర్చలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది.

వాస్తవంగా ఏమి భావించామంటే, రెండు రాష్ట్రాల మధ్య జరిగినటువంటి ఒడంబడికగాని ఒప్పందాలు గాని పంచుకున్నటువంటి సమాచారం పూర్తిస్థాయిలో సభ ముందుకు వస్తుందని ఆశించాము. కాని ఇంకా చర్చల దశలోనే ఉన్నట్టుగా ఈ రోజు మాకు అందినటువంటి సమాచారం మేరకు రూఢీ అయింది. ఇంకా పూర్తి స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. నేనే కాదు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కూడా వాస్తవంగా అంతర్ రాష్ట్ర వివాదాలే కాదు అంతర్ జల వివాదాలు కూడా పరిష్కారం కావాలని కోరుకుంటున్నాము. ప్రతి నీటి బొట్టు కూడా వినియోగంలోకి రావాలని మేము కోరుకుంటున్నాము.

గత ప్రధాన మంత్రి వాజ్‌పేయి గారు కలలు కన్నట్టుగా నదుల అనుసంధానం ద్వారా ఈ నీటిని ఎక్కడికక్కడ ఒడిసి పట్టి ప్రతి నీటి చుక్కను కూడా వినియోగంలోకి తీసుకురావాలి. నదుల అనుసంధానమైనటువంటి అంశాన్ని ఆ రోజు తెర మీదకు తీసుకు వచ్చారు. ఈ విషయంలో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోది గారు కూడా చాలా స్పష్టంగా మద్దతు తెలుపుతున్నారు. నీటి యుద్ధాలు అంతర్ రాష్ట్ర స్థాయిలోనే కాదు, ఇద్దరు అన్నదమ్ముల మధ్య కూడా జరుగుతున్నాయి. నీటి పంపకం విషయంలో పొలం గట్టు దగ్గర కూడా పంచాయతీలు జరుగుతున్నాయి.

అలాంటి వివాదాలు పరిష్కారం కావాలని ఈ రోజు అందరం కోరుకుంటున్నాము. అంతర్ రాష్ట్ర వివాదాలు పరిష్కారం అయితే సంతోషించే వాళ్లలో మనం కూడా ఒకరం. ఆ దిశలో మన ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అంతర్ రాష్ట్ర వివాద పరిష్కారంలో ఒకవైపు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి. మన పొరుగు రాష్ట్రమైనటువంటి ఆంధ్రప్రదేశ్‌తో కూడా భవిష్యత్తులో తలెత్తేటువంటి సమస్యల పరిష్కారానికి ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి చర్చించుకుందాము. కలిసి పరిష్కారం చేసుకుందామనేటువంటి సంకేతం కూడా శుభపరిణామం గానే భావిస్తున్నాను.

ఈ రోజు రెండు మూడు ప్రధాన అంశాలు చూసినట్లైతే, దేశంలో సజీవ నదులుగా ఉన్నటువంటివి ఒకటి గోదావరి నది, రెండు మహానది, మూడవది బ్రహ్మపుత్ర నది. దశాబ్దాల తరబడి సాగు నీటి రంగంలో ప్రత్యేకించి గోదావరి జలాల విషయంలో ఈ తెలంగాణ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యం గావించబడ్డది. మరి వివాదాల సుడిగుండంలో ఉన్నటువంటి ఈ తెలంగాణాకు ఎట్టకేలకు ఏదో ఒక పరిష్కారం దొరుకుతుందని ఈ రోజు మీరు చెప్పడం జరిగింది. మేమందరం కూడా ఆ పరిష్కారం త్వరలో జరుగుతుందని ఆశిస్తున్నాము.

4.20 సా. అటువంటి వివాదాల సుడిగుండంలో ఉన్నటువంటి తెలంగాణకు ఎట్టకేలకు ఏదో ఒక పరిష్కారం వస్తుందని అందరం ఆశిస్తున్నాము, అందరం కూడా భావిస్తున్నాము. రెండు రాష్ట్రాల చొరవ వల్ల ఇటు రెండు తెలుగు రాష్ట్రాలే కాక పక్కనున్న మహారాష్ట్రలో ఉన్న వారందరికి సాగునీరు, త్రాగునీరు అందుబాటులోకి రావాలి. అన్ని రాష్ట్రాలు సస్య శ్యామలంగా ఉంటేనే దేశం బాగుపడుతుందని మనం ఆశిస్తున్నాము.

ప్రధానంగా వారు రీ డిజైనింగ్ అంశం గురించి చాలా చక్కగా చెప్పారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి రాజీవ్ సాగర్, కిన్నెరసాని, ఇందిరా సాగర్ విషయంలో స్పష్టత ఇవ్వడం జరిగింది. అక్కడున్న మండలాలు పక్క రాష్ట్రంలో కలవడం వల్ల ఆ రిజర్వాయర్లు మనకు ఉపయోగంలోకి రాకపోవడం, కిన్నెరసాని లాంటి రిజర్వాయర్లు వన్య ప్రాంతానికి పరిమితం కావడం వల్ల, వాటి వినియోగం లేకపోవడం వల్ల నష్టం జరుగుతుందని వారు చెప్పడం జరిగింది. తప్పకుండా వాటిని రీడిజైనింగ్ చేసి వినియోగం లోకి తీసుకురావలసిన అవసరం ఉంది. అందులో ఎవరికీ కూడా రెండవ ఆలోచన అవసరం లేదు.

దేవాదులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు కొన్ని విషయాలు ప్రపోజ్ చేశారు. వాటికి సంబంధించి ముఖ్యమంత్రిగారు సూచించిన విధంగా మనం ఆ దిశలో కూడా మార్పులు చేసుకోవడానికి ఆస్కారం ఉంది. గతంలో ప్రధానంగా ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వం ప్రాణహిత - చేవెళ్ల గురించి మాట్లాడినప్పుడు జలయజ్ఞం పేరు మీద చాలా విమర్శలు చేశాము. దీని వల్ల పెద్దయెత్తున్న కాంట్రాక్టర్లకు మేలు చేసే పథకాలు ఆ ప్రభుత్వం తీసుకు వస్తుందని అందరం విమర్శించాము. ఆ రోజు ఆ ప్రభుత్వం చేసిన హడావిడి, నేను చెప్పినట్లుగా పక్క రాష్ట్రాలతో ఒప్పందాలు లేకపోయినప్పటికీ, పక్క రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా కూడా ఎటువంటి ఒప్పందాలు లేకుండా దాదాపు రూ.38వేల కోట్ల ప్రాజెక్టులు ఆరోజు తీసుకురావడం జరిగింది. వాస్తవంగా ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని నిజంగా ప్రజలు ఆశించారు. ఖచ్చితంగా ప్రాణహిత చేవెళ్లఅనే ప్రాజెక్టులో ప్రజలకంటే కాంట్రాక్టర్లకు మేలు జరుగుతుందని అందరం అన్నాము. జలయజ్ఞం పేరు మీద ధనయజ్ఞం జరుగుతుందని ఆరోజు అన్ని పార్టీలు విమర్శలు చేశాయి. ఆ ప్రాజెక్టుల సెట్లైవిదనుకున్నారో అక్కడ కూడా చర్చలు జరిగాయి. చివరకు ఆ పార్టీకి సంఖ్యాబలం ఉందని, అధికారంలో ఉందని వారు ఏకపక్షంగా పోయారని, దాని వల్లనే అనర్థాలని మనందరం గమనిస్తున్నాము.

ఈ రోజు టిఆర్ఎస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికల ముందు కోటి ఎకరాలను సాగులోకి తెస్తామని చెప్పడం జరిగింది. ఏ ప్రాజెక్టులు రీడిజైనింగ్ చేస్తున్నామో, ఏ ప్రాజెక్టులు ప్రతిపాదిస్తున్నామో వాటి గురించి ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అన్ని పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అందరితో చర్చించి తెలంగాణకు మేలు జరిగే ప్రాజెక్టులు వస్తే అందరం సంతోషాన్ని వ్యక్తం చేస్తాము. హడావిడి నిర్ణయాలు తీసుకుంటే అనేక అనర్థాలకు దారి తీస్తున్నాయి. గతంలో ఆ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మేము తీసుకున్న నిర్ణయాలకు అందరూ అనుకూలంగా ఉండాలనే రీతిలో వ్యవహించారనే విషయం గమనించాము. ప్రజలలో ఉన్న అనుమానాలను ప్రభుత్వం నివృత్తి

చేయాలి. గతంలో ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఆనాడు ఆ ప్రాజెక్టులు రూ.38 వేలు కోట్లు ఉన్న ప్రాజెక్టులు, ఈనాడు రూ.83వేల కోట్లకు చేరుకున్నాయి. కాబట్టి దీనివల్ల ప్రజలకు మేలు జరుగుతుందా? కాంట్రాక్టర్లకు మేలు జరుగుతుందా అనే విషయాన్ని ప్రభుత్వం నివృత్తి చేయాలి. దీనివల్ల అదనంగా ఎన్ని టిఎంసిల నీళ్లు తెస్తున్నాము? దాని ద్వారా ఎన్ని ఎకరాలు సాగులోకి తీసుకువస్తున్నారనే విషయాలు చెబుతున్నప్పటికీ, ముంపుకు సంబంధించిన విషయాలలో స్పష్టత ఇవ్వాలి.

మహారాష్ట్రలో 26 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయనే ఆలోచనతో 152 మీటర్లు కాకుండా 148 మీటర్లకే ముందుకు వస్తామనే విషయాన్ని అక్కడి ముఖ్యమంత్రిగారు చెప్పారని మన గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాబట్టి ఆ దిశలో ఆ ప్రభుత్వం ఆ ప్రాంత ప్రజల యొక్క నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కాబట్టి ఈ రాష్ట్రంలో ఇంత పెద్దయెత్తున గోదావరి, కృష్ణకు సంబంధించిన నీటిని వినియోగంలోకి తెస్తున్నాము. మనకు ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో దాదాపు అన్నీ ఎత్తిపోతల పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ కాబట్టి మన రాష్ట్రంలో ముంపుకు గురయ్యే గ్రామాల వారికి భరోసా కల్పించడానికి స్పష్టత ఇవ్వాలి. ఎప్పుడైతే చర్చలు జరుగుతున్నాయో అప్పుడే గ్రామాలలో ఒక అభద్రతా భావానికి గురవుతున్నారు. ఆ గ్రామాలలో అలజడి ప్రారంభం అయింది. ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించాలి. మనం తీసుకువచ్చే నీరు ఎంతమందికి సద్వినియోగం అవుతుంది, దాని వల్ల ఎన్ని గ్రామాలు నష్టపోతున్నాయి, నష్టపోతున్న రైతులు ఎంతమంది అనే విషయంలో స్పష్టత ఇవ్వాలి. ఎటువంటి ఒప్పందం స్పష్టంగా జరగనప్పటికీ మొన్న ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు వస్తున్నారు. వారు చర్చించుకుంటారు. ఆ తరువాత అక్కడ ఉన్న ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత చర్చలు జరిగిన తరువాత ఒప్పందాలు అవుతాయనే విషయం చెబుతున్నప్పటికీ ఈ రోజు వారు ఒక సంకేతం ఇచ్చారు.

దాదాపు 152 మీటర్లు అనేది గత ప్రభుత్వాలు ఎక్కడా ఒప్పందాలు చేసుకోలేదు. అయినా ఒప్పందం చేసుకోక పోయినా, ఒప్పందం చేసుకున్నట్లుగా పనులు ప్రారంభించారు. తద్వారా జరిగిన నష్టాన్ని 152 మీటర్లకు ఒప్పందాలు జరిగినట్టుగా ఆరోజు ఒప్పందాలు చేసుకున్నట్టుగా వారు సంకేతాలు ఇచ్చి పనులు ప్రారంభించారు. దాదాపు రూ.8వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని చెప్పారు. కాని ఆ రూ.8వేల కోట్లు ఖర్చు పెట్టిన అంశాన్ని ముఖ్యమంత్రిగారు రూ.83వేల ఖర్చు అయ్యే దానిలో ఈ రోజు సద్వినియోగం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ రోజు వాస్తవంగా ప్రాణహిత చేవెళ్ల అనేది లేనప్పుడు, రంగారెడ్డి జిల్లాలోని ప్రజలలో ఒక అభద్రత, గోదవరి నదీ జలాలు రంగారెడ్డి జిల్లాకు సులభంగా వచ్చే అవకాశాన్ని ప్రస్తుత ప్రభుత్వం దానిని ఈ రోజున టిఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెడుతుంది. కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఉన్నామనే నెపంతో, గోదావరి నీళ్లు మాకు వస్తున్నప్పుడు, ఈ ప్రభుత్వం వచ్చి గోదావరి నీళ్లను ఇతర జిల్లాలకు తరలించి రంగారెడ్డి జిల్లాలకు చేవెళ్లవరకు వచ్చే నీళ్లను తీసివేస్తారనే అనుమానం ప్రజలలో కలుగుతుంది. కాబట్టి ఈ రోజు చేవెళ్ల నుండి పనులు జరుగుతాయని ఊహించారో, రంగారెడ్డి జిల్లాలోని రైతులలో ఉన్న కృష్ణా పరివాహక ప్రాంతంలో ఏ రకంగా పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు ద్వారా రంగారెడ్డి జిల్లా రైతులకు ఉపయోగంలోకి వస్తుందని ఈపాటికే ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే కృష్ణా మీద ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి అయిపోయాయి, అక్కడ నుండి అవకాశాలు లేకుండా పోతున్నాయని చెబుతున్న మనం భవిష్యత్తులో రంగారెడ్డి జిల్లా వాళ్లకు కృష్ణ నీళ్లు వస్తాయంటే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి.

గతంలో బాబ్లీ ఉదంతం వచ్చినప్పుడు మేము కూడా ఉద్యమాలు చేశాము, ధర్నాలు చేశాము, చివరికి లాఠీ ఛార్జీలో దెబ్బలు తిన్నాము, మూడు రోజులు జైలులో పెట్టారు. అయినా రెండు టిఎంసిల వల్ల అయినా మనకు ఉన్నటువంటి కరీంనగర్ మిగతా ప్రాంతాలలో ఎస్ఆర్ఎస్పి పూర్తిగా నీటి బొట్టు లేకుండా ఉండే పరిస్థితి వచ్చిందంటే అటువంటి వాటిని కాపాడుకోవలసిన అవసరం ఉందనే ఆలోచనతో, ఉద్దేశ్యముతో బాబ్లీలాంటి ప్రాజెక్టులు కట్టడాన్ని మనం ఆరోజు కట్టడి చేయడానికి ప్రయత్నం చేశాము తప్ప ఇంకొకటి కాదు. మన రైతులకు, మన జిల్లాలోని వెనుకబడ్డ ప్రాంతాలకు మేలు జరగాలనే నెపంతో ఈ రకంగా 152 మీటర్లకు ప్రభుత్వం ఈ రోజు కాళేశ్వరం, తమ్మిడి హట్టి కాని నిర్మాణానికి ప్రభుత్వం సుముఖంగా లేని విషయం స్పష్టమవుతున్నప్పుడు, కనీసం భవిష్యత్తులో అయినా 152 మీటర్ల నిర్మాణం కోసం పునాదులు వేసి ప్రాజెక్టు నిర్మాణం చేస్తామంటే కనీసమైన విశ్వాసాన్ని ప్రభుత్వం కల్పిస్తే భావి తరాలకు, భవిష్యత్తులో అవకాశాలు 152 మీటర్లకు కట్టే అవకాశం ఉన్నదనే సంకేతం ప్రభుత్వం ఇవ్వవలసి అవసరం ఉంది. ఉన్న ఫళంగా 152 మీటర్లకు ఒప్పందాలు చేసుకోలేక పోవచ్చు. 148 మీటర్లకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు ముందుకు రావచ్చు. 148 మీటర్లకి ప్రారంభించినప్పుడు కనీసం పునాదులు అయినా 148కి బదులుగా 152మీటర్లకు సంబంధించిన పునాదులు వేసుకుంటే బాగుంటుందని మేము భావిస్తున్నాము. అంతేకాకుండా 160 మీటర్లు కడితే గ్రావిటీ ద్వారానే నీళ్లు వచ్చే అవకాశం ఉన్నప్పుడు

వాస్తవంగా మహారాష్ట్ర ప్రభుత్వం కాని, అక్కడి ప్రజలు కాని 160 మీటర్లు వస్తే ముంపుకు గురయ్యే ఆస్కారం ఉండదనే విషయం మనందరికీ తెలిసిందే. అయినప్పటికీ సమస్య పరిష్కారం కావాలి. కొద్దో గొప్పో మనకు నీటి వనరుల లభ్యత తీసుకురావాలనే ఆలోచనతో అటువంటి సర్దుబాటు ఏమి చేసుకున్నా స్పష్టంగా ప్రజల ముందు పెట్టండి, ప్రతిపక్షాల ముందు పెట్టండి. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోండి. భవిష్యత్తు నిర్మాణాలకు అవకాశాలున్నాయనే సంకేతాలు అయినా ఇచ్చినట్లయితే భావితరాలకు ఉపయోగ పడుతుందని మేము భావిస్తున్నాము. అంతేకాదు ఈ రోజు మీరు చెప్పినట్టుగా కాళేశ్వరం వద్ద 103 మీటర్లకు బదులుగా 100 మీటర్లు లేదా 101 మీటర్లకు అక్కడి ప్రభుత్వం ఒప్పందం చేసుకునే పరిస్థితి వస్తుందనే విషయం కూడా చెబుతున్నారు. దాని వల్ల జరిగే నష్టాన్ని, ప్రయోజనాల విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. పొరుగు రాష్ట్రాలతో చేసుకునే ఒప్పందాలు తెలంగాణ ప్రాంత ప్రయోజనాలు పణంగా పెట్టి ఈ ప్రభుత్వం, ఈ ప్రాంత ప్రజలు ససేమిరా ఒప్పుకునే పరిస్థితిలో లేరనే స్పష్టమైన సంకేతమైతే ఇవ్వవలసిన బాధ్యత మన మీద ఉంది.

4.30 సా. మీరు మొట్టమొదటిసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లినప్పుడు చెప్పారు. అదే విధంగా మేము కూడా వాళ్లను కలిసినప్పుడు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య సుదీర్ఘంగా ఉన్న సమస్య పరిష్కారానికి వారు సుముఖంగా ముందుకు రావడం మంచి పరిణామం. ఆ విధంగా సమస్య పరిష్కరింపబడాలి. పూర్తిగా ఎడారిగా మారుతున్న తెలంగాణ ప్రాంతానికి, మహారాష్ట్రలోని కొంత ప్రాంతం వారికి లాభం జరగాలన్నా ఒక అడుగు ముందుకు వెయ్యాలి. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రాంతానికి సముద్ర తీరం రాదు. ఆ లోటు మనం భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయం గురించి గతంలో కూడా ఉపరితల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ గారితో చెప్పడం జరిగింది. వారు కూడా దానికి సానుకూలంగా స్పందించారు. ఈ జలాంతర రవాణా తెలంగాణకు అవసరం కాబట్టి గోదావరి పైనిర్మించే బ్యారేజ్‌ల నిర్మిస్తే జలాంతర రవాణాకు సుముఖంగా ఉన్నామని అన్నారు. ఆ రకంగా పార్లమెంట్‌లో కూడా మేము బిల్లు పెట్టాము. ఆ బిల్లును చట్ట రూపంలోకి తీసుకొస్తున్నామని వారు చెప్పడం జరిగింది. మన ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి జలాంతర రవాణాను ఏర్పాటు చేయాలి. రోడ్డు రవాణా అదే విధంగా మిగతా రవాణా వ్యవస్థ ఖరీదైపోయాయి. జలాంతర రవాణా చౌకగా ఉంది కాబట్టి ఆరకంగా ఆలోచన చెయ్యాలి. హైదరాబాద్‌కు సంబంధించిన అంశం విషయమై ముఖ్యమంత్రి గారు చెప్పారు. శామీర్‌పేట్‌లో రిజర్వాయర్‌ను నిర్మించి గోదావరి జలాలను ఎల్లంపల్లి ద్వారా హైదరాబాద్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని చెబుతున్నారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకీ పెరిగిపోతుంది. కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌లో కూడా కచ్చితంగా తాగునీటి అవసరాలకు నీటిని సమకూర్చవలసిన బాధ్యత మనపైఉంది. గోదావరి నదీ జలాలే శాశ్వతపరిష్కారం కాబట్టి శామీర్‌పేట రిజర్వాయర్ ద్వారా 20 టీఎంసీల నీటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామంటున్నారు. ఇటువంటి భారీ ప్రాజెక్టుల విషయంలో, ప్రభుత్వాలు ఏవైనా సరే, ప్రజాహితం కోరే విధంగా ఉండాలి, ప్రజలకు మేలు జరిగే విధంగా ఉండాలి, రైతులకు మేలు జరిగే విధంగా పనులు చెయ్యాలి. తాగునీటి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలి. గత పాలకులు చేసిన తప్పిదాలను మనం ఉటంకించడం కాకుండా సమస్యను పరిష్కరించాలి. గతంలో ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ వాళ్లు పాలించారు, తెలుగుదేశం పార్టీ వాళ్లు పాలించారు. కాంగ్రెస్ పాలించినప్పుడు మీరు కూడా అందులో భాగస్వాములుగా ఉన్నారు. తెలుగు దేశం పాలించినప్పుడు మీరు కూడా బాధ్యతాయుతంగా ఉన్నారు. ఆనాడు కూడా ఇటువంటి తప్పిదాలు, లోపాలు ఎత్తిచూపించకుండా, ఆ ప్రభుత్వాలు చేసినటువంటి పొరపాట్లను ఎప్పటికప్పుడు కట్టడి చేసి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. పోతిరెడ్డి పాడు, పులిచింతల ప్రాజెక్టుల నిర్మాణాలు కూడా గతంలో కాంగ్రెస్ పార్టీ మీరు భాగస్వాములుగా ఉన్నప్పుడు చేపట్టిన పథకాలే. వీటి ద్వారా తెలంగాణ ప్రాంతాలకు మేలు జరగడం లేదు, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని ఆ రోజు కట్టడి చేసి ఉంటే బాగుండేది. రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు, మేము కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ రకంగా కేంద్రం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వాళ్లకు అధికారం ఉందని, వాళ్లకు బలం ఉందని చేసిన పొరపాట్ల వల్ల ఈ పరిస్థితి వచ్చింది. అటువంటి పొరపాట్లు, తప్పిదాలు జరగకుండా, ఈరాష్ట్రమేలు కోరే విధంగా, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరే విధంగా మనకున్నటువంటి గోదావరి, కృష్ణా నదులకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో తగు నిర్ణయాలు తీసుకొని పూర్తిస్థాయిలో నీటిని వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తారని భావిస్తున్నాను. నేను సాంకేతిక పరమైన వివరాల జోలికి వెళ్లలేదు. వారు పూర్తిగా ప్రెజెంటేషన్ అందించారు. దాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాము. పూర్తిస్థాయిలో దీనిపై చర్చ జరిగిన తరువాత పార్టీ పరంగా సూచనలు, సలహాలు ఇస్తాము. మనం పోట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. ప్రజలు మన పై ఆశలు పెట్టుకున్నారు. ఆ ప్రజలకు సాగునీరు లభ్యం అయ్యేందుకు అన్ని విధాలా మేము సహకారాన్ని అందిస్తాము. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలి,

తెలంగాణలో ఉన్నటువంటి ఈ ఎడారి బతుకులకు స్వస్తి చెప్పాలని కేంద్రంలో కూడా మా నాయకత్వం ఉంది కాబట్టి రాజకీయాలను, పార్టీలను పక్కన పెట్టి, ప్రభుత్వం, ప్రజల హితం కోరి నిర్ణయాలు తీసుకుంటే తప్పకుండా మేము సహకరిస్తాము. ఈ ప్రాజెక్టుల నిర్మాణాల వల్ల ముంపుకు గురయ్యే గ్రామాల విషయంలో ప్రజలకిచ్చే భరోసా విషయంలో స్పష్టతో ముందుకు రావాలని తెలియజేస్తున్నాను. మిగతా పార్టీ సభ్యులు సాంకేతిక పరమైన విషయంలో ముఖ్యమంత్రి గారికి కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. 83 వేల కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయంటే ఇది కేవలం తెలంగాణ రైతులకు, తెలంగాణ ప్రజల హితం కోసం తప్ప కాంట్రాక్టర్లకు మేలు జరిగే అవకాశాం ఏ మాత్రం లేదని ప్రజలకు విశ్వాసం కల్పించే విధంగా ప్రభుత్వం స్పష్టంగా ముందుకు రావలసిందిగా నేను భావిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావ్ : అధ్యక్షా, కొంత మంది వ్యక్తులు కలిగించిన కొన్ని అపోహలున్నాయి. ఇందాక లక్ష్మణ్ గారు మాట్లాడుతూ 152 మీటర్ల ఎత్తు ఉంటే గ్రావిటీ వస్తుందని అన్నారు. ఎంత ఉన్నా గ్రావిటీ రాదు. అట్లాంటి ఆస్కారం లేదు. టెరెయిన్ ఉంది. గత ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి 152 మీటర్లు తమ్మిడిహట్టి దగ్గర ఉన్నప్పటికీ మళ్లీ మందమర్రి దగ్గర ఒక లిఫ్ట్ పెట్టారు. అది టోటల్ గ్రావిటీ కాదు. అవి లిఫ్ట్ లేకుండా వచ్చే పరిస్థితి లేదు. ఎల్లంపల్లికి సంబంధించి మనకు 148 మీటర్లు అక్కడ కనబడుతుంది. తమ్మిడిహట్టి టు ఎల్లంపల్లి వచ్చే 126 కిమీ దూరంలో టెరెయిన్స్ ఉన్నాయి. అందువల్ల అది గ్రావిటీ కాదు, వచ్చే ఆస్కారం కూడా లేదు. ఇందులో ఎటువంటి అమాయకత్వానికి, శషభిషలకు తావు లేదు. ప్రపంచమంతా గమనిస్తుంది, నాకు వ్యక్తిగతంగా కలిసినప్పుడు అనేక మిత్రులు చెబుతున్నారు. గత ఇరవై నెలలుగా ఈ రాష్ట్రంలో వ్యవహారం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం వంద శాతం పొలిటికల్ కరప్షన్‌ను తీసివేసింది అని అన్నారు. సెక్రటేరియేట్‌లో మీకు ఎక్కడా పైరవీకారులు, కాంట్రాక్టర్లు కనబడడం లేదు. అన్ని విషయాలు చాలా పారదర్శకంగా పెట్టాము. ఇందులో అనుమానం లేదు. ఆ విధంగా ఉంటే, ఈ పాటికే మా మీద దుమ్మెత్తి పోసి చేయాల్సినంత కథలు చేసేవారు. దానికి ఆస్కారం లేదు. ఆ చర్చ ఉత్పన్నం కాదు. రెండవ పాయింట్ ఏమిటంటే, రూ.83,000 కోట్లతో ప్రాణహిత ప్రాజెక్టు పూర్తి కాదు. అది కూడా చెబుతున్నాను. అది ఒక స్టేజ్ వరకూ మాత్రమే. దానికి సంబంధించి మనం దాదాపు 26 లక్షల కొత్త ఆయకట్టు తీసుకుంటూ, ఎస్ఆర్ఎస్‌పి, నిజాంసాగర్ తదితర ప్రాజెక్టుల వల్ల కోల్పోతున్న నష్టాన్ని అవసరమైన సందర్భంలో భర్తీ చేసుకోడానికి, దీంట్లో ప్రణాళిక ఉంది. చాలా పెద్ద మొత్తంలో ప్రయత్నం చేస్తే తప్ప మాటల్తో ఏదీ రాదు. 3 టీఎంసీలు నీళ్లు తీసుకోవాలి. ఆ విధంగా తీసుకోవాలంటే 15-20 పంపులు ఉండాలి. ఒకొక్క పంపు మోటారు 15x15 రూమ్ సైజ్ ఉంటుంది. 3 టీఎంసీ ఆఫ్ వాటర్ అంటే ఒక చిన్న ఉపనది పోయినట్టే, మామూలు విషయం కాదు. పెద్ద నదే. 35,000-36,000 వేల క్యూసెక్కుల ప్రవాహం అన్నమాట. చాలా పెద్ద టెరిఫిక్ ఎఫెక్ట్. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది కాబట్టి మన దగ్గర పుట్టంగండి, కల్వకుర్తి లిఫ్ట్ మనం చూస్తున్నాము కాబట్టి వ్యాప్కోస్ అనే సంస్థ సూచన మేరకు, 3rd పార్టీ వెట్టింగ్ చేయించాము. ఆషామాషీగా చెయ్యలేదు. మన ఇంజనీర్లు, కన్సల్టెంట్లు పరిశీలించి చేసినప్పటికీ ఆ విధంగా చేశాము.

4.40 సా. 2007-16 మధ్య ఉన్న ఎస్.ఎస్.ఆర్. రేట్ల ప్రకారం చూసినా, యధావిధిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా అమలు చేసినా మినిమం రూ.50వేల కోట్ల వ్యయం అవుతుంది. నేను వివరించినప్పుడు చాలా స్పష్టంగా చెప్పాను. ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకు 2 TMC per day అని వాళ్లు పెట్టలేదు. 1.6, 1.7 TMCలే ఉన్నది. దానిని మేం 2 TMC చేస్తున్నాము. అదే విధంగా మిడ్‌మానేరు నుంచి పెకైవచ్చే క్రమంలో కేవలం వెయ్యి క్యూసెక్కులే పెట్టారు. దానిని కూడా మేం 2 TMCకి పెంచుతున్నాము. తమ్మిడిహట్టి దగ్గర గతంలో వారు పెట్టింది, ఇప్పుడు మేడిగడ్డ దగ్గర మా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది, అక్కడినుంచి ఎల్లంపల్లికి మేం 3 TMCలు తీసుకొస్తున్నాము. This is the great change in the whole scheme. అంటే కోల్పోయిన ఎస్సారెస్పీని, నిజాంసాగర్‌ను rejuvenate చేసుకోవాలన్నా, ప్రతిపాదించబడి పారకుండా ఉన్న తొమ్మిది లక్షల ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీళ్లు కల్పించాలన్నా ఈ డబ్బులన్నీ ఖర్చు పెడితే తప్ప రావు. అందువల్ల సమగ్రమైన అధ్యయనం చేసిన తరువాతనే ప్రభుత్వం సంపూర్ణంగా ఈ కార్యక్రమానికి ఉపక్రమించింది.

మా ప్రభుత్వం వచ్చిన ఆరు మాసాలలోనే ఆదరాబాదరాగా పనులు మొదలుపెడితే లక్ష్మణ్ గారు చెప్పింది కరెక్టు అవుతుంది కానీ this is the 20th month. చాలా చేశాము. కన్సల్టెన్సీలు సర్వే చేశాయి, అలాగే మన నీటి పారుదల శాఖ ఇంజనీర్లు దీనిమీద అధ్యయనం చేశారు. ఆ తదనంతరం వ్యాప్‌కోస్‌తో వెట్టింగ్ చేయించాము. అదే వ్యాప్‌కోస్‌ను రిక్వెస్ట్‌చేసి అక్యూరసీ ఎక్కువ ఉంటుంది కాబట్టి లైడార్ సర్వే చేయించాము. మొత్తం పూర్తి అవగాహనకు వచ్చిన తరువాతనే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి

ఉపక్రమించింది. డబ్బులు ఖర్చు పెట్టకుండా నీళ్ల రావు. ఎందుకంటే తెలంగాణ భౌగోళికపరిస్థితి అటువంటిది. మనం సింగిల్ స్టేజో, సెకండ్ స్టేజో కాదు. మనకు మల్టీస్టేజ్ లిఫ్టు ఉన్నది. రిజర్వాయర్లు కట్టుకోవాలి. ఉదాహరణకు మల్లన్నసాగర్ 50 TMC దానికి ఏ వాగు, వంక లేదు. కేవలం గోదావరి నది నుంచి తెచ్చిపోసే నీళ్లే దాని సోర్స్. ఇటువంటి భారీ ప్రాజెక్టులు దీంట్లో ఉన్నాయి, కురేజీ కూడా చాలా ఉన్నది. కాబట్టి ఖర్చు పెట్టక తప్పదు.

లక్ష్మణ్ గారు చెప్పినట్లుగా వంద శాతం పారదర్శకంగా ఫలానా ఖర్చు ఎందుకు అవసరం అనే వివరాలు ఎప్పటికప్పుడు అందజేయడం జరుగుతుంది. రెండవ మాటగా వారు చెప్పింది అన్ని పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవాలని అన్నారు. అధ్యక్షా, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభను మించిన దేవాలయం ఇంకొకటి ఉంటుందా? మేం అన్ని పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవడానికే శాసనసభలో ఈ ప్రత్యేక చర్చను ఏర్పాటు చేశాం. We have welcomed everybody. నేను గవర్నర్ గారి ప్రసంగం సందర్భంగా చెప్పాను, ఇటీవల జరిగిన బడ్జెట్ రిప్లైలో కూడా నేను ఇంటర్‌వీన్ అయి చెప్పాను. మన రాష్ట్రంలో అన్ని రకాల పార్టీలు అంటే కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్, టీడీపీ, వైఎస్సార్‌కాంగ్రెస్, సిపిఐ, సిపిఎమ్‌లు ఉన్నాయి. ఇంతకు మించిన పార్టీలు బయట లేవు. కాబట్టి నేను చెప్పిన సందర్భంలో అన్ని పార్టీలకు చెందిన శాసనసభాపక్ష నాయకులు ఉన్నారు. రాష్ట్రంలో ఇంతకు మించినవారు ఎవరుంటారు? రాత్రి పదకొండు గంటల సమయం అయినాసరే పూర్తి చర్చ చేద్దాం, ఇంకా అవసరమనుకుంటే రెండు రోజులు శాసనసభ సమావేశాలు పొడిగించుకొని చర్చ చేద్దామని ప్రభుత్వం తరఫున నేను చెప్పాను. I am on record. లక్ష్మణ్‌గారు మేం చెప్పాం కాబట్టి అన్ని పార్టీలను విశ్వాసంలోకి తీసుకోలేదనే ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇంకొక అంశం రంగారెడ్డి జిల్లాకు నీళ్ల పారుతాయా అని అన్నారు. నేను అబద్ధాలు చెప్పను, నా వైఖరి అటువంటిది కాదు. రంగారెడ్డి జిల్లా కృష్ణా బేసిన్‌లో ఉంది. తెలంగాణ శాసనసభగా, తెలంగాణ ప్రభుత్వంగా మనం ఆలోచించాల్సింది తప్పనిసరిగా కృష్ణా జలాలలో మన హక్కు మనం కోల్పోకుండా మన వాటా మనం తీసుకోవాలి. అప్పటికీ మనకు సంక్రమించిన వాటా గురించి కొంత ఇబ్బంది అవుతుంటే ఇంటర్‌బేసిన్ ప్రయత్నం అప్పుడు చేస్తాం.

కొండా వెంకట రంగారెడ్డి గారు తెలంగాణ కోసం పోరాటం చేసిన మహానుభావుడు. జూన్, 2013లో కొండా వెంకట రంగారెడ్డి గారి విగ్రహ ప్రతిష్టాపన చేవెళ్లమండల కేంద్రంలో జరిగితే దానికి నేను ముఖ్య అతిథిగా హాజరయ్యాను. ఆరోజు ఆ సభలో నేను చెప్పిందేమిటంటే "ఈరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం చేవెళ్లకు గోదావరి నీళ్లను తెస్తానంటున్నది కానీ మన ముని మనవలు కూడా అది చూడరు, అది సాధ్యం కాదు." చేవెళ్ల కృష్ణా బేసిన్ ఉన్నది కాబట్టి పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి వస్తాయి, పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా చేవెళ్లకు కడుపునిండా నీళ్లు తెచ్చి ఇస్తానని చెప్పాను. ఆరోజే కాకుండా 2014 జనరల్ ఎలక్షన్‌లలో కూడా అదే విషయం చెప్పాను. ఎందుకంటే ఉద్దండాపూర్ రిజర్వాయరు నుంచి నీళ్లు తీసుకురాకుండా జడ్చర్ల గానీ కొడంగల్ గానీ నారాయణపేట గానీ షాద్‌నగర్‌లోని కొన్ని ప్రాంతాలకు గానీ నీళ్లు వచ్చే అవకాశం లేదు. అనివార్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో నీళ్లు పారించడానికి లాస్ట్ పాయింట్ ఆఫ్ పాలమూరు ఎత్తిపోతల పథకం జడ్చర్ల నియోజకవర్గంలో నిర్మించే ఉద్దండాపూర్ రిజర్వాయరుకు నీళ్లు వచ్చిన తరువాత ఆటోమేటిక్‌గా గ్రావిటీ ద్వారానే రంగారెడ్డి జిల్లా మొత్తానికి వస్తాయి. పాలమూరు ఎత్తిపోతల పథకంలో రంగారెడ్డి జిల్లాకు కేటాయిస్తున్న నీళ్లు 50 TMCలు. 50 TMCలలో 5 లక్షల ఎకరాలకు సంబంధించి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు ఇస్తాము. రంగారెడ్డి జిల్లాలో మరొక నియోజకవర్గం మేడ్చల్ ఉన్నది. దీనికి పాములపర్తి దగ్గర ఉన్న కొండ పోచమ్మ సాగర్ నిర్మిస్తున్నాము. దీని నుంచి మేడ్చల్ నియోజకవర్గానికి 60వేల ఎకరాలకు సాగునీరు వస్తున్నది. అంటే రంగారెడ్డి జిల్లాకు మొత్తంగా గోదావరి జలాలు ఇస్తామనే ముచ్చట కాదు.

నల్గొండ జిల్లాలో కూడా ఆలేరు, భువనగిరి నియోజక వర్గాలున్నాయి. బసవాపూర్ రిజర్వాయరు, గంధమల్ల రిజర్వాయర్లను 24 TMCల నీటి లభ్యత కోసం అక్కడ కడుతున్నాం. కాళేశ్వరం బ్యారేజీ ద్వారానే వాటికి కూడా నీళ్లు ఇస్తాం. వాస్తవానికి ఈ రెండు నియోజకవర్గాలు కృష్ణా బేసిన్‌లో ఉన్నప్పటికీ వాటికి సులభంగా నీళ్లు వచ్చే పరిస్థితులు లేవు. కాబట్టి వాటికి కూడా నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. కాబట్టి రంగారెడ్డి జిల్లాలో ఉండే సంబంధిత నియోజకవర్గాలకు పశ్చిమ రంగారెడ్డి జిల్లాకు ఉద్దండపూర్ ద్వారా లక్ష్మీదేవిపల్లి ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు, మేడిగడ్డ మీద కట్టే కాళేశ్వరం బ్యారేజీ నుంచి రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గానికి కూడా సుభిక్షంగా నీళ్లు వస్తాయి. అంటే రంగారెడ్డి జిల్లా ప్రజానీకానికి 5 లక్షలా 60వేల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత ముఖ్యమంత్రిగా నాదే బాధ్యత అని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాను. మేం అల్లాటప్పా మాటలు చెప్పము. మేం తూ.చ తప్పకుండా అమలు చేస్తామని రంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేస్తున్నాను. ఈ మధ్యనే ఆ జిల్లా మంత్రిగారు పి. మహేందర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు,

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు, మహేశ్వరం శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి గారు, శాసనసభ్యులు యాదయ్య గారు, సంజీవరావు గారు వచ్చి ఇరిగేషన్ శాఖ మంత్రిగారిని కలిసి మాట్లాడిన తరువాత అంతటితో తృప్తి చెందక నా దగ్గరికి వస్తే నేను వారికి జిల్లాకు యాభై TMCల నీళ్లు ఏ విధంగా ఇవ్వబోతున్నామనేది చెప్పాను. ఈరోజు శాసనసభ ద్వారా నేను కూడా హామీ ఇస్తున్నాను. రంగారెడ్డి జిల్లా కూడా చాలా కరవు జిల్లా, వెనుకబడిన జిల్లా. హైదరాబాదు చుట్టూ ఉండే రంగారెడ్డి వేరు దాని తరువాత ఇంకా జిల్లాకు సంబంధించి లోపలికి పోతే తాండూరు నియోజకవర్గం వంటివి చాలా పేదరికంతో ఉన్నాయి. కాబట్టి తప్పకుండా రంగారెడ్డి జిల్లా ప్రజలకు కూడా 5 లక్షలా 60వేల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత ముఖ్యమంత్రిగా తీసుకొని వందశాతం అమలు చేస్తాను.

ముంపు గ్రామాల ప్రజలకు విశ్వాసం కల్పించాలని లక్ష్మణ్ గారు చెప్పారు, అది మంచి సలహా. గతంలో నాది కూడా నిర్వాసిత కుటుంబమే. వాస్తవానికి అప్పర్‌మానేరు ప్రాజెక్టును 1940లో నిజాంలు కట్టినప్పుడు ఆ ప్రాజెక్టులో మా నాయనగారికి చెందిన మూడు వేల ఎకరాల భూమి మునిగిపోయింది. అక్కడి నుంచి మా కుటుంబం చాలా కష్టాలు పడింది. కాబట్టి నేను కూడా విక్టిమ్‌నే. అందుకోసమే భూసేకరణ ప్రాసెస్‌ను బంద్ పెట్టి వాళ్లకు సంతృప్తి కలిగే విధంగా జిల్లాలో పారదర్శ కంగా ఒక కమిటీవేసి, ఆ కమిటీ ద్వారా భూముల రేట్లు నిర్ణయించడం, అదే పద్ధతిలో వాళ్ల ఇండ్లు గానీ వాళ్ల పశువుల కొట్టాలు గానీ చెట్లు గానీ ఉంటే వాటి రేట్లు నిర్ణయించడంతోబాటు వారు మరలా ఇండ్ల నిర్మాణం చేసుకునేందుకు ఆర్ అండ్ ఆర్ అని గతంలో పెట్టి వారిని ఇబ్బందులకు గురిచేశారు. ఎవరి ఇళ్లు వారు కట్టుకునే ఛాయిస్ లబ్ధిదారునికే ఉండాలి. వారు ఎక్కడ భూమి కొనుగోలు చేసుకుంటే అక్కడ ఇళ్లు కట్టుకునే విధంగా ఉండాలి. కాబట్టి ఆ ఛాయిస్‌ను లబ్ధిదారులకే వదిలేస్తూ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ధర ఎంత ఉంటే అంత వారికి ఇస్తాము ఆ విధంగా మూడు చెక్కులు కలిపి వారికి ఒకేసారి ఇచ్చినట్లైతే ఇంకొక దగ్గర శాంతియుతంగా సెటిల్ అవుతారనే ఉద్దేశంతో చేశాము. ఆ ప్రయోగం రెండు జిల్లాల కలెక్టర్లు చాలా చక్కగా నిర్వహించారు. ఒకరు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీదేవి గారు, మరొకరు నల్గొండ జిల్లా కలెక్టర్ సత్యనారాయణ గారు. వారిని నేను సంపూర్ణంగా అభినందిస్తున్నాను. ఎందుకంటే దాదాపు 20వేల ఎకరాల భూమిని రైతుల నుంచి కన్‌సెంట్ తీసుకొని ఇప్పటికే ల్యాండ్ ప్రొక్యూర్‌మెంటు చేశారు. ఈ మధ్యనే మన ప్రభుత్వ సలహాదారు గారు విద్యాసాగర్‌రావు గారు, ఇరిగేషన్ సెక్రటరీ జోషిగారు ఈ రెండు జిల్లాలను సందర్శించి అక్కడి కలెక్టర్లతో మాట్లాడి వచ్చారు. నిర్వాసితులందరికీ నేను భరోసా ఇస్తున్నాను. కచ్చితంగా మూడు చెకుకలను ఒకేసారి అందజేసి వాళ్ల రీసెటిల్‌మెంటు పీస్‌ఫుల్‌గా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇక ముందు కూడా చర్యలు ఆ విధంగానే ఉంటాయని తెలియజేస్తున్నాను.

ప్రాజెక్టు ఎత్తుకు సంబంధించి 158-142 మీటర్ల ఎత్తు అనే పిచ్చి పంచాయతీ నడుస్తున్నది. అధ్యక్షా, ఇక్కడ ఎత్తు గురించి సమస్య కాదు. ప్రధానంగా అక్కడ ఉన్న నీటి లభ్యతను బట్టి మనం ప్రాజెక్టును డిజైన్ చేసుకోవాలి. అంతేకానీ 103, 105, 105 మీటర్ల ఎత్తు అనేది పెద్ద ఇష్యూనే కాదు. అక్కడికి వచ్చి పోతున్న నీళ్ల గురించి మనం పరిగణనలోనికి తీసుకోవాలి.

4.50 సా. దేవాదులలో 170 రోజులు నీళ్లను తీసుకోవాలి. కానీ, బ్యారేజీ లేకపోవడం వల్ల 70రోజులే నీటిని తీసుకోగల్గుతున్నాము. బ్యారేజీ లేకున్నా కూడా అక్కడ వచ్చే వాటర్ ఫ్లో అంతగా ఉన్నందునే అక్కడ 70 రోజుల పాటు తీసుకుంటున్నాము. ఇక్కడ కూడా, 100మీటర్ల ఎత్తుకి ఆల్‌రెడీ మహారాష్ట్ర ఒప్పుకుందనే విషయాన్ని ముందుగానే నా ఉపాన్యాసంలో క్లియర్‌గా చెప్పాను. There is no Pranahita, Chevella అని క్లియర్‌గా చెబుతున్నాను. చేవేళ్ల అనేది పాలమూరు ఎత్తిపోతల పథకం కిందికి వచ్చేసింది. ప్రాణహిత అనేది ఆదిలాబాద్‌కి పరిమితం అవుతోంది. అక్కడ తుమ్మిడిహట్టి దగ్గర కట్టే బ్యారేజీకి వారు 52 మీటర్లకు పెట్టమన్నారు. కానీ, మేము 54 మీటర్లకు పెడుతున్నాము. 100మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర ఆల్‌రెడీ అంగీకరించారు. మేము 101మీటర్ల ఎత్తు కోసం ప్రయత్నం చేస్తామని చెప్పాము. ఆ విధంగా చేయడం వల్ల మనకు అంత పెద్దగా లాభం కూడా రాదు. 100 మీటర్ల ఎత్తుకు ఒప్పుకుంటే 16 టిఎంసి ల నిల్వ ఉంటుంది. 101మీటర్ల ఎత్తుకు అయితే మనకంత కలిసీ మరో 3 టిఎమ్‌సిలు పెరుగుతుంది. ఆ 3 టిఎమ్‌సిల చొప్పున ఐదారు నెలలకు లెక్క పెట్టుకున్న 18టిఎమ్‌సిలు అవుతుంది. అందులో పెద్ద మహాత్కార్యం ఏమీ లేదు. అది గోదావరికి వచ్చి పోయే వాటర్, రన్ ఆఫ్ ఫ్లో, ఫ్లడ్ సీజన్‌లో ప్రతి రోజు లిఫ్ట్ చేసుకోవడానికి, ఫ్లడ్ ఆగిపోయిన తరువాత ఉన్న నీళ్లల్లో 75 శాతం నీటిని లిఫ్ట్ చేసుకోవడానికి, ఉపయోగించుకోవడానికి మాత్రమే హైట్ అనేది ఉపయోగపడుతుంది. అంతే కానీ, హైట్ విషయంలో, పంచాయతి అవసరం లేదు. హైట్స్ గురించిన విషయం కాకుండా, నీటి లభ్యతను చూడాలి. మేడి గడ్డ దగ్గర నీటి లభ్యత అధికంగా ఉందనే విషయాన్ని నేను క్లియర్‌గా చూపించాను. 500 టిఎమ్‌సిలు వాటర్ తమ్మడి హట్టి దగ్గర కన్నా అధికంగా ఉంది. Thammidi hutti also, ఆదిలాబాద్‌లో 50,000 వేల ఎకరాలను 2,00,000 లక్షలు ఎకరాలకు పెంచుకుంటూ, దానిని

సమగ్రంగా ఉపయోగించు కుంటున్నాము. బ్యారేజ్ హైట్ని భవిష్యత్తులో ఎంతంటే అంత పెంచుకునే రకంగా దానిలో ఆల్‌రెడీ ఇన్‌బిల్ట్ ఉంది. మేడిగడ్డ దగ్గర కట్టే బ్యారేజీని 104 నుంచి 105 మీటర్లు ఎత్తు కెపాసిటి ఉండే విధంగా కడుతున్నాము. భవిష్యత్‌లో మహారాష్ట్ర ఎప్పుడైనా రియలైజ్ అయి తీసుకున్నా, మరలా, మరలా ఫౌండేషన్‌ను వేయలేం. సాధారణంగా, ఏ ప్రాజెక్టు కట్టినా కూడా ఆ పద్ధతిలోనే చేస్తారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అదే చేస్తుంది. రంగారెడ్డి జిల్లా, ముంపు ప్రాంత ప్రజలా అనుమానాలను నేను సఫిషియంట్‌గా క్లారిఫై చేశాను.

పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవడం అంటే ఇంతకన్నా ఎక్కువ విశ్వాసంలోకి తీసుకోవడం ఉండదు. ఇంకా మేము ఫైనల్ చేయలేదు, స్టడీలో ఉన్నాము. స్టడీలో ఉన్నప్పుడే అక్కడికి పోయి, దీనిని తగ్గించేశారు, తెలంగాణకు బ్లాక్ డే, రెడ్ డే అని కొంత మంది మాట్లాడుతున్నారు. ఇంకా వాళ్లతో మాట్లాడి ఏమి లాభం, చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉంటుంది. వాళ్లు ఆల్‌రెడీప్రీ అక్యుపైడ్ నోషన్‌ను పెట్టకున్నారు. ఎవరికైనా మాట్లాడినా అంతే, మాట్లాడకపోయినా అంతే అనే అభిప్రాయం కలుగుతుంది. అయినప్పటికి సభలో నేనే సహృదయంగా అందరిని ఆహ్వానించాను, ఎవరిని రావొద్దని చెప్పలేదు. ఆ రెండు పార్టీల హయాంలోనే దుర్మార్గాలన్ని జరిగాయి. ఆ రెండు పార్టీలే అధికారం చేశాయి. ఇక్కడ బిజెపి అధికారంలోకి రాలేదు, కమ్యూనిస్ట్, మజ్లీస్ పార్టీలు అధికారంలోకి రాలేదు. ఇంకా వచ్చినవారు ఎవరంటే కాంగ్రెస్ మరియు టిడిపి మాత్రమే. ఇప్పుడు కొత్తగా టిఆర్ఎస్ వచ్చి 20నెలలు అయింది. జరిగిన ఘాతుకాలు, జరిగిన మోసం, జరిగిన దగా అంతా ఆ రెండు ప్రభుత్వాల హయాంలో జరిగినందున వారు ముఖం చాటేసుకొని పోయారు. మేము ఆహ్వానించాం, సహృదయంగా చెప్పాము. అది మోహం చాటేసుకొని పోవడమే. అంతే కాకుండా, వాళ్ల మీద బయట జోకులు వేసుకుంటున్నారు. మీకు ఒక మాట చెబుతాను. సీనియర్ జర్నలిస్టు పొత్తూరు వెంకటేశ్వర రావు గారు ఆసుపత్రిలో కీమోథెరపి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. వారు ఎస్.ఎమ్మెస్ పంపించారని నాకు ఇప్పుడే ఒకస్లిప్ ఇచ్చారు. "శాసనసభలో సీఎమ్ గారు అద్భుతంగా ప్రసంగం చేశారు, చాలా సమగ్రమైన అవగాహనతో చాలా ఇన్ఫర్మేషన్‌ని ప్రజలకు ఇచ్చారు, we are exteremely happy" అని ఒక తలపండిన, సీనియర్ జర్నలిస్టు పొత్తూరు వెంకటేశ్వర రావుగారు, అభినందిస్తు ఒక ఎస్మెస్‌ని పంపించారు. భోజనం చేసేటప్పుడు చూస్తే, ఇంకా బోలేడు వందల, వేల ఎస్మెస్‌లు వచ్చాయి. ప్రజలకు క్లారిటి వచ్చేసింది. పార్టీల్లో ఏమైనా రాజకీయ దురుద్దేశం ఉన్నప్పటికి, తెలంగాణ ప్రజలకు మాత్రం వాస్తవంగా ఈ రోజు ఏమి జరుగుతుంది, ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుందనే క్లారిటి వచ్చింది. అన్నింటిని మించి, కావల్సింది పంచాయితీలా, నీళ్లా? రాజకీయాలా, నీళ్లా? అని నేను ఒక్కటే ప్రశ్నను అడిగాను. నా దృష్టిలో ఈ రోజు తెలంగాణ ప్రజలకు అవసరం ఉన్నది నీళ్లు. కానీ, రాజకీయాలు కాదు.

(సభ్యులు బల్లలు చరిచారు.)

శాసనసభల్లో ముఖ్యమంత్రిగా నేను, మంత్రులు, గౌరవ సభ్యులు ప్రసంగాలు చేస్తుంటాము. వాటిని శాసన సభ సిబ్బంది నోట్ చేసుకుంటారు. నేను మాట్లాడుతున్న సందర్భంలో సెక్రటరీ గారితో సహా, వాళ్లందరూ, ఈ రోజు ఇటు మెప్పు తిరిగి స్క్రీన్స్ చూస్తు, అత్యంత ఉత్సుకతతో వినడాన్ని నేను అబ్జర్వ్ చేశాను. ఈరోజు వారికి మెడలు నొప్పి పెట్టి ఉంటాయి. వాళ్లు కూడా, ఈ రాష్ట్రం బిడ్డలే కాబట్టి మాకు నీళ్లెలా వస్తాయని తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటుంది. కాబట్టి, సిబ్బంది కూడా ఇటు మెప్పు తిరిగి స్క్రీన్స్‌ని చూస్తు, భయకరంగా వాచ్ చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు, అనేక కోట్ల మంది, ఆంధ్ర ప్రాంతం నుంచి కూడా నాకు అభినందన మెసేజ్‌లు వచ్చాయి. సహృద్భావంతో పోదామన్నారు. రెండు రాష్ట్రాలు బ్రతకాలన్నారు. మంచి పని చేస్తున్నారని లక్ష్మణ్ గారు కూడా అభినందించారు. ఎవరితో పంచాయితి వద్దు. వాడుకోవడానికి తెలంగాణకు, ఆంధ్రాకు కలిపి, 2400 టిఎమ్‌సిల నీళ్లు, 600 టిఎమ్‌సిల నీళ్లు ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్ర వాడుకున్న తరువాత కూడా మిగులుతాయి. నేనే లీడ్ తీసుకుంటాను. ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో మాట్లాడుతాను. వారు పట్టిసీమ కట్టి మంచి పని చేశారని నేను అభినందించాను. మంచి జరిగినప్పుడు అభినందించాల్సిందే, ఆ రాష్ట్రంలో వాళ్లకు వాళ్లకు పంచాయతి ఉంటే మాకు సంబంధం లేదు. కానీ, అదే ప్రయత్నాన్ని వారు ముమ్మరంగా ముందుకు కొనసాగించి, నీళ్లు సముద్రంలోకి పోక ముందు అటు వైజాగ్ వైపు, ఇటు రాయలసీమకు గోదావరిని తీసుకోవాలి. లక్ష్మణ్ గారి సందేహాలు నివృత్తి చేశాననుకుంటాను. ధన్యవాదములు.

[illegible] (Janab Ahmed Bin Abdullah Balala) [illegible] Power Point Presentation [illegible] large screens [illegible] Power Point Presentation [illegible] transparency [illegible] projects [illegible] projects [illegible]

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈరోజు నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో జలవిధానం పై గౌరవ ముఖ్యమంత్రి గారు సుమారు మూడు గంటలకు పైగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. దానిలో, తెలంగాణలో సాగు నీటి ప్రాజెక్టులపై గత పాలకుల నిర్లక్ష్యం, ప్రస్తుత పరిస్థితుల విశ్లేషణ, ఈ రోజు కోటి ఎకరాలకు సాగు

నీరు ఇచ్చే విధంగా, లక్షకోట్లరూపాయలతో, చేపట్టనున్న ప్రాజెక్టులకు సంబంధించిన విషయాలు, వాటికి నిర్దేశించిన సమయం, ప్రాజెక్టుల వారిగా నిర్ణయించిన ఆయకట్టు వివరాలతో సహా, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. గోదావరి, కృష్ణా నదులపైఉన్న ప్రాజెక్టుల వివరాలు, గతంలో ఉన్న ఈ ప్రాజెక్టులకు సంబంధించిన, అనుమతులు, జీఓలు, నీటి లభ్యత, జరిగిన ఒప్పందాల గురించి సభ్యులందరికి అర్థం అయ్యేలా పూర్తి రిపోర్ట్‌ని అందజేశారు. 1956వ సంవత్సరం లో ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ కలిసే సందర్భంలో తెలంగాణలో ఉన్న పరిస్థితులు, ఆ తరువాత ఏర్పడిన పరిస్థితులను, జల విధానానికి సంబంధించి ఆరోజు ఉన్నటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన మూడు విషయాలను చెప్పారు. అంతర్రాష్ట్ర వివాదాలకు సంబంధించిన విషయం. పర్యావరణ అనుమతలకు సంబంధించిన విషయం. వన్య ప్రాణి సంరక్షణ జోన్ పరిధిలోకి ప్రాజెక్టులను తీసుకురావడం వల్ల మన తెలంగాణ రాష్ట్రానికి ఆ పద్ధతిలో, ఆ క్రమంలో అన్యాయం జరిగిందని చెప్పారు. జరిగినటువంటి అన్యాయాలపైన్న, దీనికి సంబంధించి ఆ రోజున తెలంగాణ, ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఎవరున్నప్పటికి, ఆనాడు ఉన్న పరిస్థితులు, తెలంగాణలో బలమైన రాజకీయ ఒత్తిడులు, ఉన్నాయా, లేవా, చేశారా, లేదా అనే విషయాలను పక్కకు పెడితే...

5.00 సా. జరిగిన అన్యాయం క్రమంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో తెలంగాణ యావత్ ప్రజలు అనేక ఆందోళనలు, పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న నేపథ్యంలో, ఈనాటి ప్రజంటేషన్‌లో మాకు తెలియని ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యమంత్రి గారు వారికి ఉన్న రాజకీయ అనుభవాన్ని జోడించి, ప్రాజెక్టుల పట్ల ఉన్న నిబద్ధతతో సాగునీటి అంశాల పైన చక్కటి వివరణాత్మకమైన వివరణ సభ్యులకు అర్థమయ్యే పద్ధతుల్లో 3గంటలకు పైగా వివరించారు. వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

ఈరోజు కోటి ఎకరాలకు రూ.83వేల కోట్లతో ఒక లక్ష్యం, ఒక విజన్ పెట్టున్న సందర్భంలో కొత్త రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి వచ్చిన ఆలోచన నేపథ్యంలో ఇరిగేషన్ పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టడం, ఆయన చెప్పిన మాటల్లో కరెంటుకు సంబంధించి ప్రధానమైన అంశం. ఎత్తిపోతల పథకాలు అనేకం చేపట్టాము, కొన్ని మధ్యలో ప్రారంభించబోతున్నాము. ఐదేళ్లలో ప్రారంభం కాబోతున్నాయని తెలియజేసినప్పుడు కోటి ఎకరాలకు సంబంధించి ఈ ప్రాజెక్టుల విషయంలో నీళ్లు తోడి ఎత్తి పోయడానికి అంచనా ప్రకారం యూనిట్ రేట్లు సుమారు సంవత్సరానికి రూ.12వేల కోట్లు ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది. ఇదే ఐదేళ్లలో పూర్తి అయితే యూనిట్ రేట్లు పెరిగిన క్రమంలో సుమారు రూ.15వేల కోట్లు ఖర్చు అయ్యే పరిస్థితి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కరెంట్ పరిస్థితిని ఎలా అధిగమించబోతున్నారో నాకు ఉన్న అనుమానాన్ని క్లారిఫికేషన్‌లో చెప్పాలని కోరుతున్నాను. గతంలో జలయజ్ఞం అనే ప్రాజెక్టును చేపట్టారు. ఆ విషయానికి సబంధించి భూసేకరణ ఈనాటి వరకు పూర్తి కాలేదు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా కొంత పెండింగ్ ఉంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ క్రమంలో చూసినప్పుడు హైవే రోడ్లు, రైల్వే క్రాస్ లెవల్‌ల విషయంలో ఇబ్బందులు ఉన్నాయి, కాబట్టి ఏ విధంగా అధిగమించబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల విషయంలో 8లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇచ్చారు. ఇంకొక రూ.20వేల కోట్లు ఖర్చు పెడితే సుమారు 35, 40లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చే అవకాశం ఉంది. వాటి విషయంలో ఏ రకమైన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచించిందో చెప్పాలి. మిషన్ కాకతీయ గొలుసు కట్టు కార్యక్రమం కాకతీయ కాలం నుండి వచ్చిన సాంప్రదాయం. దానిని నూతన తెలంగాణ రాష్ట్రం, గౌరవ మంత్రి గారు కూడా దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి మొదటి విడతలో 9,600 చెరువులకు సంబంధించి లక్ష్యం పెట్టుకుంటే, ఆ లక్ష్యం నెరవేరలేదు. రెండవ విడత ప్రాజెక్టులకు సంబంధించి బడ్జెట్‌లో మొత్తాన్ని కేటాయించారు. పాత మరియు కొత్త పనులు సరైన సమయంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఖమ్మం జిల్లాలో దుమ్ముగూడెం రాజీవ్ సాగర్ ద్వారా ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలి, హరితం చేయాలి, ప్రతి ఎకరాకు సాగు నీరు ఇవ్వాలనే ముఖ్యమంత్రి గారి లక్ష్యం గురించి చెప్పారు. దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్ మా పినపాక నియోజక వర్గం అశోక్‌పురం మండలం నుండి పోతోంది. పినపాక నియోజక వర్గానికి రీడిజైన్ చేసిన సీతారామ ఎత్తిపోతల పథకంలో కవర్ అవడంలేదు. పినపాక నియోజకవర్గం గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉంది. బూర్గంపాడు, అశోక్‌పురం, మణుగూరు, పినపాక ఈ నాలుగు మండలాల ప్రక్కనే గోదావరి ఉంది. మా ప్రక్కనుండే ఖమ్మం జిల్లాకు 6లక్షల ఎకరాలకు సాగునీరు పోతోంది, మా నియోజకవర్గం కవర్ అవడంలేదు. ఎత్తిపోతల పథకాల ప్రక్కనే గోదావరి ఉంది కాబట్టి, తప్పనిసరిగా ఈ నాలుగు మండలాల్లో ఎత్తిపోతల పథకాలు చేపట్టి ఆ మండలాలకు పూర్తిగా వ్యవసాయానికి సాగునీరు ఇచ్చే విషయంలో ప్రభుత్వ లక్ష్యం జల విధానాన్ని వెనుకబడిన మా ఏజెన్సీ ప్రాంతానికి చేర్చి ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు ఇవ్వాలని, పినపాక మండలంలో పులుసువంత

ప్రాజెక్టుకు సంబంధించి మెట్ట భూముల్లో వర్షాలు పడితే పంటలు పండినట్లు, లేకపోతే ఎండిపోతాయి. దీనికి సంబంధించి గతంలో సర్వే చేశారు. రిపోర్టు కూడా అధికారుల వద్ద ఉంది. పులుసువంత ప్రాజెక్టు ఖమ్మం జిల్లా మరియు వరంగల్ సరిహద్దుల్లో రంగాపురం గ్రామం వద్ద ఉంది. ఈ ప్రాజెక్టు చేపడితే 6వేల ఎకరాలు సాగులోకి వచ్చే చక్కటి అవకాశం ఉంది. ఈ పులుసువంత ప్రాజెక్టుకు సంబంధించి తప్పనిసరిగా 6వేల ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుంది కాబట్టి, తప్పకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు కేటాయించి పనులు చేపట్టాలని, పినబాక మండలంలో ఎటువంటి చెరువులు కుంటలు లేవు. ఈ ప్రాజెక్టును చేపడితే వెయ్యి ఎకరాలు అదనంగా కొత్తగా సాగులోకి వస్తుంది కాబట్టి, వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి సాగునీరు ఇచ్చే ఆలోచన చేయాలి. ఖమ్మం జిల్లాలో గుండాల మండలం దూరంగా విసిరేయబడ్డ మండలంగా, వెలి వేసిన మండలంగా అటవీ ప్రాంతంలో, కొండల్లో, గుట్టల్లో ఉన్న మండలం ఏదైనా తెలంగాణ రాష్ట్రంలో ఉందంటే, అది ఖమ్మం జిల్లాలోని గుండాల మండలం. ఈ మండలానికి సంబంధించి సాధారణ వర్షపాతం నమోదు అయినప్పటికీ, సరైన వాగులూ వంకలూ ఉన్నప్పటికీ సరైన చెరువులు కుంటలు లేకపోవడం వలన కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి, కిన్నెరసాని పైన జల్లేరు వాగు పైన చెక్‌డ్యాములు కట్టి, ఎత్తిపోతల పథకాన్ని పెట్టి గుండాల మండలానికి కూడా ప్రత్యేకంగా సాగునీటి వసతి కల్పించాలని తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అదే విధంగా కిన్నెరసాని ప్రాజెక్ట్‌కి సంబంధించి ముఖ్యమంత్రి గారు చెప్పిన దానిలో వాస్తవము ఉంది. ఆనాడు 1960సం.లో కిన్నెరసాని ప్రాజెక్ట్ కట్టినప్పుడు అక్కడ ఉండే వ్యవసాయానికి సాగు నీరు ఇవ్వకుండా ఆ గేట్లు తెరిస్తే నేరుగా దుమ్ముగూడెం లో పడే విధంగా ప్లాన్ చేసిన సందర్భం వాస్తవం. కిన్నెరసాని లెఫ్ట్ కెనాల్ ద్వారా బురదపాడ్ మండలానికి 7,500ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని గతంలో 36 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. 19 కిలో మీటర్ల వరకు కాలువ పనులు కూడా జరిగాయి, ఇంకా 3 కిలో మీటర్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి కిన్నెరసాని లెఫ్ట్ కెనాల్ పనులు కూడా పూర్తి చేయమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు జల విధానం పైన, సాగునీటి పైన చేసిన ఉపన్యాసం, చేసిన ప్రజంటేషన్ అర్థమయ్యే పద్ధతిలో చేశారు. వ్యవసాయానికి పార్టీలకు అతీతంగా ప్రతి దళిత, గిరిజన కుటుంబానికి, ప్రతి తెలంగాణ బిడ్డకు, ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలనే ముఖ్యమంత్రి గారి లక్ష్యాన్ని సంపూర్ణంగా నేను బలపరుస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, దయచేసి సభ్యులు వెంకటేశ్వర్లు గారు ఒక మాటను సవరించుకోవాలి. కోటి ఎకరాలకు రూ.83వేల కోట్లన్నారు కానీ, కోటి ఎకరాలకు ఇంకా ఎక్కువ డబ్బులు అవుతాయి. రికార్డుల్లోకి వెళితే ఇబ్బందవుతుంది. కనుక వారి అనుమతి తీసుకుని తమరు రికార్డుల నుండి తొలగించాలని నా అభ్యర్థన. అసెంబ్లీ రికార్డుల్లోకి తప్పుగా పోతే వారికైనా, నాకైనా ఇబ్బందే. వెంకటేశ్వర్లు గారు చెప్పిన రెండు మూడు విషయాలను గురించి గతంలో తుమ్మల నాగేశ్వర రావు గారు చెప్పారు, నేను కూడా చెప్పాను. ఆ పులుసువంత ప్రాజెక్టు గురించి కూడా చర్చ జరిగింది. దుమ్ముగూడెం నుంచి సీతా రామచంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకుంటున్నామో, వారి నియోజక వర్గానికి పై భాగంలో ఉంటుంది. ఒక భాగం అంతా మణుగూరు మండలం ఇండస్ట్రియలైజేషన్ పద్ధతిలో ఉంది. పెద్దగా వ్యవసాయానికి భూములు అందుబాటులో లేవు. పై మండలాల్లో భూమి ఉన్న మాట వాస్తవం. వారి డిమాండ్ కరెక్టు. తప్పకుండా పులుసువంత ప్రాజెక్టుకు కొంత అటవీ సంబంధమైన అనుమతుల విషయంలో చిక్కుల్లో ఉంది. ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్‌పి ప్రాజెక్టు పోను, దుమ్ముగూడెం దగ్గర అపారమైన గోదావరి జల సంపద అందుబాటులో ఉంది.

5.10 సా.

అధ్యక్షా, ఆ జిల్లా మంత్రి గారు మరియు తాటి వెంకటేశ్వర్లు గారు ఒకరోజు నా వద్దకు వచ్చినప్పుడు, దాదాపు రెండు గంటలు ఈ విధంగా జలాలు ప్రవహిస్తున్నాయని తెలిపాను. తాటి వెంకటేశ్వర్లు గారు పినపాక నియోజక వర్గాన్ని చూడవలసిన అవసరం ఉందని అడిగారు. పులుసువంత సాధించుకున్నట్లైతే ఎక్కువ ప్రాంతం కవరవుతుంది. గూడేల్లో వ్యవసాయ భూమి తక్కువ, అటవీ భూమి ఎక్కువ. అక్కడ విపరీతమైన వర్షపాతం ఉంటుంది. పాయం గారు కోరినట్టుగా, ఆ నియోజక వర్గంలోని జిల్లా మంత్రి గారితో మాట్లాడి పని మొదలు పెడతారు. ఇలా చేస్తే ఖమ్మం జిల్లా బాగుండే ఆస్కారం ఉంటుంది. మల్టీ స్టేజ్ లిఫ్ట్ పెట్టి నీరు నిరంతరం సప్లై చేయాలంటే, కరెంటు బిల్లులు వస్తాయి కదా, రూ.8-10కోట్లు ఖర్చయ్యే అవకాశం ఉంటుందని పాయం గారు అన్నారు. అసెంబ్లీలో జరుగుతున్న చర్చ వల్ల వాస్తవాలు అందరికీ తెలిశాయి. ఇంత వ్యవస్థను కష్టపడి చేసుకుని కోటి ఎకరాలకు నీరు తెచ్చుకునేటప్పుడు, కొద్దో గొప్పో రైతులు కొంత భారాన్ని భరించడానికి ముందుకు వస్తారు. తెలంగాణ ఆకుపచ్చగా ఉండాలని మన అభిలాష ఉన్నప్పుడు,తెలంగాణ ఎకానమీ ప్రకారంగా సంవత్సరానికి లిఫ్ట్ ఇరిగేషన్ కరెంటు బిల్లులు రూ.8-9వేల కోట్లు భరించలేనంత దారిద్ర్యంలో మన రాష్ట్రం లేదు. ఆ కరెంటు బిల్లులు భరించే శక్తి మనకుంది. కొంత భాగం రైతాంగం సహకరిస్తారు.

500-600 మంది ఇంజనీర్లను ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో రిక్రూట్ చేశాము. ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాధాన్యత దృష్ట్యా ఈ ప్రాజెక్టులు 5 సంవత్సరాలకు పూర్తైన తరువాత కూడా ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ పెద్ద సంఖ్యలో సిబ్బంది మనకవసరం పడతారు. పకడ్బందీగా లిఫ్ట్ జరిగి, నడవాలంటే, భారీ, చిన్న లిఫ్ట్‌లు, కొన్ని మీడియమ్ సైజ్‌లు ఉన్నాయి. ఇవన్నీ పూర్తై క్రమం తప్పకుండా రైతాంగానికి నీరు రావాలంటే, తప్పకుండా ఓ అండ్ ఎమ్ కూడా అవసరం ఉంటుంది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం ఉన్నా వీటికోసం గ్రాంట్స్ ఇవ్వవలసి ఉంటుంది. మనకున్న ప్రత్యేక అవసరాల దృష్ట్యా 25వేల మెగావాట్ల వరకు సొంత పవర్ కలిగి ఉండాలన్న ప్రణాళిక వేసుకుని విద్యుత్ ఉత్పత్తి కోసం పురోగమిస్తున్నాము. లిఫ్ట్ చేసుకునే సమయంలో వర్షాకాలం ఉంటుంది, కనుక దేశంలో పవర్ వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఎంత పవర్ మనకు కావాలన్నా చౌక ధరకే దొరికే అవకాశం ఉంటుంది. డిచ్‌పల్లి వార్ధా లైన్ ఈ సంవత్సరంలోనే మహేశ్వరం వార్ధా వయా డిచ్‌పల్లి కనెక్టు కాబోతోంది. మరో రెండు లైన్లు, వరంగల్ వరోరా లైను, అంగుల్ పలాస అనే మరోలైను. ఉత్తర, దక్షిణాదికి కనెక్ట్ అవుతున్నాయి. అవి పూర్తి అయితే నార్త్, సౌత్ గ్రిడ్లు పూర్తిగా కనెక్ట్ అవుతాయి కనుక అస్సాం రాష్ట్రంలో ఉత్పత్తయ్యే విద్యుత్తును మనం కొంత తక్కువ ఖర్చుతో కొనుగోలు చేసే అవకాశం మనకు వస్తుంది. కనుక విద్యుత్ కొరత ఉండదు. మనమే సఫిషియెంట్ రాష్ట్రంగా ఉంటాము. ఆ కరెంటు బిల్లులను తప్పకుండా ప్రభుత్వం భరించవలసి ఉంటుంది. ప్రస్తుతం సంవత్సరానికి సుమారుగా రూ.4వేల కోట్లు, వ్యవసాయం కోసం ఉచిత విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నాము. మరో రూ.4వేల కోట్లు పెరుగవచ్చు, కానీ కోటి ఎకరాలకు నీళ్లు వస్తాయి. ఇలా చేస్తే రైతాంగానికి లాభం జరిగితే, ప్రభుత్వానికి డబ్బులు వస్తాయి. రైతు దగ్గర డబ్బుంటే, మరల ట్యాక్స్ రూపంలో మన వద్దకే వస్తాయి. కనుక ఎకానమీ పెరుగుతూ ఉంటుంది. కనుక పవర్ విషయంలో బిల్లులు భరించేవే, భరించలేనటువంటివి కావని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. దివాకర్ రావు: అధ్యక్షా, మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65 సంవత్సరాలు దాటినప్పటికీ, అటు భారత ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్రాలు కానీ, ఆలోచించని విధంగా, చేయని విధంగా, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌరవనీయులు కె. చంద్రశేఖర్ రావు గారు వారికున్న అవగాహనతో, మన నీటిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని ఈ రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరందించే కార్యక్రమం సందర్భంలో దృశ్య రూపాన్ని చూసే భాగ్యం కలిగినందున మనమంతా, ప్రజలు అదృష్టవంతులము. దృశ్య రూపం చూసి నేను ఇంటికి వెళ్లాను. టి.విలో సాయంత్రం క్రికెట్ మ్యాచ్ గురించి ప్రజలు ఎలా ఎదురు చూస్తున్నారో, అదే విధంగా టి.విలో ప్రసారం చేస్తున్న దృశ్య రూపాన్ని చూడడానికి ప్రజలు అంతే ఆసక్తితో ఉన్నారని నా కొడుకు ఇంటి వద్దకు వెళ్లినప్పుడు తెలిపాడు. వీరిని ఆదర్శంగా తీసుకుని భారతదేశంలోని ప్రధానమంత్రి గారు భవిష్యత్తులో అభినందించే రోజులు వస్తాయి. వీరి అడుగుజాడల్లోనే యావత్ భారతదేశం ముందుకు వెళుతుందనే నమ్మకం, విశ్వాసం, కలుగుతుందని తెలంగాణ ప్రజలకు నేను మనవి చేస్తున్నాను. మనకు తెలియని విషయాలు ముఖ్యంగా మా ప్రాంతంలోని మూడు జీవనదులు గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ. ఈ మూడు జీవనదులున్నప్పటికీ, గతంలో ఉన్న సమైక్య రాష్ట్ర పాలకులు ఎవరు సాహసించి ఇటువంటి కార్యక్రమాలను చేపట్టలేదు. కానీ ఈనాడు వీరు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న పెన్‌గంగ విషయంలో ఆలోచించి ఫౌండేషన్ వేయబోతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టు నుంచి ఆనాడు 56వేల ఎకరాలకి రూపకల్పన, ఎఆర్ఎస్‌పి-2 క్రింద మరొక లక్ష ఎకరాలు, కానీ ప్రాణహిత వల్ల మూడు నియోజకవర్గాల్లో బెల్లంపల్లి కలిసింది. 2లక్షల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం. కానీ ఆనాటి మానస ప్రభుత్వం మనకు లేఖ వ్రాయడం జరిగింది. 15-10-2013సంవత్సరంలో మీరు ఇక్కడ బ్యారేజీ కట్టడం వల్ల మాప్రాంతంలో దాదాపు 3500 ఎకరాలు ముప్పుకు గురవుతుందని, ఆదరాబాదరగా ఈ ప్రాజెక్టు కట్టకండని మన ముఖ్య మంత్రికి లేఖ వ్రాసిన సందర్భంలో దాని విషయంలో కూడా కొంతమంది ప్రతిపక్ష నాయకులు దానిని 152 కడితే బాగుంటుందన్న విషయంలో మరల మన ముఖ్యమంత్రి లేఖను వ్రాసారు. గౌరవ ప్రతిపక్షసభ్యులు అవగాహన చేసుకోవలసిన బాధ్యత ఉందని తెలుపుతున్నాను. ప్రాణహిత, కాళేశ్వరం మేడిగడ్డ వద్ద 200టిఎమ్‌సిల సామర్థ్యం గల ప్రాజెక్టులు కట్టి, యావత్ తెలంగాణ ప్రాంతానికి నీరందించే కార్యక్రమం చేపట్టారు.

5.20 సా. మా ప్రాంతంలో మూడు జీవనదులు ఉన్నాయి. కాబట్టి నేను వివరంగా వాటి గురించి చెబుతాను. ముఖ్యమంత్రి గారు ఆలోచన భావితరాల వారికి ఉపయోపడుతుంది. దేవాదుల బ్యారేజి కట్టకుండా ఒక ఛానల్ ద్వారా నీళ్లు తీసుకొని వస్తే రెండుమాసాలు మాత్రమే నీళ్లు వస్తున్నాయి. ఒకవేళ బ్యారేజికట్టి ఉంటే 5,6మాసాలకు నీళ్లు వచ్చేవి. సదర్‌మాట్ కట్టాలంటే ఈనాడు వ్యయం ఎక్కువగా అవుతున్నప్పటికి ముఖ్యమంత్రి గారు ఎన్నికల సందర్భంలో అక్కడకి వెళ్లినప్పుడు ఈ సదర్‌మాట్‌ను కట్టి తీరుతానని మాట ఇచ్చారు, కాబట్టి వ్యయం ఎక్కువగా అయినా కూడా ఈ రోజు రూ.500కోట్లతో ఈ ప్రాజెక్టును కట్టబోతున్నారు. మా కడియం ప్రాజెక్టు ద్వారా కూడా దాదాపు

300క్యూసెక్కుల నీరు వచ్చే అవకాశం ఉన్నది. కడియం ప్రాజెక్టులో మొత్తం 7టిఎమ్‌సిలు నీళ్లు వస్తే అందులో ముడు టిఎమ్‌సిలకు బెడ్ స్టోరేజీలు ఉంటాయి. మూడు టిఎమ్‌సిలు మాత్రమే నీళ్లు వస్తాయి. దానికి 69ఎకరాలు నీరు అందించే కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రిగారు జూలై5వ తేదీన హరితహారం సందర్భంలో యల్లంపల్లి బ్యాక్‌వాటర్‌తో మూడు టిఎమ్‌సి సామర్థ్యం గల ప్రాజెక్టును వారు ఆనాడు ప్రారంభించారు.

నేను కొన్ని సూచనలు చేయబోతున్నాను. కాకతీయ మిషన్ ద్వారా కన్నెపల్లి వద్ద రూ.10లక్షలతో ఒక చెక్ డ్యామ్ కట్టడం ద్వారా 100ఎకరాలకు సాగు అయింది. దయచేసి చెక్‌డ్యామ్‌ల ద్వారా చాలా ఉపయోగమున్నది వాటిని పెంచే ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ ఆర్.రవీంద్రకుమార్: అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు గోదావరి కృష్ణా నదుల మీద అనేక ఉపనదుల ఉండే ప్రాజెక్టులు మీద సవివరంగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు మా అందరి అనుమానాలను నివృత్తి చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు సిపిఐ పార్టీ తరఫున వారిని మేము అభినందిస్తున్నాము. గోదావరి నది జలాల వినియోగంలో దాదాపు 1480టిఎమ్‌సిల నీళ్లు వాడుకునే అవకాశం సమైక్య రాష్ట్రంలోనే మనకు ఉండేది. తెలంగాణకు దాదాపుగా 900టిఎమ్‌సిలు వాడుకునే హక్కు ఉన్నా గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల మనమందరం కూడా చాలా నష్టపోయాము. సిపిఐ పార్టీ తరఫున మేము గత ప్రభుత్వాల నుంచి విన్నపం చేశాము. మన తెలంగాణ ప్రాంతం ఎత్తు ప్రదేశాలల్లో ఉంది కాబట్టి లిఫ్టుల ద్వారా మాత్రమే మనకు నీటిని తీసుకునే అవకాశం ఉంటుంది. నదులన్నీ కూడా పల్లపు ప్రాంతాల్లో ఉన్నాయి కాబట్టి లిఫ్టుల ద్వారానే మన ప్రాంతానికి నీళ్లు వస్తాయి. ఆ విధంగా ఆలోచన చేయమని సిపిఐ పార్టీ తరఫున అనేక పోరాటాలు, ఉద్యమాలు, గత ప్రభుత్వ కాలంలోనే చేశాము. 2005లో ఎల్లంపల్లి శ్రీ పాద ప్రాజెక్టు, 2001లో దేవాదుల, 2007లో ప్రాణహిత చేవెళ్ల అనే ప్రాజెక్టులను ప్రారంభించారు. గత ప్రభుత్వాలు ఫౌండేషన్ వేసినా ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఎక్కడి పనులు అక్కడే ఆగి పోయి ఇబ్బందులు పడే పరిస్థితులు వచ్చాయి. ఆ రోజుల్లో ప్రాణహిత చేవెళ్లను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని, గల్లి నుంచి ఢిల్లీ దాకా పెద్దఎత్తున ఉద్యమాలు జరిగాయి. ఇప్పుడైనా గౌరవ ముఖ్యమంత్రిగారు కాళేశ్వరం ప్రాజెక్టును కూడా జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడం కొరకు అన్ని పార్టీల సహకారంతో మనం ఢిల్లీ వెళ్లి కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. తమ్మిడి హట్టి దగ్గర 148 ఎత్తు కావాలని, లేకా 152 ఎత్తు కావాలనే వివాదాలకు మేము పోవడం లేదు. ఎందుకంటే మనకు ప్రాజెక్టులు కావాలి. ఎంత అవకాశం ఉంటే, అంతవరకు మనం ఆలోచన చేసి ఆ ప్రాజెక్టులను సాధించడం కోసం ఆలోచన చేయాలి తప్ప, ఈ ఎత్తుల కోసం ఆలోచన చేసి ఉన్న ప్రాజెక్టులను కూడా ఆపివేయాలనే ఆలోచన మా పార్టీలో ఎవరికి లేదు.

మిస్టర్ స్పీకర్: మీరు క్లారిఫికేషన్ కానీ, లేక సూచనలు కానీ ఇవ్వాలంటే నేరుగా చెప్పండి. మళ్లీ స్పీచ్‌లకు పోతే సమయం సరిపోదు.

శ్రీ ఆర్.రవీంద్రకుమార్: అధ్యక్షా, నిన్న గౌరవ మంత్రిగారు కూడా నన్ను మాట్లాడమన్నారు. మేము ఏమీ విమర్శించడం లేదు. సూచనలే చేస్తున్నాము. రాష్ట్రప్రభుత్వం ఇంజనీర్ల కమిటి వేసి వేముల పల్లి దగ్గర 160టిఎమ్‌సిల నీటి లభ్యత ఉందని చెప్పింది. లిఫ్ట్ పెడితే నీళ్లు రావడానికి అవకాశం ఉంటుందని ఆ కమిటి కూడా సూచన చేయడం జరిగింది. అక్కడే 4కిలోమీటర్ల దూరంలో ఒక మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా ఉన్నది. వాటిని కలుపుతూ ఆ దిశగా నీళ్లు తీసుకొని వస్తే బాగుంటుందని ఈ కమిటి సూచన చేసినట్లుగా సమాచారం ఉన్నది. దీని మీద కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయమని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఎందుకంటే అక్కడ నుంచి నీళ్లు తీసుకుంటే ముంపు కూడా చాలా తక్కువగా ఉంటుంది. అలాగే తమ్మిడిహట్టి దగ్గర 148ఎత్తు అయినా పర్వాలేదు. అక్కడ నుంచి తీసుకొని వచ్చే నీళ్లు, కేవలం అదిలాబాద్ జిల్లాకే కాకుండా కరీంనగర్ జిల్లాలోని శ్రీపాద, యల్లం పల్లి బ్యారేజీలకు కూడా లిఫ్టుల ద్వారా నీళ్లు వచ్చే అవకాశం ఉంది. దీని మీద ఆలోచన చేయండి. మధ్యలో రెండు మూడు రిజర్వాయర్లు ఏర్పాటు చేసుకుంటే మనకు ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను. తమ్మిడి హట్టి దగ్గర మనకు ఎంత నీటి లభ్యత ఉంటే అంత పూర్తిగా ఆ నీటిని వాడుకోవడానికి ఎత్తుతో సంబంధం లేకుండా ఆలోచన చేయమని తమరి ద్వారా కోరుతున్నాను. మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్లలో నీటిని పంపు ద్వారా పెకైఏ విధంగా తీసుకొస్తున్నారో దీని ద్వారా యల్లంపల్లికి మళ్లీ రీపంపింగ్ చేయడం ద్వారా అదనపు ఖర్చు వస్తున్నది. కాబట్టి తమ్మిడి హట్టి నుంచి నేరుగా యల్లంపల్లికి నీళ్లు రావడానికి అవకాశం ఉంది కాబట్టి రెండు మూడు రిజర్వాయర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ప్రాణహిత, చేవేళ్లలో ఉన్న అనుమానాలను గౌరవ ముఖ్యమంత్రిగారు నివృత్తి చేశారు కానీ కృష్ణా నదిలో నీళ్లు లేవు. కాబట్టి కొంచెం ఖర్చు అయినా పర్వాలేదు. రంగారెడ్డికి గోదావరి నుంచి నీళ్లు తీసుకొని వస్తే అక్కడ ఉండే కృష్ణా నది నీళ్లను మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాలకు వాడుకోవడానికి ఉపయోగపడుతుంది. ఆ విషయంలో ఆలోచన చేయమని తమరి ద్వారా కోరుతున్నాను.

కృష్ణానదికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు కొన్ని ప్రాజెక్టుల గురించి వివరంగా చెప్పడం జరిగింది. ప్రధానంగా పాలమూరు రంగారెడ్డికి సంబంధించి పాలమూరుకు 7లక్షల ఎకరాలకు, రంగారెడ్డికి 5లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయని చెప్పారు. పాలమూరు రంగారెడ్డిలోనే దిండి లిఫ్టులు కూడా జత చేసి అక్కడ నుంచే మీకు నీళ్లు ఇస్తామని చెబుతున్నారు. ఎందుకంటే నాలుగు జిల్లాలకు సంబంధం పెట్టి అక్కడ నుంచి నీళ్లు రావడానికి కొంత ఇబ్బంది కలుగుతుందేమోనని దీని మీద గౌరవ ముఖ్యమంత్రిగారిని ఆలోచన చేయమని కోరుతున్నాను. పాలమూరు రంగారెడ్డికి రెండు టిఎమ్‌సిల నీళ్లు తీసుకోవడానికి అవకాశం ఉండేది. దాన్ని ఇప్పుడు వాడుకోవడం లేదు. అందులో 1.5టిఎమ్‌సి పాలమూరు రంగారెడ్డికి, 0.5టిఎమ్‌సి నల్గొండ జిల్లా రెంటచింతలకు డిండి ఎత్తిపోతల ద్వారా దేవరకొండ మునుగూరు నియోజకవర్గాలకు ఇస్తామని చెబుతున్నారు. ఆ విధంగా చేస్తే కొంత ఇబ్బంది కలుగుతుందేమోనని గౌరవ మంత్రిగారు ముఖ్యమంత్రిగారు దీని గురించి ఆలోచన చేయాలి. పాలమూరు రంగారెడ్డి లింక్ చేస్తామంటే ఏదుళ్ల రిజర్వాయర్ దాకా కనీసం 3టిఎమ్‌సిల నీళ్లు తీసుకొని వచ్చే పద్ధతిని అయినా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండే పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

5.30 సా. ముఖ్యంగా ఎస్.ఎల్.బి.సి. టన్నల్‌కి సంబంధించి 26 కిలో మీటర్ల ఓపెన్ కెనాల్ ఉంది. దానికి సంబంధించి వెంటనే టెండర్లు పిలవాలి. అదేవిధంగా 18 కిలో మీటర్లు మెయిన్ కెనాల్ ఉంది. దానికి లైనింగ్ చేయాలి. హైదరాబాద్ కు ఒక పంపు ద్వారా నీళ్లు తీసుకొచ్చే అవకాశం ఉన్నటువంటి పుట్టగండి లో 5 మోటార్లు ఉన్నాయి. అందులో 4 మోటార్లు మాత్రమే పని చేస్తున్నాయి. ఒక మోటారు నుంచి మొత్తం నీళ్లు హైదరాబాద్ మంచి నీళ్ల కోసమే తీసుకొస్తున్నారు. మిగిలిన మూడు మోటార్లద్వారా 1,800 క్యూసెక్కుల నీరు మాత్రమే నల్గొండ జిల్లాకు సాగు నీరు కింద వస్తున్నాయి. 2,100 క్యూసెక్కుల నీరు నల్గొండ జిల్లాకు ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాని అందులో కూడా కొంత నష్టం జరుగుతోంది. దీని మీద కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి.

దిండి లిఫ్టుకు సంబంధించిన డిజైన్‌ను, శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి ప్రత్యేకంగా ఒక లిఫ్ట్ ను ఏర్పాటు చేసి దిండి లిఫ్ట్ ద్వారా దేవరకొండ మునుగోడు అవసరమైతే ఇబ్రహీంపట్నంకు కూడా లిఫ్ట్ పెట్టి, హైదరాబాద్‌కు ఏవైతే మంచి నీళ్లు అంటున్నామో, నారాయణపూర్ మండలం నుంచి రిజర్వాయర్ అంటున్నామో, దాన్ని కూడా సపరేట్‌గా తీసుకువెళ్లి ఒక టి.ఎమ్.సి. వాటర్ దానికి కేటాయిస్తే న్యాయం జరుగుతుంది. ఆ విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, సభ్యులందరికి జనరల్‌గా మాట్లాడాలని ఆసక్తి ఉంటుంది. ఇప్పుడు రవీంద్ర కుమార్‌గారు అడిగిన దాంట్లో చాలా ఆన్సర్‌లు వస్తాయి. వారు కొద్దిగా వివరంగానే అడిగారు, ఇటు పక్క సభ్యులలో చాలా మందికి ఆన్సర్‌లు వస్తాయని నేను అనుకుంటున్నాను. ఆన్సర్ తెలిసిన వాళ్లు మళ్లీ మళ్లీ దాన్ని రిపీట్ చేయడం అవసరం లేదని భావిస్తున్నాను. వారు చెప్పిన విషయం ఏమంటే కృష్ణలో నీళ్లు లేవని ఒక మాట అన్నారు. అది కరెక్ట్ కాదు. ఆ రోజు సమైక్య పాలకులు ఒక పద్ధతి ప్రకారం, పథకం ప్రకారం చేశారు. ఒక 5, 6 సంవత్సరాలు మినహాయిస్తే తప్ప. ఇది శ్రీశైలం ఫ్లోస్ లిస్ట్, నా స్టోరీ కాదు. వారికి పంపిస్తాను. C.W.C. ఇచ్చిన వివరాలు, just except 5, 6 years. మిగతా ఏ సంవత్సరంలో అయినా 900 నుంచి 1,700 వరకు వాటర్ ఇన్‌ఫ్లోస్ ఉంది. 800, 900 నుంచి 1,700 నుంచి 2,000 వరకు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందులో నీళ్లు లేవనే మాట లేదు. కాబట్టి వచ్చినప్పుడు ఎలా వాడుకోవాలి అనే విషయం మీదనే చర్చ జరగాలి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారితో నేను మాట్లాడాను. ఇందాక నేను చెప్పిన విషయం కూడా అదే. కృష్ణలో ఉన్న ఫ్లోస్ ఏంటి? గోదావరిలో ఉన్న ఫ్లోస్ ఏంటి రెండు సమన్వయం చేసి వివాదాలు లేకుండా రెండు రాష్ట్రాలు ఎలా వాడుకోవాలి అనేది చర్చ చేద్దామనుకొన్నాము. ఇంకొక మాట రవీంద్ర కుమార్‌గారు చెప్పారు అందులో కొంతసత్యం ఉంది. కొంత సత్యం లేదు. ఆయన నియోజక వర్గం కాబట్టి ఆయన బాధ ఆయనది. మునుగోడు ఎమ్.ఎల్.ఎ. ప్రభాకర్ గారికి మైకు ఇస్తే ఆయన కూడా ఇదే మాట్లాడతారు. అదే విషయం మీద తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని చెయ్యి లేపారు. గువ్వల బాలరాజు గారు చెయ్యి లేపారు వారిది కూడా ఇదే గొడవ. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారిది, తీగల క్రిష్ణా రెడ్డి గారిది వీళ్లందరిది ఒకే దారి. వాళ్ల వాటర్ ఉంది కాబట్టి చిన్నగా పైప్ వస్తుందనుకుంటున్నారు. వాళ్లు చెప్పే దాంట్లో కూడా కొంత సత్యం ఉంది.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా మనం ప్రతిపాదించుకున్న 12 లక్షల ఎకరాలకు నీళ్లు రంగారెడ్డికి పాలమూరుకు ఇవ్వాలంటే దానికి 2 టి.ఎమ్.సి.లు ఉండాల్సిందే. నా కార్యాలయంలోనే ఓ.ఎస్.డి. గా ఉన్నటువంటి రంగారెడ్డి గారు నిన్ననే నాతో చర్చకు వచ్చారు. మిగతా ఇంజనీర్లు కూడా వచ్చారు. ఈ దిండి

కోసం హైదరాబాద్ కోసం ఏదైతే అనుకుంటున్నామో మెయిన్ సోర్స్ నుంచి సపరేట్‌గా మాది మాకు చేస్తే అచ్చంపేట నియోజక వర్గంలో మిగిలినటువంటి ప్రాంతాలు కూడా పారతాయి. మహబూబ్‌నగర్‌లోని ఆ ఒక్క నియోజకవర్గాన్ని మనం వదిలేయొద్దు. అచ్చంపేటను కవర్ చేస్తూ దానికి కావాల్సిన నీళ్లు ఇచ్చుకుంటూ దిండికి తీసుకొని వెళ్లి అటునుంచి కిందకు మునుగోడో దేవరకొండకో ఇచ్చుకుంటూ హైదరాబాద్ కోసం అనుకొంటున్న డెడికేటెడ్ రిజర్వాయర్‌ను కూడా నింపుకోవచ్చని చెప్పారు.

అయితే హైదరాబాద్ రిజర్వాయర్ రోజంతా నింపము. సీజన్‌లో ఒకసారి నింపితే సంవత్సరమంతా సరిపోతుంది. వాళ్లకు ఉన్న సోర్స్‌లతో పాటు ఇది ప్యూర్‌లీ డెడికేటెడ్ డ్రింకింగ్ వాటర్ కోసమే. వ్యవసాయంతో ఏ మాత్రం నిమిత్తం ఉండదు. సిటి సేఫ్ గా ఉండాలి. ఇది రెండు రిజర్వాయర్లు 40 టి.ఎమ్.సి. లు ఉంటుంది. చాలా పెద్ద క్వాన్‌టిటీ స్టోర్ అయి ఉంటుంది హైదరాబాద్‌కు. కాబట్టి హైదరాబాద్ సేఫ్. ఒకసారి నింపితే సంవత్సరమంతా వారికి సరి పోతుంది. సంవత్సరంలో నింపేది ఒకటేసారి.

అందువల్ల కొద్ది సమయంలోనే పాలమూరు ఎత్తిపోతల పథకం యొక్క టెండర్లు పిలిచారు. దిండి కి టెండర్లు పిలవలేదు. ఎందుకు పిలవలేదంటే రవీంద్ర కుమార్ గారు చెప్పినటువంటి సాంకేతిక అంశాలను ఫైనల్ చేసుకోలేదు కాబట్టే పిలవలేదు. నేను ఏమంటున్నానంటే ఇరిగేషన్ మంత్రి గారు నేను ఒక దగ్గర కూర్చొని వర్క్స్ టేకప్ అయ్యే సమయం కాబట్టి ఖచ్చితంగా నల్గొండ జిల్లా ఎమ్.ఎల్.ఏ. లను నల్గొండ జిల్లా మంత్రి గారిని మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్.ఎల్.ఏ. లను మహబూబ్‌నగర్ జిల్లా గౌరవ మంత్రులను పార్లమెంట్ సభ్యులను ఎమ్.ఎల్.సి. లను ఈ రెండు జిల్లాలను కంబైన్డ్ గా పిలిచి మనమందరం కలిసి ఒక నిర్ణయం తీసుకుందాము. తప్పకుండా దాని ద్వారా మీరు సంతృప్తి చెందుతారని నేను అనుకుంటున్నాను.

పాలమూరు మీద నాకు ఎంత ప్రేమ ఉందో మునుగోడు, దిండి మీద కూడా అంతే ప్రేమ ఉంది. ఎందుకంటే అక్కడ జరిగిన ఫ్లోరైడ్ విధ్వంసము వల్ల నల్గొండ జిల్లాలో చాలా ఎక్కువగా నష్టపడ్డ కష్టపడ్డ నియోజక వర్గాలంటే మునుగోడు, దేవరకొండ, ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, సూర్యాపేట, నకిరేకల్ ఈ ఎట్లైన ప్రాంతాలు చాలా బాధ పడ్డాయి. నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ కాలువ 4,5 నియోజక వర్గాల్లోనే అది కూడా పాక్షికంగా ఉంది. నాగార్జునసాగర్, హుజూర్‌నగర్, మిర్యాలగూడ కోదాడ, కొత్తకోట అవి తప్పితే మేజర్ పార్ట్ ఆఫ్ నల్గొండ కూడా ఇబ్బందులలో ఉంది. కృష్ణనుంచి పోయే అవకాశం లేదు కాబట్టి ఆలేరు, భువనగిరికి ప్రాణహిత చేవెళ్ల మీద పెట్టుకున్నాము. అక్కడ పెద్ద రిజర్వాయర్లు కూడా వస్తున్నాయి. ఈ పక్కనే కొంత ఆలోచన చేసే అవసరం ఉంది. తప్పకుండా నల్గొండ, మహబూబ్ నగర్ రిప్రజెంటేటివ్స్‌ను మనం పిలుద్దాము. జాయింట్ మీటింగ్ పెడదాము. త్వరలోనే వారిని పిలుద్దాము. అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకొని సపరేట్ లైన్ అవసరం అయినట్లైతే, నల్గొండ దగ్గర సపరేట్ సోర్స్ పెడితే బాగుంటుందని ఇంజనీర్లు నాకు ఇప్పటికే చెప్పారు. అదే ఒకవేళ అనివార్యం అయితే తప్పకుండా దాన్ని మంజూరు చేసుకొని ముందుకు వెళదాం, ఏమి బెంగ పడాల్సిన అవసరం లేదు.

ఈ మిషన్ కాకతీయ గురించి కూడా చెప్పారు. మొదటి విడతలో 8,200 చెరువులు శ్యాంక్షన్ చేశారు. అందులో 6,000 చెరువులు ఆల్‌రెడి కంప్లీట్ అయ్యాయి. మిగిలిన చెరువులు ముగింపు దశలో ఉన్నాయి. ఈ సీజన్‌లో కంప్లీట్ అవుతాయి. ఎట్ ద సేమ్ టైమ్ సెకండ్ ఫేజ్ కూడా తీసుకున్నారు. గౌరవ శాసనసభ్యులకు, గౌరవ మంత్రివర్యులకు నా మనవి ఏమంటే శాసనసభ ఈ రోజుతో మీరు ముగిస్తారు. మిషన్ కాకతీయ లాంగ్ లాస్టింగ్ ప్రోగ్రామ్, ప్రజలకు చాలా ప్రయోజనకరమైన ప్రోగ్రామ్. దేవుడి దయ వల్ల ఈ సారి వర్షాలు కూడా బాగా పడతాయని అంటున్నారు. ఎంత ప్రయత్నం చేసుకుంటే అంత లాభపడతాము, సత్వర ఫలితాలు ఉంటాయి. కాబట్టి, గౌరవ శాసనసభ్యులు, మంత్రివర్యులు అందరం కలిసి మిషన్ కాకతీయలో ఆక్టివ్ గా పార్టిసిపేట్ చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, జలవనరుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సుదీర్ఘ సమయం అనేక అంశాలను అర్థం అయ్యేలా చెప్పినటువంటి ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. రెండు విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. అవి ఏమిటంటే 2016-17 సంవత్సరంలో ఇరిగేషన్‌కు రూ. 25,000 కోట్లు కేటాయించాము. ప్రాజెక్టుల వారీగా ఒక్కొక్కటి ముందుకు తీసుకు వెళదాం. గత ప్రభుత్వం రూ. 92,000 కోట్లు ఖర్చు చేసి జల యజ్ఞాన్ని ధన యజ్ఞం గా మార్చింది. లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని ప్రకటించారు. కాని ఆచరణలో అది అవాస్తవమని తేలింది.

కాని ఇప్పటి ప్రభుత్వం వాస్తవాలు చెబితే ఎక్కడ పొరపాటు జరిగిందో దాన్ని సరిచేసుకోవడానికి ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఉపయోగపడుతుందని నేను ఆశిస్తున్నాను. తెలంగాణ జిల్లాలో ఉన్నటువంటి మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు అన్నీ వివరంగా చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పూర్తిగా గిరిజన ప్రాంతం. 26 మధ్యతరహా

ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సంవత్సరం కొన్ని జిల్లాలలో వర్షాలు లేవు గాని అదిలాబాద్ పూర్తిగా వర్షపాతం ఉన్నటువంటి ప్రాంతం. ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు పడకపోతే ఎడారిగా మారే పరిస్థితి కూడా అక్కడ ఉంది. అక్కడ మంచి నీళ్ల దొరికే పరిస్థితి లేదు. 26 ప్రాజెక్టులు, ఉదాహరణకు కొమరంభీమ్ ఇవన్నీ చూస్తే రూ. 1,500 కోట్లు కనుక దానికి కేటాయిస్తే ఆ జిల్లా మొత్తం సశ్యశ్యామలం అయ్యే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఒకసారి దాన్ని చూస్తే అక్కడ అన్నీ మధ్యతరహా ప్రాజెక్టులు ఉన్నటువంటి పెద్ద జిల్లా, ఏజెన్సీ జిల్లా. పూర్తిగా గుట్టలతో ఉన్నటువంటి జిల్లా. కాబట్టి దాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలి.

సిర్‌పూర్ కాగజ్ నగర్‌లో గల జగన్నాథపురం దగ్గర మధ్యతరహా ప్రాజెక్టు ఒకటి ఉంది. అది రూ. 60 కోట్ల విలువైంది. ఇప్పటికి 15 సంవత్సరాల నుంచి దాని నిర్మాణం సాగుతోంది. దాన్ని స్పీడ్ అప్ చేయాల్సిన అవసరం ఉంది. అలాగే మహబూబ్ నగర్ జిల్లాలో 4 ప్రాజెక్టులు రెండు సంవత్సరాల నుంచి క్రేన్‌లు దింపి పని చేస్తున్నారు. కాంట్రాక్టు పని ఆపేశాడన్నారు. అది ఏమిటని ఒకసారి పరిశీలన చేస్తే, ఎక్కడ ఆగింది ఏమిటని చూస్తే దాన్ని స్పీడ్ అప్ చేయడానికి వీలు ఉంటుంది. అలా చూస్తే శ్రీరాం సాగర్ ఎడమ కాలువ మొదటి దశ గాని వరద కాలువలు గాని ఇవన్నీ పూర్తి కావాల్సిన అవసరం ఉంది. శ్రీరాం సాగర్ నీళ్లు మొత్తం కూడా ఖమ్మం జిల్లాలోని 68 వేల ఎకరాలకు వచ్చేవి అవి ఆగిపోయాయి.

5.40 సా. అది తక్షణం చేయవలసిన అవసరం ఉంది. సీతారాంసాగర్ ప్రాజెక్టు మా ఖమ్మం జిల్లాలో మా ప్రాంతానికి సంబంధించింది. అది దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకమునకు సంబంధించింది. దానిని సీతారామ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. 16, 17మండలాలకు నీళ్ల ఇచ్చే ప్రాజెక్టు అది. దుమ్ముగూడెం ప్రాజెక్టులో దుమ్మే మిగులుతుంది. ఆరోజే ముఖ్యమంత్రిగారికి చెప్పాను. మారాయిగూడెం, లచ్చిగూడెం గ్రామాలకు ఎదురుగా పెడితే 40 గ్రామాలకు ఉపయోగం జరుగుతుందని ముఖ్యమంత్రిగారికి చెప్పాము. దాని గురించి ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారికి కూడా పరిశీలన చేయమని చెప్పారు. దుమ్ముగూడెం ఎత్తి పోతల పథకం వల్ల 40 గ్రామాలకు లాభం జరుగుతుంది. సీతారామ ప్రాజెక్టు, భక్త రామదాసు ప్రాజెక్టు వల్ల మా నియోజక వర్గానికి ఒక చుక్క నీరు రాదు. నా నియోజక వర్గం అంతా గోదావరి పరివాహకం ప్రాంతంలోని గ్రామాలు అన్నీ ఆంధ్రకు పోయాయి. భద్రాచలంకు సాగునీరు వచ్చే పథకం దుమ్ముగూడెం ఎత్తి పోతల పథకం.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: రాజయ్యగారి బాధ నాకు అర్థం అయింది. ఆదిలాబాద్ గురించి అంతా చెప్పారు, సంతోషం. వారు చెప్పిన దానిలో సత్యం ఉంది. దుమ్ముగూడెం కట్టి, ఇటు సీతారామ ప్రాజెక్టు ఇస్తున్నారు మంచిదే కాని గోదావరికి అవతల పక్క ఉన్న మండలాలు చాలా భాగం ఆంధ్రలోకి పోయాయి. ఉన్న దానికైనా నీళ్లు ఇవ్వరా, మా సంగతేమిటని అంటున్నారు. వారి నియోజక వర్గంలో తాలిపేరు, మోడుకుంట వాగు, పాలెం వాగు ఉంది. మోడుకుంట వాగు పనులు చాలా ఫాస్ట్‌గా అయ్యేలా చూస్తాము. వాటిని ప్రారంభం చేస్తాము. పాలెం వాగు పనులు మాత్రం పూర్తి చేస్తాము. వారి దగ్గర పుష్కలమైన నీరు ఉంది. వారి నియోజక వర్గం వెప్పు ఛత్తీస్‌ఘడ్ నుండి చాలా నీళ్లు గోదావరికి వస్తాయి. మాకు చిన్న లిఫ్ట్ పెట్టి నాలుగు మండలాలలో మా ప్రాంతానికి ఒక ఇంచ్ కూడా నీరు రాదని అంటున్నారు. దుమ్ముగూడెం దుమ్ము తప్ప మాకు ఏమి మిగలలేదని వారు అంటున్నారు. అలా కానివ్వము. తప్పకుండా అవతల పక్క కూడా లిఫ్ట్ పెట్టి వారికి నీళ్లు అందిస్తాము. అది పెద్ద ఖర్చుతో కూడుకున్నది కాదు. చిన్న లిఫ్ట్ పెట్టి వారికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. రాజయ్యగారిని పిలిపించి ఎలా పెట్టాలో చూసి చేస్తాము. ఆ పక్కకు కూడా నీళ్లు ఇస్తామని తెలియ చేస్తున్నాను.

వారికి ఇంకొక శుభవార్త కూడా ఉంది. ఆంధ్రలోకి పోయిన మండలాలు వీరివి ఎక్కువ పోయాయి. తాటి వెంకటేశ్వర్ల మండలాలు తక్కువ పోయాయి. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. భద్రాచలం మరీ అన్యాయంగా తీసుకున్నారు, ఆ పక్క గ్రామ పంచాయతీకి ఇబ్బంది ఉంది కాబట్టి ఐదారు గ్రామాలు మావి మాకు ఇవ్వమంటే వారు కూడా సుహృద్భావంతో అంగీకరించారు. భద్రాచలం అవతల ఉన్న గ్రామ పంచాయతీలు మనకు వచ్చే అవకాశం ఉంటుంది. ఆ శుభవార్త అతి త్వరలో వచ్చే అవకాశం ఉంటుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులపై జిల్లాల వారీగా ప్రాజెక్టుల వారీగా ఏదైతే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారో దాని వల్ల సభలో ఉన్న మాకు, సభకు రాకుండా బయటకు వెళ్లిన సభ్యులకు, సభకు రాకుండా ఉన్న ప్రతిపక్ష ఎమ్‌ఎల్‌ఎలకు, యావత్ తెలంగాణ సమాజానికి తెలంగాణ ప్రజలకు చాలా విషయాలు అర్థమయ్యాయి. 60 సంవత్సరాలుగా సమైక్య పాలకుల నీళ్ల దోపిడి జరిగింది. కృష్ణా నీటిలో పోతిరెడ్డిపాడు ద్వారా, పులిచింతల ద్వారా తెలంగాణ ప్రాజెక్టులపై కుట్ర పూరితమైన నిర్లక్ష్యమైన దగా జరిగింది. దేవాదుల ప్రాజెక్టులో, ఎస్ఎల్‌బిసి, కిన్నెరసాని, తమ్మిడిహట్టిపై ప్రాణహిత చేవెళ్ల

మొదలైన ప్రాజెక్టులు ఏవైతే ప్రతిపాదించారో వాటి వల్ల దగా జరిగింది. వీటి వల్ల నిర్లక్ష్యమే కాకుండా గోదావరిలో నీళ్లు నేరుగా ధవళేశ్వరం మీదికి ఎట్లా పోతాయనే విషయం, దానివల్ల కృష్ణా గోదావరిలో మనం వాడుకోదలచుకున్న 800టిఎంసిల నీళ్లు ఎలా వాడుకోలేకపోతున్నామనే విషయాలన్నీ అందరికీ అర్థం అయ్యాయి. అయితే ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టులు మన పంట పొలాలకు నీళ్లు రావడానికా, లేక పంచాయతీలు పెట్టుకోవడానికా అనే ఉద్దేశ్యముతో గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణలో కోటి ఎకరాలకు నీళ్లు పారివ్వడానికి రీడిజైనింగ్ చేస్తున్నారో దానిని నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. వారికి హృదయపూర్వక అభినందనలు తెలియ చేస్తున్నాను.

మా నిజామాబాద్ జిల్లాకు సంబంధించి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, నిజాం సాగర్ ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. మరల వాటికి నీళ్లు తీసుకురావడానికి నిజాం సాగర్ నుండి మల్లన్న సాగర్, హంద్రీ నీవా నుండి నిజాంసాగర్‌కు తీసుకురావడం, నిజాం సాగర్ నుండి మంజీరా నుండి ఎస్ఆర్ఎస్‌పికి తీసుకురావడం అలాగేకాళేశ్వరం నుండి ఎస్ఆర్ఎస్‌పికి 200 కిలోమీటర్లు వరుస బ్యారేజీలు కట్టుకుంటూ తీసుకురావడం వల్ల మా ప్రాజెక్టులకు నీళ్లు తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. సంతోషం . శ్రీరామ్ సాగర్, నిజాం సాగర్ ప్రాజెక్టుల వల్ల సాగునీరు అందని ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారికి వినయ పూర్వకంగా వేడుకుంటున్నాను. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం, బాల్కొండ నియోజక వర్గం, కొన్ని మెట్‌పల్లి నియోజక వర్గంలో కొన్ని ప్రాంతాలకు ఆ రెండు ప్రాజెక్టులతో నీరు అందడం లేదు. అయితే పాత ప్రాణహితలో 20, 21 ప్రాజెక్టులు , ఎస్ఆర్ఎస్‌పి బ్యాక్ వాటర్ నుండి కావచ్చు, కొండం చెరువు నుండి వచ్చే ప్రతిపాదన ఉంది. దానిలో కొన్ని రిజర్వాయర్లు పెట్టి మా జిల్లాలో కమాండ్ ఏరియాలోని ప్రాంతానికి నీళ్లు పారిచ్చి , వారు మా మీద దయ చూపాలని కోరుకుంటున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్‌రావు: ప్రాణహిత చేవెళ్లలో నిజామాబాద్, ఆదిలాబాద్‌లో ప్యాకేజీ కొనసాగుతుంది. మేము చేసిన వాటి వల్ల ఆ ప్యాకేజిలకు డోకా లేదు డెఫినెట్‌గా వస్తుంది. నిజామాబాద్ రూరల్ నియోజక వర్గంలో, బాజిరెడ్డి గోవర్ధన్‌గారి నియోజక వర్గంలో అంతకుముందు చిన్న రిజర్వాయర్ ఉండేది. దానిని 5 టిఎంసి చేశాము. కొండం చెరువు మంచిపాక కలిపి పెద్దగా చేశాము. ప్రశాంత్‌రెడ్డిగారి నియోజకవర్గానికి బాల్కొండకు నీళ్లు పోతాయి. వారి ప్రాంతంలో రిజర్వాయర్‌కు ఆస్కారం ఉంటే చూడమని ఇంజనీర్లకు చెప్పాము. మెట్‌పల్లి ప్రాంతంలో కాలువ పై భాగానికి నీళ్లు పోవడం లేదు. మెట్‌పల్లికి, బాల్కొండకు రిజర్వాయర్ కడితే నీళ్లు వస్తాయని సర్వే చేసిన అధికారులు చెబుతున్నారు. ఫైనల్ రిజల్టు వస్తాయి. దానిని బట్టి తప్పకుండా టేకప్ చేస్తాము.

శ్రీ జి. కిషోర్ కుమార్: అధ్యక్షా, బంగారు తెలంగాణ పునర్నిర్మాణం దిశగా సాగుతున్న కార్యక్రమంలో సమగ్ర జల విధానం మీద సిఎమ్‌గారు చేసిన ప్రజంటేషన్ మా అందరికీ మంచి అవగాహన తీసుకువచ్చింది. నల్గొండ జిల్లాకు సంబంధించి దిండి ఎత్తిపోతల ద్వారా దేవరకొండ, మునుగోడు, గోదావరి జలాలతో భువనగిరి, ఆలేరు ప్రాంతాలకు వచ్చే సందర్భాన్ని కెసిఆర్‌గారు స్పష్టంగా చెప్పారు. అయితే బయటకు వెళ్లగానే మాకు వచ్చిన ఫోన్స్ ఏమిటంటే ముఖ్యమంత్రిగారు అందరికీ అర్థమయ్యేలా చెప్పారు, ప్రతిపక్షాలు కూడా ఉంటే బాగుంటుందని చాలామంది చెప్పారు. అలాగే మా తుంగతుర్తి పరిస్థితి ఏమిటని ఫోన్లు వచ్చాయి.

5.50 సా. అదే సందర్భంలో మన తుంగతుర్తి పరిస్థితి ఏమిటి అని మాకు ఫోన్ వచ్చింది. తుంగతుర్తి పరిస్థితి, తుంగతుర్తి ప్రస్తావన రాలేదనే బాధ ....

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, ఇష్యూ ఏమిటంటే, వరంగల్ జిల్లా వాళ్లు హ్యాపీ. ఎందుకంటే, వారి జిల్లా పేరు వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఒకసారి ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు లింక్ అయి, మిడ్ మానేరు నీళ్లు దానికి వస్తాయి. ఆ మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌లో ఉండే నీళ్లను అతి ఎక్కువ శాతం ఎంజాయ్ చేసే జిల్లా వరంగల్ జిల్లా అవుతుంది. కరీంనగర్‌తోపాటు వరంగల్ జిల్లా లబ్ది పొందుతుంది అధ్యక్షా. తరువాత పార్ట్ ఆఫ్ నల్గొండ జిల్లాకు లబ్ది చేకూరుతుంది. కిశోర్‌గారి నియోజకవర్గానికే కాదు, తుంగుతుర్తి, సూర్యాపేట, కోదాడకు సంబంధించి కొన్ని పల్లె ప్రాంతాలున్నాయి, వారికి బ్రహ్మాండంగా నీళ్లు వస్తాయి. ఖమ్మం జిల్లాకు సంబంధించి పాలేరు నియోజకవర్గానికి కూడా నీళ్లు వస్తాయి. మంత్రి గారు భక్త రామదాసు ప్రాజెక్టు పెట్టి తిప్పలుపడుతున్నారు, ఆ ప్రాంతం కూడా కవర్ అయ్యే ఆస్కారం ఉంటుంది. కాబట్టి రెండు విధాలుగా వారికి లాభం చేకూరుతుంది. నీళ్లకు అటు నుండి, ఇటు నుండి లాభం చేకూరుతుంది. మల్టీపుల్ బెనిఫిట్ పొందే జిల్లాలు అవే అధ్యక్షా. అందరి కంటే ముందు, రాబోయే రోజులలో, తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలోని పాలేరు అదే విధంగా మొత్తం వరంగల్ జిల్లా అంతా ఈ కాలువ ద్వారా బెనిఫిట్ పొందుతాయి. అందుకే ఎర్రబెల్లి దయాకర్ రావు మెదలకుండా కూర్చున్నారు. వారు వర్ధన్నపేటకు బ్రహ్మాండంగా నీళ్లు వస్తాయని అనుకుంటున్నారు. అందుకే నేను వారి పేరును కూడా తీసకొని

చెబుతున్నాను. వరంగల్ జిల్లాకు బ్రహ్మాండమైన బెనిఫిట్ కలుగుతుంది. షార్టెస్ట్ పాసిబుల్ టైమ్‌లో జరుగుతుంది. నా లెక్క ప్రకారం 2017 లోనే ఆ జిల్లాలకు పుష్కలంగా నీళ్లు వచ్చే ఆస్కారం ఉంది.

శ్రీ పి. బాబుమోహన్: అధ్యక్షా, మన ప్రియతమ ముఖ్యమంత్రి గారిచ్చిన ప్రెజెంటేషన్ చాలా బాగుంది. గ్రామాల వారీగా, కిలోమీటర్ల వారీగా, ప్రాజెక్టుల వారీగా పేపర్ చూడకుండా కంఠస్థలం చేసినట్లు వారు చెబుతుంటే ఆశ్చర్య చకితులమయ్యాం అధ్యక్షా. నేనే కాదండీ, ఆ రాష్ట్ర, ఈ రాష్ట్ర ప్రజలు, చూడలేక వెళ్లిపోయిన ప్రతిపక్షసభ్యులు కూడా ఆశ్చర్యచకితులయ్యారు. కొందరు చాటున చూసినట్లు తెలిసింది. నిజంగా, ఇలాంటి ముఖ్యమంత్రి గారు తెలంగాణ ప్రజలకు దొరకడం తెలంగాణ ప్రజల అదృష్టం. తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి ఒక రిక్వెస్ట్ ఏమిటంటే, మొన్నటి వరకూ సింగూరు ప్రాజెక్ట్ ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్ట్ నిండేది. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు నిజాంసాగర్‌కు పూర్వవైభవం తెస్తామన్నారు, చాలా సంతోషం. నేను షూటింగ్‌కి వెళ్లినప్పుడు, నిజాంసాగర్ ప్రాజెక్టులో నిండుగా నీళు ఉండేవి. నా నియోజకవర్గం సింగూరు చుట్టూ ఉంటుంది. నా నియోజకవర్గం చుట్టూ తిరుగుతున్నప్పుడల్లా ఆ నీళ్లు చూస్తే కడుపు నిండిపోయేది. కాని మొన్న వెళ్లినప్పుడు మాత్రం కళ్లనుండి నీళ్లు వచ్చాయి. అన్నింటి గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు కాని సింగూరు ఎట్లా నిండుతుందో చెప్పలేదు. కాబట్టి అది ఏ విధంగా నిండుతుందో చెప్పాలని ముఖ్యమంత్రి గారిని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, బాబుమోహన్ గారికి రెండు రకాల సమాధానాలు చెప్పాలి. ఒకటి ఎలక్షానిక్‌గా చెప్పాలి, రెండవది నా గొంతుతో చెప్పాలి. మల్లన్నసాగర్ మనకు వచ్చింది. ఈ ఇరిగేషన్ శాఖా మంత్రి గారు, బాబూమోహన్‌గారు చాలా ఇంటెలిజెంట్ అధ్యక్షా. మంత్రి గారిది, ఆయనది ఒకే జిల్లా. మంత్రి గారు కూడబలుక్కుని ఈయన చేత మాట్లాడిస్తున్నారు. మంత్రి గారు ఆల్‌రెడీ సర్వే చేయించారు. ఇద్దరిదీ ఒకే జిల్లా అధ్యక్షా. వాస్తవానికి సింగూరు, నిజాంసాగర్, ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టులు ఎండిపోయే పరిస్థితి ఉంది. ఒకప్పుడు సింగూరు ఇండిపెండెంట్‌గా నిండేది. నేను ఇందాక చూపించాను. కర్నాటక బ్యారేజ్‌ల వల్ల ఆ ప్రమాదం వచ్చింది. హిస్టరీలో ఫస్ట్ టైమ్ సింగూరు ఎండిపోయింది. అందుకే నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్‌చెరు మండలాలకు మల్లన్నసాగర్ నుండి ఆయకట్టు ఇవ్వడం జరుగుతుంది. ఆ పచ్చలైన్, ఎర్రలైన్ రెండూ బాబుమోహన్ గారివే. రెండింటిలో ఒకటి సెలక్ట్ చేయవలసిన అవసరం ఉంది. మంత్రి గారు తుది నిర్ణయానికి వచ్చారు. సింగూరు ప్రాజెక్ట్‌ని నింపడానికి మల్లన్నసాగర్ ద్వారా ప్రొవిజన్ ఉంది. ఒక వేళ పైనుండి రానప్పుడు, నిజాంబాద్ జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ గాని, సింగూరు ప్రాజెక్ట్ కాని, క్రింద ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించి నింపడానికి అంటే వాటి సప్లిమెంటేషన్ కోసం ఎక్కువ ప్రొవిజన్స్ పెట్టుకుంటున్నాము కాబట్టే కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల కాస్ట్ కూడా పెరుగుతుంది. 3 టీఎంసీల నీటిని తీసుకోమని చెప్పినటువంటి కారణం ఏమిటంటే, ఏ సంవత్సరం అయినా ఈ ప్రాజెక్టులకు నీళ్లు రాకపోతే మేడిగడ్డ నుండి నింపే ప్రొవిజన్ మనకుండాలి. ఒక పంటకు ఇచ్చుకునే ప్రొవిజన్ అయినా ఉండాలి. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది ఇంకెందుకు? అందుకే నిజాంసాగర్‌కు పూర్వవైభవం రావాలని నేను అన్నాను. నేను అదే మాట మాట్లాడాను. ఈ మూడు ప్రాజెక్టులకు డెఫినెట్‌గా మేడిగడ్డ నుండి నీళ్లు తెచ్చుకోవాలి. అసలు తమ్మిడిహట్టి దగ్గర నుండి మేడిగడ్డను మార్చుకున్న ప్రబల కారణం కూడా అందుకే అధ్యక్షా. ఆ ప్రమాదాన్ని గమనించిన తరువాత, మన సలహాదారుడు విద్యాసాగర్ రావు గారు పట్టుబట్టారు. మేడిగడ్డ ప్రాజెక్టును చేపట్టడం అనేది వైజ్ డెసిషన్ అని, ఎట్టి పరిస్థితుల్లో అయినా దాన్ని చేపట్టాలి అని అన్నారు. ఇంద్రావతి లింక్ గురించి చెప్పింది విద్యాసాగర్ రావు గారే. ఆ విధంగా నిపుణులు చెప్పారు. పాత ఆయకట్టును వదలుకోలేం కదా, పాత ఆయకట్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టులనేవి కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి లాంటివి అధ్యక్షా. ప్రాజెక్టులు కట్టారు, డిస్ట్రిబ్యూషన్ కాలువలు తవ్వారు, భూములు తీసుకున్నాము, ప్రధాన కాలువలు తవ్వారు, ఆయకట్టు రెడీ అయ్యింది. రైతులు వందల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఆయకట్టు తయారుచేసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అయినా సరే, ఆ ప్రాజెక్టులు వట్టిపోనివ్వద్దు, గోదావరిలో నీటి లభ్యత ఉంది, మన రాష్ట్రానికి కేటాయింపు ఉంది కాబట్టి తీసుకోవాలని చెప్పారు. వంద శాతం సింగూరుకి ప్రొవిజన్ ఉంది. ఆ రెండు కాలువల్లో ఏ కాలువ ద్వారా నింపాలనే దాని గురించి ఆ జిల్లా మంత్రి గారు, బాబూమోహన్ గారు, ఆ జిల్లా ఎంఎల్ఏలు కూర్చొని నిర్ణయం తీసుకుంటారు. ఆ ప్రకారం కచ్చితంగా మల్లన్నసాగర్ నుండి గ్రావిటీ ద్వారా లేదా చిన్న లిఫ్ట్ ద్వారా సింగూరును నింపే అవకాశం ఉంది. సింగూరును కచ్చితంగా నింపుతారు, అందులో ఏ అనుమానం బాబుమోహన్ గారికి అక్కర లేదు.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: అధ్యక్షా, ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టనున్న రీడిజైనింగ్‌కి సంబంధించిన విషయంలో శాసనసభ్యులందరికీ ప్రెజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయదారులకు ఇస్తున్నటువంటి ప్రెజెంటేషన్‌గా అభివర్ణించవచ్చు. నీరు కావాలంటే

ఊరు కదలాలి, ఊరు కదలాలంటే నోరున్న నాయకుడుండాలి, అప్పుడే ఆ ప్రాంతం సశ్యశ్యామలం అవుతుందని మనకు చరిత్ర చెబుతుంది. బీజేపి తరపున కూడా గ్రామగ్రామానికి గోదావరి నీళ్లు రావాలి, కావాలి అని మేమందరం ఊరూరా మహదేవ్‌పూర్ నుండి మొదలుపెట్టి కాలి నడకన నడిచిన విషయాన్ని గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. అందుకే ఆనాడు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో మేము అక్కడున్నటువంటి ముఖ్యమంత్రి గారిని, గవర్నర్ గారిని అభినందించాము. చట్టసభలో ప్రెజెంటేషన్ ఇస్తున్నందుకు వారిని కూడా అభినందిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇక్కడ ఒక విషయం ఆలోచిస్తే, ఒక వెప్పున మనకు కృష్ణా ట్రిబ్యునల్ ఉంది మరొక వెప్పు గోదావరి ట్రిబ్యునల్ ఉంది. ఒక వెప్పు దానికి సంబంధించిన ఫైనల్ అవార్డులు పూర్తయ్యాయి. ఆ అవార్డులకు సంబంధించి మళ్లీ ఒకసారి రీథింక్ చెయ్యమని అపీల్స్ చేస్తున్నటువంటి విషయం మనకు తెలుసు. బ్రిజేష్ ట్రిబ్యునల్ తుది అవార్డ్ అమలుకు సంబంధించి పరిశీలనలో ఉన్న విషయం మన రాష్ట్రప్రభుత్వానికి తెలుసు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎగువున తెలంగాణ రాష్ట్రం ఉంది. మనకు ఎగువున మహారాష్ట్ర, కర్నాటక ఆ రకంగా ముందుకు వెళ్తే మధ్యప్రదేశ్, ఒడిశాలు కూడా కనబడతాయి. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో మహారాష్ట్రలో కడుతున్న చెక్‌డ్యామ్స్, బ్యారేజెస్ గురించి ప్రస్తావించుకున్నాము. రేపు ఈ రీడిజైనింగ్ అని మనం ఏదైతే అంటున్నామో, దాని ఆధారంతో జల విధానాన్ని సమీక్షించి నికర జలాల విషయంలో, మిగులు జలాల విషయంలో, వరద జలాల విషయంలో బ్రిజేష్ ట్రిబ్యునల్ ద్వారా మనం అదనపు హక్కులు సంపాదించడానికి కావలసిన ప్రయత్నాలను మన ప్రభుత్వం గట్టిగా చేయవలసిన అవసరం ఉందని కోరుకుంటున్నాను. గతంలో ప్రాణహిత చేవెళ్ల వరకూ నీళ్లు వచ్చేవి. ఆ ప్రాణహిత చేవెళ్లను అదిలాబాద్ వరకూ పరిమితం చేసి, తుమ్మిడిహట్టి లేదంటే మేడిగడ్డ ద్వారా ముందుకు వెళ్తూ కాళేశ్వరం మీదుగా ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా అన్ని జిల్లాలకు మనం నీళ్లు అందించాలని ఈ ప్రాజెక్టుల ఉద్దేశ్యం.

6.00 సా. ఇకపోతే మిగిలినటువంటి రంగారెడ్డి జిల్లాకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా సాగు నీటిని ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళికను రూపొందించి ఈ శాసనసభలోనే మన గౌరవ ముఖ్యమంత్రిగారు రంగారెడ్డి జిల్లాకు కచ్చితంగా సాగునీరు ఇచ్చి తీరుతామని చెప్పారు, నేను దానిని స్వాగతిస్తున్నాను. రంగారెడ్డి జిల్లా గోదావరి బేసిన్‌లో, కృష్ణా బేసిన్‌లో ఉన్నదని అనేక నివేదికలలో పేర్కొన్న విషయాన్ని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. మనం లిఫ్టుల మీద ఆధారపడి ముందుకెళుతున్నాం. హైడల్ విద్యుత్‌కు సంబంధించిన విషయంలో కొన్ని భారీ ప్రాజెక్టులు కూడా అవసరం.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి చిన్న తరహా, మధ్య తరహా, భారీ ప్రాజెక్టులున్నాయి. ఆ రకంగానే ఆనాటి రోజుల్లో జలయజ్ఞాన్ని చాలా అట్టహాసంగా ఇక్కడున్న కొంత మంది శాసనసభ్యులు ఆనాటి ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తాం, అయిదు సంవత్సరాలలో పూర్తి చేస్తాం, కోటి ఎకరాలకు సాగునీరు అందించి తీరుతామనే బ్రహ్మాండమైన నివేదికలు, ప్రజెంటేషన్‌లు ఇవ్వడమే కాకుండా ప్రతి ప్రాజెక్టు దగ్గర ఆనాడు ఓపెన్ డిబేట్‌లు పెట్టిన విషయం కూడా మనకందరికీ తెలుసు. ఒక ఇంజనీర్‌గా నేను కూడా ప్రతిచోట పాల్గొనడమే కాకుండా ఆనాడు తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఆనాటి సందర్భంలో ప్రతి విషయంలో ప్రశ్నించిన చరిత్ర కూడా ఇరిగేషన్ రికార్డులను చూస్తే అర్థమవుతుంది. అయితే ఈనాడు మన రాష్ట్రం, మన నాయకత్వంతో కొత్త డైమెన్షన్‌తో మనం ముందుకెడుతున్నామనే సమయంలో కొత్తగా రీడిజైన్ ద్వారా ప్రాజెక్టులను ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేసే సంకల్పాన్ని ఈ చర్చ ద్వారా మనం తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు ప్రజెంటేషన్ సమయంలోనే చెప్పారు. రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పిన దేవాదుల ప్రాజెక్టు ఇంకా ఎలా సాగుతున్నదో వారు ప్రస్తావించిన అంశం గురించి తెలుసు. తొందరగా పూర్తయ్యే ప్రాజెక్టులను ప్రారంభించి అరవై, డెబ్బై, ఎనభై శాతం పూర్తయిన మహబూబ్‌నగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలోని ప్రాజెక్టుల మీద కొంచెం దృష్టి పెట్టి బడ్జెట్ కేటాయింపులు కొంచెం పెంచుకొని టైం బౌండుగా మనం ముందుకెడితే ఒక సంవత్సర కాలంలోనే అవన్నీ పూర్తయ్యే అవకాశమున్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకొక ప్రధానమైన విషయమేమిటంటే ప్రాజెక్టు ఎక్కడ కడుతున్నం, ఎలా కడుతున్నాం, ఎంత ఆయకట్టుకు సాగునీరు ఇస్తున్నాం, ఎంత మొత్తానికి ఇస్తున్నాం, అది ఏ రకంగా పారుతుంది అనే విషయాలకంటే ఎక్కువగా రైతు చూసేది తన పొలానికి సాగునీరు అందుతున్నదా లేదా అనేది చూస్తాడు. రైతు సకాలంలో తన పొలానికి సాగునీరు అందుతున్నాయా లేదా అనే దాని గురించి మాత్రమే చూస్తారు కాబట్టి కచ్చితంగా అనుకున్న ప్రకారంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

ఇంకొక విషయమేమిటంటే ప్రాజెక్టు కాస్టు ఎస్కలేషన్‌కి సంబంధించిన విషయం గురించి గతంలో జలయజ్ఞంలో ఎంతో అవినీతి జరిగిందని భావించి ఎన్నో సందర్భాలలో ప్రభుత్వాన్ని నిలదీసిన విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు. అందువల్ల మళ్లీ చిన్న తరహా, మధ్య తరహా ప్రాజెక్టులకు సంబంధించిన ఇ.పి.సి సిస్టంలో ప్రవేశపెట్టి ముందుకెళ్లిన తరువాత ఈరోజు ఏదో ఒక రకమైన జాప్యాల

వల్ల ఇప్పుడు అదనంగా కాంట్రాక్టర్లకు అప్పనంగా చెల్లించే అవకాశం రాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వంపైన ఉన్నదని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మిత్రులు ప్రభాకర్ గారు కొన్ని విషయాలు చెప్పారు. మూడు విషయాలు నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఒకటేమిటంటే రంగారెడ్డి జిల్లా గోదావరి బేసిన్ ఉన్నదని వారు చెప్పారు, అని కరెక్ట్ కాదు. కేవలం ఒకటిన్నర మండలం మాత్రమే గోదావరి బేసిన్ ఉంటుంది తప్ప రంగారెడ్డి జిల్లా వంద శాతం కృష్ణాబేసిన్‌లో ఉన్నది. దీని గురించి లక్ష్మణ్ గారికి ఇంతకుముందే స్లిప్ కూడా పంపించాను. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించబోతున్నాం. తప్పనిసరిగా ఏ బేసిన్‌లో ఉన్న జిల్లాకు ఆ బేసిన్‌లో ఆ జిల్లాకు సంబంధించి హక్కులను మనం సాధించుకోవాలి, we should establish our right. ఈ మాటను మనందరం దృష్టిలో పెట్టుకోవాలి.

రెండవది గోదావరిలో నీటి లభ్యత ఎక్కువగా ఉన్నది. అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమైనా, ఇటు మనమైనా సరే గోదావరి నీళ్లను గోదావరి బేసిన్‌కు సరిపుచ్చిన తరువాత అవసరమైనప్పుడు దక్షిణ తెలంగాణకు కూడా తీసుకుందామనే మాట కూడా నేను ఇందాకే చెప్పాను. అదొక బ్రాడ్ సెన్స్‌లో ఉంటుంది, అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. అసలు ఇ.పి.సి కాంట్రాక్టు సిస్టంను రద్దు చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వం, మీ ఇష్టముంటే వచ్చి పని చేయండి లేకపోతే లేదని కర్కశంగా చెప్పింది తెలంగాణ ప్రభుత్వం. కొంతమంది పడరాని వారు వేరే చెబుతున్నారు. కానీ వాస్తవమేమిటంటే సిడిఆర్ (కార్పోరేట్ డెబ్ట్ రిటర్న్) ఎలా ఉన్నది, వారి పరిస్థితి ఏమిటనేది కఠినమైన నిబంధన పెట్టిందే చెత్త కాంట్రాక్టర్లను అవాయిడ్ చేయడం కోసం. మిడ్‌మానేరు ప్రాజెక్టును ఒక పనికిమాలిన కాంట్రాక్టరు తీసుకొని 21 శాతం లెస్‌కు పోయి ఆయన ఇతర కాంట్రాక్టరును పని చెయ్యనీయడు, తను చెయ్యడు. నాలుగు సంవత్సరాల క్రితం పూర్తి కావలసిన మిడ్‌మానేరు only because of bad contractor అది ఇప్పటికీ పెండింగులో ఉన్నది. కాబట్టే బ్యాడ్ కాంట్రాక్టర్లను అవాయిడ్ చేయడం కోసం సీడీఆర్ సిస్టంను పెట్టడం జరిగింది. వాళ్లు కూడా మొబిలైజేషన్ అడ్వాన్స్, ఇ.పి.సి అంటే మేం ఒప్పుకోలేదు. కచ్చితంగా ప్రభుత్వం ఎస్టిమేట్లను తయారుచేసి థర్డ్ పార్టీ వెట్టింగ్ చేయించి అప్పుడే టెండర్లు పిలిచి అందులో క్వాలిఫై అయిన వారినే పిలుస్తాం తప్ప ప్రాణాలు పోయినా సరే జలయజ్ఞంలో జరిగిన అవినీతి మాత్రం ఇందులో జరగదు, జరగనివ్వమని మనవి చేస్తున్నాను.

తమ్మిడిహట్టికి, మేడిగడ్డకు ఉండే అడ్వాంటేజీని గురించి నేను ఉదయం చెప్పలేకపోయాను. తమ్మిడిహట్టిలో మనం బ్యారేజీ కట్టుకొని మనం మొత్తం దానిమీద ఆధారపడితే రెండు రకాలుగా బాధ లేదు. ఒకటి 148 మీటర్ల ఎత్తుకే మహారాష్ట్ర ఒప్పుకుంటున్నప్పుడు తదనంతరం మనమేమీ చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు అక్కడ లభ్యమయ్యే నీళ్ల హయ్యెస్టు కెపాసిటీనే 30 నుంచి 40 TMCలు కాబట్టి అవి మనకు ఇక్కడివరకు వచ్చే ఆస్కారముండదు. రెండవది తమ్మిడిహట్టికంటే కూడా మేడిగడ్డ గానీ ఇంద్రావతి వంటి బ్యారేజీలు, ఇంకా ఒకటో రెండో పైన ఉన్న బ్యారేజీలను కలుపుకుంటే ఎంతో కొంత హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ కూడా మనకు వచ్చే ఆస్కారమున్నది. ఇది కాస్ట్ ఎఫెక్టివ్ అవునా కాదా అనేది నాకైతే తెలియదు కానీ నిపుణులు చెప్పాలి. ఇక్కడ కొన్ని వందల మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ లభించే అవకాశమున్నది. కాబట్టి ఈ దిశలో కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. సభ్యులు పెండింగు ప్రాజెక్టుల గురించి చెప్పారు. ఇందులో కూడా కొంతమంది మిత్రులు నిన్న సభలో మాట్లాడుతూ కొన్ని అపోహలు వెలిబుచ్చారు. వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మొత్తం మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తవుతాయని చెప్పారు. కానీ అది కరెక్టు కాదు.

మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రూ.2,400 కోట్లు ఖర్చు పెడితే తప్ప అవి పూర్తయ్యే పరిస్థితి లేదు. ఎవరో ఏదో చెప్పారని ఇక్కడ మాట్లాడటం కరెక్టు కాదు. అయినప్పటికీ మన రాష్ట్రంలో ఉన్న ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులన్నీ 2017 వరకు వంద శాతం పూర్తిచేసి తీరుతాం. కేవలం ఒక్క SLBC మాత్రం 2018, 2019 వరకు సమయం పట్టవచ్చు. చేపట్టిన ప్రాజెక్టులలో కూడా కొన్ని సత్వరమే పూర్తి చేయగలిగినవి ఉన్నాయి. ఖమ్మం జిల్లాకు సంబంధించి 6లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఆస్కారముంటుంది. ఇందాక నేను చెప్పినట్లుగా కాళేశ్వరం లింక్ పూర్తయితే 2018లోపే వరంగల్, మెదక్ తదితర జిల్లాలకు బ్రహ్మాండంగా సాగునీరు అందే అవకాశముంటుంది. అయిదు సంవత్సరాలు అని నేను ఎందుకు చెబుతున్నానంటే మెయిన్ ప్రాజెక్టు పూర్తయినా, మెయిన్ ఇరిగేషన్ కెనాల్స్ పూర్తయినా, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పనులు పూర్తయినా ఇరిగేషన్ ఛానళ్లు పూర్తి కావలసిన అవసరముంటుంది. ఈ పంట కాలువలు తవ్వేటప్పుడు చిన్న చిన్న తగాదాలు వచ్చి కోర్టులకు వెళ్లే చిన్న చిన్న ఆటంకాలు వస్తుంటాయి. కాబట్టి అటువంటి సందర్భాలలో పనులు పెండింగులో ఉంటాయి తప్ప మిగిలినవన్నీ వచ్చే మూడు సంవత్సరాలలోనే పూర్తి చేస్తాం. వీటికి బడ్జెట్ కేటాయింపులు ఈ సంవత్సరం పెంచడం జరిగింది. మళ్లీ ఇదే

సభలో సదరు విషయమై ఎలాగైనా రెవ్యూ జరుగుతుంది. మళ్లీ మీ ముందుకు మేం వచ్చినప్పుడు ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు అయిందనేది మనందరం చర్చించాల్సిందే. మనందరం ఇక్కడ ఉండాల్సిన వాళ్లమే. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ పెంచాలా ఏం చేయాలి అనేది ఆలోచించుకొని అవసరమైతే సదరు ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపులను మనమే శాసనసభలో గ్రాంట్ చేసుకొని ఆ ప్రకారంగా ముందుకు పోదాం.

6.10 సా. తెలంగాణ రాష్ట్రం ద్వారా స్పష్టంగా ఈ రెండు కార్యక్రమాలు నెరవేరాయి. మన నిధులు 100శాతం మనకే ఖర్చు అవుతాయి. ఆ పనై పోయింది. నియామకాల విషయంలో, ఇప్పటినుంచి దొరికే ఉద్యోగాల్లో అన్ని ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దొరుకుతాయి. నిరుద్యోగ యువకులు వేచి ఉన్నారు. లక్ష మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పినాము. 100 శాతం ఈటర్మ్‌లో లక్ష ఉద్యోగాలు భర్తీ చేసి తీరుతాము. అందులో ఎవరికి అనుమానం అవసరం లేదు. ఈ రెండు అయిపోయాయి. మిగిలింది ఇక నీళ్ల విషయమే. ఈ నీళ్ల విషయంలో మేము ఆదరాబాదర చేయలేదు, ఎవరేమన్నా తొందర పడలేదు, ఏదో చేసేయ్యాలి అనే ఆదుర్ద చేయలేదు. సమగ్రమైన అధ్యయనం చేసినాము, లోతైన పరిశీలన చేశాము. అన్ని అవగాహన చేసుకున్నాము. అందుకే 20 నెలల సమయం పట్టింది. నిన్న కాక మొన్న పాలమూరు టెండర్లు పిలిచినారు. ఆ తదనంతరం, కాళేశ్వరం టెండర్ల విషయంలో ఈరోజు సభలో చర్చ అయిన, తరువాత ప్రజల్లో ఉన్న అనుమానాలు కూడా పోతాయి కాబట్టి వాటి టెండర్లను కూడా సిద్ధం చేయమని చెబుతాము. చివరగా, మనం ఎప్పుడు ఏమి చేసినా ఒక న్యాయాన్ని పాటించాలి, బుల్‌డోజ్ చేసుకుంటు ముందుకు పోలేము, తెలంగాణ రాష్ట్రం ఉత్పన్నం అయ్యేనాటికి ఆనాటి ప్రభుత్వం ఇపిసి కాంట్రాక్ట్స్ కింద టెండర్లు పిలిచిన మాట వాస్తవం, మనకు తెలుసు. వర్క్స్ లెట్ అవుట్ అయిపోయాయి. 8,000కోట్ల రూపాయలు ఖర్చు కావడం జరిగింది. ఆ కాంట్రాక్టులను రద్దు చేసి, వెంటనే బుల్‌డోజ్ చేసి పొమ్మంటే, వాళ్లు కోర్టుకి వెళ్లి ఆర్బిట్రేషన్ ఫైల్ చేస్తారు. మరల రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం వస్తుంది. అనుమానాలకు తావు లేదని మళ్లీ ఒక మాటను స్పష్టంగా చెబుతున్నాను. పాత కాంట్రాక్టులు చేసిన వారు ఎవరైతే ఉన్నారో వారిని, ప్రాణహిత పనులను ఆపమని నేనే పిలిచి చెప్పగా వారు, మా పరిస్థితి ఏమిటి సార్ అని అడిగారు. ఎంత మేరకు ఆర్థిక విలువ మీకు కాంట్రాక్ట్ అవార్డ్ అయ్యిందో, అవే పాత ధరల ప్రకారం ఆ పని మేరకు మీకే మరల ఇస్తాము. కొత్త పనులు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో, నామినేషన్‌పై ఇవ్వమని, కొత్త పనులను రీటెండర్ చేస్తామని స్పష్టంగా చెప్పాను. ఆ ఒక పాయింట్ మేరకే, మనం మాట ఇచ్చామంటే మనకు క్రెడిబిలిటి, రాష్ట్రానికి క్రెడిబిలిటి. కాబట్టి, గతంలో వారికి ఎంతమేరకు లెట్‌అవుట్ అయ్యాయో, ఆ క్వాంటం వరకే వారికి అప్పజెప్పడం జరుగుతుంది. కాళేశ్వరం పథకంలో 100 శాతం, కొత్త పనులన్నింటిని ఆ పరిమితికి మించి ఉన్న పనులన్ని రీటెండర్ చేయడం జరుగుతుంది. పారదర్శకంగా టెండర్లు పిలుస్తారు. ఎల్1కే ఇచ్చే ఆస్కారం ఉంటుంది. కాంట్రాక్ట్ పద్దతి ఏవిధంగా ఉంటుందనేది మీకు కూడా తెలుసు. పారదర్శకంగా టెండర్లు పిలుస్తారని మనవి చేస్తు, గౌరవ సభ్యులు ప్రభాకర్ గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

ప్రకటన:

ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక

Re: Election of Members to the P.A.C.

MR. SPEAKER: I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Public Accounts:

Sri T. Jeevan Reddy, MLA

Dr. J. Geetha, MLA

Under Rule 200 (1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly I hereby appoint Dr. J. Geetha to be the Chairperson of the Committee on Public Accounts.

I thank the Hon'ble Chief Minister, Ministers and the Members from all the parties for the excellent co-operation they have extended for the smooth and successful conduct of the House. I am very happy that during this Session the House has discussed all the Demands for Grants without Galeton. The Members have actively participated in the debates. I thank all the Members once again.

తెలంగాణ మొదటి శాసనసభ నాల్గవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

1.	No. of days for which the Assembly sat	:::	17 days
2.	No. of Hours for which the Assembly worked	:::	89 Hrs. 42 Mints.
3.	No. of Starred Questions answered orally	:::	48
4.	No. of Answers to Un-starred Questions included in the lists and circulated to the Members (Printed List)	:::	29
5.	No. of Short Notice Questions answered orally	:::	4
6.	No. of Supplementaries Answered	:::	123
7.	No. of Answers to Starred Questions Placed on the Table of the House on 28.3.2016	:::	59
8.	No. of Answers to SNQs placed on the Table of the House on 28.3.2016.	:::	3
9.	No. of Speeches made by the Members	:::	161
10.	No. of Statements made by the Ministers	:::	7
11.	No. of Short Discussions	:::	3
12.	No. of Bills Introduced	:::	9
13.	No. of Bills Passed	:::	12

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 31.3.2016

1.	Telangana Rashtra Samithi	78
2.	Indian National Congress	19
3.	All India Majlis Ittehad-Ul-Muslimeen	7
4.	Bharatiya Janata Party	5
5.	Telugu Desam Party	3
6.	Y.S.R. Congress Party	3
7.	Communist Party of India	1
8.	Communist Party of India (Marxists)	1
9.	Independent	1
10.	Nominated	1
11.	Vacant	1
	Total:	**120**

Now, with the consent of the House the House is adjourned Sine Die.

(The House then adjourned Sine Die at 6.14 P.M.)

***

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."